శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్ని చట్టాలు చేస్తున్నా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నా ఏదో ఒక రూపంలో అవినీతి పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. అలాగే ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపట్టకొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని పాలకులు ఎన్నోసార్లు హెచ్చరికలు జారీ చేశారు. పదేపదే ప్రకటనలు గుప్పించారు. ఆమాటకొస్తే దేశ వ్యాప్తంగా కూడా అవినీతి మామూలు స్థాయిలో లేదు. అవినీతి ఏ రూపంలో ఎక్కడ ఉన్నా కూకటివేళ్లతో పెకిలించివేస్తామని కేంద్ర పెద్దలుకూడా ఎన్నోసార్లు ప్రకటించారు. కానీ ఆచరణకు వచ్చేసరికి అవి మాటల వరకే పరిమితమవుతున్నాయి.ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు.ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్య హస్తాలు మూడోనేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాలను బట్టి వసంతాలు,ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తిగత గుణగణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరుల తాహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకాని ఇది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు, తాము ఇచ్చినట్టు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్టు వెల్లడించరు.ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి కొంత కష్టపడాల్సి వస్తుంది. అలాంటి అవినీతిని కూడా కొన్ని సందర్భాల్లో మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి వ్యూహాలతో వెలికి తీయగలుగుతున్నాయి. కానీ మరో రకం అవినీతి బాహాటంగా ప్రజలందరికి ముందు విశ్వరూపం ధరించి నాట్యం చేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో పాలించిన నేతలుకొందరు ఇలా అభాసుపాలైన సంగతి అందరికి తెలిసిందే. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఆ తర్వాత ఏర్పడే పరిణామాలు పాలకులను మట్టుబెట్టక తప్పవు. ప్రజలకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న విభాగాల్లో జరుగుతున్న అవినీతి ప్రభుత్వాలను అప్రతిష్ట పాలు చేస్తుంది. మునిసిపల్, పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ తదితర శాఖల్లో బాహాటంగా జరుగుతున్న అవినీతి అందరికి తెలిసిందే. ముఖ్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో పోలీసుల ధాటికి ద్విచక్రవాదులు ఎగువ మధ్యతరగతి వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నెలనెలా ఎవరెవ్వరు ఎంత మామూలు తీసుకుంటున్నారో బహిరంగంగానే చర్చ జరుగుతున్నది. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతి అసలు సమస్య.కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖలతో ఈ అవినీతి పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్షాధికారులు కావాలనే దురాశ ఉన్నత స్థాయిలో కూడా పెరగడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గూర్చి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నారు. ఇలాంటి ఆలోచనలే కొందరి అధికారులను, మరికొందరు ఉద్యోగులను అడ్డమైన గడ్డితినేందుకుప్రోత్సహిస్తుంది. దిగజారుతున్న ఈ మానవతా విలువల పరిస్థితుల పట్ల నిజాయితీపరులైన అధికారుల వేదన మౌనరోదనగా మిగిలిపోతున్నది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవినీతి నిరోధకశాఖ అంటూ విభాగాలను పెంచుకుంటూ పోతున్నారేగానీ తప్ప అక్కడ సమర్థులు, అంకిత భావం కలిగిన అధికారులను నియమించడంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల్లో జరుగుతున్న అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ పథకం ప్రవేశపెట్టినా అవినీతిపరులకు కల్పతరువుగా మారిపోతున్నాయి. ఏదోరూపంలో హస్తలాఘవం ప్రదర్శించి కమిషన్లు అందుకుంటున్నారు. చివరకు దళితులకు ఇస్తున్న దళితబంధు పథకంలో కూడా కమిషన్ల కక్కుర్తిపడ్డారంటే ఏమనుకోవాలి? దళారుల పాత్ర పెరిగేకొద్దీ అవినీతి విజృంభించిపోతున్నది.రాజకీయ అండదండలు ఎంతటి అవినీతికి పాల్పడినా తమకేంకాదనే ధైర్యం ఈ లంచగొండి అధికారుల్లో పెరిగిపోతున్నది.తెలుగురాష్ట్రాలు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.తెలంగాణ ధనిక రాష్ట్రంగా చెప్పుకున్నా ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నది. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉంది. ఉద్యోగులకు నెలనెలా ఇవ్వాల్సిన జీతాలు చెల్లించేందుకు డబ్బు వెదుకుల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే లక్షలాది కోట్ల అప్పులు చేశారు. వడ్డీరూపేణ యేటా వేలాది కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. ఇలా అప్పులు తెచ్చుకున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సినబాధ్యత పాలకులపై ఉంది. తెచ్చిన,తెస్తున్న కోట్లాది రూపాయల వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలే చెల్లించాలనే వాస్తవాన్ని పాలకులు విస్మరించకూడదు. అంతేకాదు అవినీతిని అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా పన్నుల రూపేణా ప్రజల నుండి ముక్కుపిండి ఎన్నివేల రూపాయలు పన్నులు వసూలు చేసి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

# ప్రజల్లో రాజకీయ చైతన్యం రావాలి!

ప్రజాస్వామ్యపాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం, ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదది. అలాగే 'అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు' అనే సామెత మాదిరిగా ప్రతిఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది. కావున ఆ ధోరణిలో అడుగులు వేయాలి. ఎప్పుడైతే సమాజంలో ప్రతిఒక్కరికి రాజకీయ చైతన్యం కలిగి తమ హక్కుల సాధనలో పోరాటపటిమను చూపుతూ, అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తం చేస్తూ నిస్వార్థంగా ప్రతి ఒక్కరికీ మేలు జరిగే విధంగా అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పాటుపడుతూ యువత ముందుకు సాగాలని ఆశిద్దాం.



డా.పోలం సైదులు

ప్రస్తుత భారతీయ సమాజంలో ఎందరో విద్యావేత్తలు, మేధావులు, ధనవంతులున్న ప్రతిపక్షాలు పాలకవర్గ ఎన్నికలో పనిచేయాల్సిన అవసరముంది. మనది గొప్ప ప్రజాస్వామిక దేశం. అందులో ప్రపంచంలోనే అతిపెద్ద దృఢ, లిఖిత రాజ్యాంగం కలదు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిమ్న, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు మేలు చేయడానికి, వారికి పాలకవర్గంలో చోటు కల్పించడానికి అవకాశాలు కల్పించారు. కానీ రాజ్యాంగంలోని లొసుగులను ఉపయోగించుకుంటూ, ఎప్పటికప్పుడు వారికి అనుకూలమైన సవరణలు చేసుకుంటూ, ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికలను డబ్బున్న వారికి అవకాశాలు కల్పించే విధంగా వాతావరణాన్ని కల్పించి, నేటికీ ఇంత శాస్త్ర సాంకేతిక అభివృద్ధి గావించినా పేద ప్రజలను పాలకవర్గంలోకి రానివ్వకుండా జాగ్రత్తలువహిస్తూ, అల్పసంఖ్యాక ప్రజలు పెత్తనం చెలాయిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. కుల ప్రాతిపదికన సమాజంలో విభిన్న కులాలలో చదువుకున్న మేధావులు రాజ్యాంగాన్ని అర్థంచేసుకొని తమ హక్కులసాధనకై తమ ప్రజలను మేలుకొలపడంలో చైతన్యపరుస్తూ ముందడుగు వేసే ప్రయత్నంలో 'విభజించి- పాలించు' అనే ధోరణితో ఎక్కడికక్కడ వర్గాలుగా చీల్చి,ఆధిక్యతకు పాల్పడుతూ, నామమాత్రంగా అరకొర అవకాశాలు కల్పిస్తూ, ఎలాంటి నిర్ణయాధికారాలు తీసుకోకుండా, ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారనడంలో నిజంలేకపోలేదు. రాజ్యాంగపరంగా నామమాత్రంగా ఎన్నికవుతున్నారు తప్ప తమ ప్రజల కోసం చేయాలనుకున్న పనులుచేయలేని పరిస్థితులు దాపురిస్తున్నాయనడంలో ఎలాంటి అవాస్తవం లేదు. విద్యఉద్యోగ అవకాశాలలో రాజ్యాంగపరంగా వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ బడుగు,బలహీన వర్గాల ప్రజలు విభిన్న రంగాల్లో ఉన్నతమైన స్థానంలో నెలకొన్నారు. కానీ పుట్టిపెరిగిన నేపథ్యంలో మొదటగా తమకుటుంబాలను ఆర్థికంగా బలోపేతానికి కృషిచేస్తూ ప్రస్తుత నెలకొంటున్న పరిణామాల దృష్ట్యారాజకీయంగాఎలాంటి సాహసాలను పూనుకోవడం లేదనడంలో నిజం లేకపోలేదు. అక్కడక్కడ అరకొరగా సమాజ శ్రేయస్సుకాంక్షించి రాజకీయంగా అడుగులు వేస్తూ, ప్రజలను చైతన్యవంతం చేయడానికి పూనుకుంటే, వారిపై రకరకాలుగా కక్షసాధింపు కార్యక్రమాలు నోచుకొని రాజకీయ మనుగడ లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంకెవరైనా ఆలోచిస్తేనైనా ధైర్యంగా ఆదరించి, ముందుకెళితే ఏదో ఒకపార్టీకి ఆకర్షించబడి, అనుకున్న లక్ష్యాలు నెరవేరని నోచుకోలేకపోతున్నారు. సమాజంలో మహిళలకు రాజ్యాంగపరంగా 33 శాతం రిజర్వేషన్స్ కలిగి ఉన్నారు. గత కొంతకాలంగా పురుషులకు సరిసమానంగా అన్ని రకాల కార్యకలాపాలలో పాల్గొంటూ 'మాకు ఎవరు సాటి లేరు' అని నిరూపిస్తూ చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్స్ కావాలని పోరాడి పార్లమెంటులో సాధించారు. ఇక ముందు ఆచరణలోకి సైతం రావాలి. కానీ క్షేత్రస్థాయిలో అక్కడక్కడ 'అడవాళ్లు మగ నేతృత్వం' రాజ్యాంగపరంగా మహిళ ఎన్నికైన,వారిని అడ్డంపెట్టుకొని మగవారే అధికారం చెలాయిస్తూ, రాజకీయంగా ఎదగనివ్వడం లేదనడంలో ఎలాంటి అబద్ధంలేదు. ఇంటికి దీపం ఇల్లాలు అంటారు. ప్రస్తుత అధిక శాతం కుటుంబాలలో మహిళా నిర్ణయాలే కీలకంగా ఉంటాయి. అలాంటి కుటుంబాలే అభివృద్ధిపథంవైపు అడుగులు వేస్తున్నాయి అనడం సైతం జగమెరిగిన సత్యం. వారికి పూర్తి స్వేచ్ఛను ఇస్తే వారిలోని దాగి ఉన్న శక్తిని వెలికితీయడానికి అవకాశం ఏర్పడుతుంది.అంతేకాదు దేశానికి ఇందిరాగాంధీ గారు ప్రధానిగా పగ్గాలుచేపట్టి ఒక మహిళా శక్తిఏంటో నిరూపించలేదా?



ప్రతిభాపాటిల్ గారు దేశ ప్రథమ పౌరురాలుగా, రాష్ట్రపతిగా, విధులు నిర్వహించలేదా? సుష్మాస్వరాజ్ గారు ప్రధాన ప్రతిపక్ష నేతగా పనిచేయలేదా? షీలాదీక్షిత్, మాయావతి, జయలలిత, మమతా బెనర్జీ, వసుంధర రాజే, సుచేతా కృపాలాని, ఉమా భారతి, రబ్రీదేవి, ఆనందిబెన్, పటేల్ ఇలా వివిధ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అలాగే విభిన్న రంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు. అలాంటిది ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టి సారించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. నిస్వార్థపూరిత పాలన జరగాలంటే ముందుగా పౌరులందరికీ రాజకీయ చైతన్యం రావాలి. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం పట్ల అవగాహన, హక్కులు, విధుల గురించి తెలిసిఉండాలి.సమాజంలో ఎవరి జనాభా ఎంత? వారుపొందే అవకాశాలు ఎన్ని?జరగాల్సిన అభివృద్ధి ఎంత? ఆర్థిక వనరులు ఎలా ఉన్నాయి? తక్షణమే చేయాల్సిన కార్యకలాపాలు ఏమిటి? పాలకపక్షాలు అనుసరిస్తున్న తీరు ఎలా ఉంది? ఎక్కడ అన్యాయం జరుగుతుంది? వాటిని అరికట్టే మార్గాలు ఏమిటి? ప్రతిపక్షపాత్ర ఎలా ఉండాలి? ప్రసార సాధనాల పనితీరు ఎలా ఉండాలి? ప్రతిపౌరుడు బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలి? సమయానికనుగుణంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? ఇలా పలు రకాల అంశాల పట్ల ప్రతిపౌరుడికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది. అందుకే సామాజిక అంశాలు, రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించే పాఠ్యాంశాలు, పాఠశాల విద్యనుండి వారి వయసుకు తగినట్లుగా ప్రతి తరగతిలో పొందుపరిచి, ప్రస్తుత వర్తమాన అంశాలపై ఆలోచింపచేసే విధంగా బోధన కొనసాగాలి. అలాగే ప్రసార సాధనాల ద్వారా ప్రతి ఒక్కరిని చైతన్యపరచే కార్యక్రమాలు చేపట్టాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న పలు విప్లవాత్మకమైన మార్పులను ఆసరాగా చేసుకుని ప్రతి ఒక్కరిలో రాజకీయ చైతన్యం కలిగేలా, ప్రజాస్వామిక ఎన్నికల విధానంలో డబ్బులు ఖర్చుపెట్టే విధానానికి స్వస్తిపలికే పనులకు పూనుకోవాల్సిన బాధ్యత పాలకవర్గాలపైన ఎంతైనా ఉన్నది. సమాజంలో అధికశాతంలో చదువుకున్న యువత ఉన్నది. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్ల సౌకర్యం ఉంది. అరచేతిలోనే ప్రపంచ విజ్ఞానాన్ని తెలుసుకునే వెసులుబాటు ఉంది. అలాంటి వనరుల్ని కాలక్షేపం కోసం వెచ్చించకుండా రోజులో కొంత సమయాన్ని రాజకీయ చైతన్యం చేయడానికి మేధావులు ఇచ్చే సందేశాలను, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్తలు సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తుల జీవిత చరిత్రను, వర్తమాన అంశాలు, వాటి విశ్లేషణలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ, తమకు సమయం దొరికినప్పుడల్లా కుటుంబ సభ్యులతో చర్చిస్తూ, చైతన్యం అవ్వాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందరో మేధావులు, రచయితలు, కవులు ఎన్నోరకాల పుస్తకాలను రచించారు. పుస్తక పఠనం ద్వారా ఎంతో నైపుణ్యాన్ని పొందవచ్చు.కారణాలు ఏమైనప్పటికీ దురదృష్టవశాత్తు కాలక్రమేణా పుస్తకపఠనంపై రోజురోజుకు ఆసక్తిని కోల్పోతున్నారు.ఇలాగైతే భవిష్యత్‌లో పెనుప్రమాదం వాటిల్లే అవకాశంఉన్నది. కావున పిల్లలకు పుస్తకపఠనంపై ఆసక్తికనబరిచే కార్యలకాపాలకు పూనుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం ప్రతిగ్రామంలో యువత గల్లీకో లీడర్‌గా చెలామణవుతూ రాజకీయ నాయకులకు అనుచరులుగా మారుతున్నారు.కానీ నిర్దిష్ట లక్ష్యాలు లేకుండా కేవలం తాత్కాలిక తాయిలాలకు ఆశపడుతూ, ఒకరిపై మరొకరు పగలు ప్రతీకారాలు ఏర్పరుచుకొని విభిన్నరకాల సమస్యల బారినపడుతున్నారనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు. రాజకీయాల పట్ల ఇలాంటి అభిరుచి కనబరిచే యువత ముందు రాజకీయ అంశాలపైన పరిపూర్ణ జ్ఞానవంతులై సమాజ శ్రేయస్సు, సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతూ నిస్వార్థ, నిష్పక్షపాత, అవినీతిరహిత సమాజానికి దోహదపడే నాయకులచెంతకు చేరి బలంచేకూర్చే విధంగా పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రజాస్వామ్యపాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం, ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదది. అలాగే 'అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు' అనే సామెత మాదిరిగా ప్రతిఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది. కావున ఆ ధోరణిలో అడుగులు వేయాలి. ఎప్పుడైతే సమాజంలో ప్రతిఒక్కరికి రాజకీయ చైతన్యం కలిగి తమ హక్కుల సాధనలో పోరాటపటిమను చూపుతూ, అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తం చేస్తూ నిస్వార్థంగా ప్రతి ఒక్కరికీ మేలు జరిగే విధంగా అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పాటుపడుతూ యువత ముందుకు సాగాలని ఆశిద్దాం. ●

మాటలతో నీ శక్తిని వృథా చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

ప్రశ్నించలేని మాటలు కూడా మనలోని అంతరాత్మను సగం బహిర్గతపరచి, సగం దాచిపెడతాయి.



టెనిసన్

# ఆహార వృధాను అరికట్టలేమా?

దుంగ జయరాం

మనదేశంలో దాదాపు 23 కోట్ల మందిదారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్నారు. జనాభాలో 15శాతం మంది ప్రతిరోజూ ఆకలితో అలమటిస్తున్నారు.నలుగురు పిల్లల్లో ఒకరు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దాదాపు మూడువేల మంది ప్రతిరోజు సరైన ఆహారంలేక కారణంగా అనారోగ్యంతో మరణిస్తున్నారు. మరోపక్క చాలా సందర్భాల్లో ఆహారం లేదా ఆహార ధాన్యాలు వృధాఅవుతున్నాయి. మానవాళితో సహా సకల జీవరాశులు మనుగడకు ఆహారం తప్పనిసరి.2022లో ప్రపంచంలో సుమారు 783 మిలియన్ల ప్రజలు ఆకలిని ఎదుర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధం ఈ సంఖ్యని మరింత పెంచింది. ఎంతో విలువైన ఆహారం ప్రపంచవ్యాప్తంగా నిర్లక్ష్యం, నిల్వచేయడానికి తగిన సాంకేతికత పరిజ్ఞానం లేకపోవడం వంటి కారణాల వలన కలుగుతున్న ఆహార నష్టం, వృధా నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద పర్యావరణ, ఆర్థిక సవాల్. ఇది భవిష్యత్తులో ప్రపంచ ఆహార సంక్షోభానికి దారి తీసే ప్రమాదం కలిగి ఉండడంతోపాటు ఆహార వ్యవస్థ స్థిరత్వాన్ని దెబ్బతీస్తుంది. పొలాల నుండి మన వంటశాలల వరకు, సరఫరా గొలుసు, అడుగడుగునా ఆహార వ్యర్థాలు సంభవిస్తాయి.అస్థిరమైన ఆర్థిక, సామాజిక, పర్యావరణ పరిణామాలకు దారితీస్తాయి. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. మన సహజవనరులు క్షీణిస్తున్నందున ఆహారవ్యర్థాల ప్రభావం గతంలోకంటే చాలా తీవ్రంగా ఉంది. వృధావలన ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే వనరులైన నేల,నీరు, శ్రమ,మూలధనం కూడా వృధా అయినట్లే. ఇది ఆహార భద్రత, లభ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేసి ఆహార ధరలను పెంపునకు దోహదం చేస్తుంది.ఈ నష్టం అనేది ఆహార పంట కోతకు వచ్చినప్పటి నుండే మొదలవుతుంది. ఆహారం ఉత్పత్తి,ప్రాసెసింగ్, అమ్మకాలు,వినియోగం దశలలోఆహారం నష్టం జరుగుతుంది. పంట పండే సమయంలో వచ్చే తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాలు, పంటలు కోత తరువాత సరైన పద్ధతులలో నిల్వ చేయకపోవడం, రవాణా చేసేటప్పుడు, జరిగే వృధా ఈ దశలలో భాగాలే.ఆహార వృధా కేవలం పంటలకే పరిమితం కాదు. పాలు,గుడ్లు,చేపలు, మాంసం వంటి వాటికి కూడా అనువర్తిస్తుంది.ఆహారవ్యర్థాల సూచిక అనేది మొత్తం ఆహార వ్యర్థాలను కొలుస్తుంది.ఇటీవల ఐక్యరాజ్యసమితి పర్యావరణకార్యక్రమం, వరల్డ్ వైడ్ రెస్పాన్సిబుల్ అక్రెడిటెడ్ ప్రొడక్షన్‌లు సంయుక్తంగా ఆహార వ్యర్థాల సూచిక2021 నివేదికను విడుదల చేశారు. దీని ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2019లో దాదాపు 931 మిలియన్ టన్నుల ఆహారవ్యర్థాలు ఉత్పత్తి అయ్యాయని,ఇందులో 61శాతం గృహాలు,26శాతం ఆహార సేవ,13శాతం రిటైల్‌ల నుండి వచ్చాయని తెలిపింది.ఒక సంవత్సర కాలంలో తలసరిగా 39 కిలోల అతి తక్కువ ఆహారవ్యర్థాలను ఉత్పత్తి చేసిన దేశంగా ఆస్ట్రియా, 189కిలోల అతి ఎక్కువ ఆహారవ్యర్థాలను ఉత్పత్తి చేసిన దేశంగా నైజీరియాలు రికార్డుకెక్కాయి.2023లో అత్యధికంగా ఆహారాన్ని వృధాచేసే దేశాలుగా మొదటి రెండు స్థానాలలో చైనా, భారత దేశాలు నిలిచాయి. ఐక్యరాజ్యసమితి లక్ష్యించిన సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్‌టార్గెట్ 12.3ని,ఆహారవ్యర్థాలు 2030 సంవత్సరానికల్లా 50శాతం తగ్గించాలని 2022వ సంవత్సరంలో యునైటెడ్ నేషన్ బయోడైవర్సిటీ సదస్సులో పాల్గొన్న అన్ని దేశాలు తీర్మానించాయి.యు.యన్.ఇ.పిఫుడ్ వేస్ట్ ఇండెక్స్ రిపోర్టు 2021 ప్రకారం భారతదేశంలో గృహ ఆహారవ్యర్థాలు ప్రతివ్యక్తికి సంవత్సరానికి 50 కిలోలు లేదా దేశంమొత్తానికి తీసుకుంటే 68.76 మిలియన్ టన్నులున్నట్లు అంచనా వేయబడింది.ఇది రూ.50వేల కోట్లకు లేదా మన దేశజిడిపిలో ఒకశాతానికి సమానం.వివాహాలు పార్టీలు,పండుగల సందర్భంగా మిగిలిన ఆహారపదార్థాలను ఫుడ్ బ్యాంకులు లేదా ఆకలితో ఉన్నవారికి లేదా అనాధాశ్రమాలకు ఇవ్వాలి.ఆహారవృధా అరికట్టడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలి.●

# ప్రజావాక్కు



## ఎన్నికల సిబ్బందికి ఓటు వాక్కు!

తెలంగాణలో రాష్ట్రంలో మరోవారంలో జరగబోయే ఎన్నికల యజ్ఞంలో ప్రత్యక్షంగా విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బందికి ఓటు హక్కును కల్పించడంలో రాష్ట్రవ్యాప్తంగా అయోమయం నెలకొంది.రాష్ట్ర ఎన్నికలఅధికారులు స్పష్టమైన విధి విధానాలు నిర్దేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదు. ఉద్యోగులకు బ్యాలెట్ ఎవరు ఎక్కడ ఇస్తారు. ఆ బ్యాలెట్ ఏ తేదీ వరకు వినియోగించవచ్చు అనే అంశం ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలి. సాధారణ పౌరులకు ఇచ్చే ప్రాధాన్యత మేధావి వర్గంగా, ఉద్యోగ వర్గంగా ఉన్న ఎన్నికల సిబ్బందికి ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య విధానానికి తూట్లు పొడిచినట్లే. ప్రతి ఉద్యోగి తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకునేలా సత్వరం చర్యలు చేపట్టాలి. ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి దృష్టి సారించాలి.

-సుగంధ శ్రీనివాస్, కరీంనగర్‌జిల్లా

## నరమేధంలో నాలుగు రోజుల విరామం

ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరిగిన ఒప్పందం వల్ల పాలస్తీనాలో నాలుగు రోజుల పాటు యుద్ధం నిలవడం కొంచెం కంటి తుడుపు. వేలాదిమంది అమాయక పౌరులు రోజూ ప్రాణాలు పోగొట్టుకుంటున్న యుద్ధంలో కొన్నిఊపిరులు అయినా మిగులుతాయని కొంచెం ఆశ. అక్టోబర్ ఏడున హమాస్ దాడి చేసి 1200 మంది ఇజ్రాయెల్ పౌరుల ప్రాణాల్ని బలి తీసుకోగా, అక్కడి నుండి ఇజ్రాయెల్ విరుచుకుపడి పాలస్తీనాలో గాజా ప్రాంతంలో 14వేల మంది ఉసురుతీసింది. అందులో పౌరులు ఎక్కువ. తీవ్రవాదులు తక్కువ. ఇల్లు, ఆస్పత్రి, పిల్లలూ అని చూడకుండా దొరికిన వాటిని దొరికినట్టే ధ్వంసం చేసింది. ఆ ప్రాంతంలోకి ఆహారం,మందులు,మంచినీళ్లు తదితర మానవతా సాయంకూడా అందనివ్వలేదు. ప్రస్తుతం హమాస్ చేతిలో ఉన్న బందీలు, ఇజ్రాయెల్‌లో ఉన్న పాలస్తీనా ఖైదీల మార్పిడి ఒప్పందంతో నాలుగు రోజుల శాంతి సంధి సాధ్యమైంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## బస్సుల కొరతను అధిగమించాలి

ఆర్టీసీసంస్థ ఉదయం, సాయంత్రం వేళలలో అరకొర బస్సులు నడపడంవల్ల సామాన్య ప్రజలు బాగా ఇబ్బందులకు గురవుతున్నారు.చాలాబస్సులలో ఉదయం,సాయంత్రంనిలబడి ప్రయాణం చేస్తున్నారు. కొన్ని రూట్‌లలో అయితే ఫుట్‌బోర్డుపై నిలబడి ప్రయాణం చేస్తున్నారు.ఆర్టీసీ సంస్థవారు మేల్కొనవలసిన అవసరం, అవశ్యకత చాలా ఉంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ఉద్యోగాల కోసం యువత విదేశాలబాట

పరాయి పాలనలో మగ్గిపోయి, వారికి ఊడిగం చేయలేక అనేక పోరాటాలు,బలిదానాలుచేసి, తెచ్చుకున్ననేటి స్వతంత్ర భారతంలో డెబ్బై సంవత్సరాల తర్వాత కూడా మన యువతకు స్వదేశంలో ఉద్యోగ కల్పన చేయలేక విదేశాలకు పంపే దుస్థితికి మనం తలదించుకోవాల్సిందే. అనేకమంది విదేశీయులకు మన దేశ సంస్కృతి,సాంప్రదాయాలపట్ల మక్కువ ఉన్నా వారికక్కడికి వస్తే బతకడం కష్టమని బలంగాఉంది. అన్ని రాష్ట్రాలలోని ప్రాంతీయ ప్రభుత్వాలు మారాష్ట్రంలోని ఫ్యాక్టరీలలో ఉద్యోగాలు మాకే అంటున్నా కార్యాచరణ నిర్వీర్యమవుతుంది. ఉపాధి దొరకని కూలీలు పక్క రాష్ట్రాలకు వలసపోవడం వేలెత్తి చూపిస్తుంటే ఉద్యోగం దొరకని యువతరాష్ట్రాలు,దేశాలు దాటుతుంటే ఈ వలసలకు కేంద్రం వైఫల్యం కదా! ఉన్నత విద్య, ఉద్యోగమంటూ ప్రతియేటా అన్ని దేశాల నుండి అగ్రరాజ్యం అమెరికాకు, ఇంకాఆస్ట్రేలియా, లండన్,కెనడా, ఇలాలక్షల సంఖ్యలో వెళ్తున్న వారిలో మన దేశం ముందుంది. అక్కడే సెటిల్ అయి అక్కడి పౌరసత్వం పొంది స్వదేశాన్ని చీదరించుకుంటూ విదేశీయులా బతుకుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## చట్టాల్లో మార్పు అవసరం

అవినీతి అక్రమ సంపాదన వంటి నేరాలు చేసి జైలుకెళ్లిన రాజకీయ ప్రముఖులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తే వారు సాక్షులని బెదిరించడం డబ్బుని ఖర్చుపెట్టి తీర్పు తమకి అనుకూలంగా వచ్చేలా చేసుకోవడం అధికారుల అండదండలతో కేసులను నీరుగార్చే వంటి పనులు చేయవచ్చు. అందుకే ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వటం కాకుండా వారు ఏతప్పు చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి. లేదంటే తమను అక్రమంగా అరెస్టు చేశారని ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తమను వేధిస్తోందని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకుని రాజకీయ లబ్ధి పొందుతారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఇప్పటి పరిస్థితుల మాటేమిటి?

రాష్ట్ర పాలకులు అప్పుడెప్పుడో 40ఏళ్ల నాటి పరిస్థితులను ఏకరవు పెడుతున్నారు. ఆరోజుల్లో అన్నిఆకలి చావులు. ఆత్మహత్యలు అని విమర్శిస్తున్నారు నాటి పాలకుల మీద నోరుపారేసుకుంటున్నారు.ఇప్పుడు మాత్రం ఇవితక్కువగా ఉన్నాయా? పరీక్షలు సక్రమంగా నిర్వహించలేకపోవడం వల్ల విద్యార్థులు, అప్పులపాలై రైతులు, నిరుద్యోగులు, యువతులు ఇలా ఎందరు బలవన్మరణాలకు పాల్పడడంలేదు.

-మిథునం, హైదరాబాద్

# కరవును మభ్యపెడుతున్న పాలకులు!

బొల్లిముంత సాంబశివరావు

ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షాభావం వలన అనేక ప్రాంతాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, పల్నాడు, కృష్ణా, గోదావరి డెల్టాల్లో దుర్భిక్ష పరిస్థితులు తీవ్రంగాఉన్నాయి. రాష్ట్రంలో సాధారణ సగటు ఖరీఫ్ సేద్యం 72లక్షల ఎకరాలకుపైగా ఉంది. ఈ ఖరీఫ్‌సీజన్‌లో 25లక్షల ఎకరాల దాకా సేద్యం జరగలేదు.రాయలసీమలో 18 లక్షల ఎకరాల్లో సాగు కావాల్సిన వేరుశనగ ఏడు లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగింది. జూన్-జులై నెలల్లో వర్షపాతం లోటు ఎక్కువగా ఉంది. సెప్టెంబర్ -అక్టోబర్‌లో ఎండలు వేసవి కాలాన్ని గుర్తు చేశాయి. అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోయాయి. సాగునీరు అందక పైర్లను కాపాడుకునేందుకు సాగు నీటి సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో కూడా భూగర్భజలాలను వినియోగించాల్సి వచ్చింది. అందుకు రైతాంగం వ్యయప్రయాసలకు గురైయ్యారు. సాగరు కుడికాలువకు నీరు విడుదలకాకపోవడం వలన పల్నాడుజిల్లాలో సాగు కావాల్సిన 5.12లక్షల ఎకరాల్లో ఇప్పటివరకు 54వేల ఎకరాల్లో మాత్రమే రైతులు సాగు చేశారు. మిగిలిన భూమిలో సేద్యం మూలపడింది. నీటి ప్రాజెక్టుల్లో నీరు అడుగంటుతున్నది. కరవు పరిస్థితులు కళ్ల ముందు కన్పిస్తున్నా దాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వం ఉద్దేశపూర్వక అలసత్వం వహించింది. ఫలితంగా సకాలంలో రైతాంగానికి చేయూత కరవైంది. రాష్ట్రంలో ఏర్పడిన దుర్భిక్షాన్ని ఎదుర్కొనేందుకు కరవు మండలాలను ప్రకటించాలని రైతాంగం వ్యవసాయరంగ నిపుణులు,రైతు కూలీ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ తీవ్రం కావడంతో చాలా ఆలస్యంగా కరవు మండలాలను ప్రకటించింది. కరవు ప్రకటన నిబంధనల ప్రకారం అక్టోబర్ నాటికి వర్షాభావం ఏర్పడిన ప్రాంతాలను కరవు మండలాలుగా ప్రకటిస్తారు అని నిబంధనల ప్రకారం రాష్ట్రంలో 300 వందలకుపైగా మండలాల్లో కరవు పరిస్థితులు ఉంటే 103 మండలాలనే కరవు మండలాలుగా ప్రకటించడం చూస్తే వాస్తవకరవు పరిస్థితులను ప్రభుత్వం మభ్యపెడుతుందని అర్థమవుతున్నది. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక ప్రాంతంలో కరవు ఉందా? లేదా? అని నిర్ధారించడానికి అనుసరించే ప్రమాణాలు ఏ ప్రభుత్వానికైనా ఒకేలా ఉంటాయని, వాతావరణ శాఖ విడుదల చేసే వర్షపాతం, నీటి వనరులు, పంటల విస్తీర్ణత, భూమిలో తేమశాతం, వృక్షజాతుల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కరవు మండలాల నిర్ధారణ జరుగుతుందని, దానికి అనుగుణంగానే కరవు మండలాలు ప్రకటించామని తన నిర్ణయాన్ని ప్రభుత్వం సమర్థించుకుంటున్నది.కరవు నిర్ధారణకు, పంటనష్టపరిహారానికి ప్రభుత్వం ప్రకటించిన ప్రమాణాలు రైతాంగ ప్రయోజనాలకు తీవ్రనష్టదాయకంగా ఉన్నాయి. ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ నిబంధనలనే కొనసాగిస్తున్నాయి. ఫలితంగా కరవు ప్రాంతాల ప్రకటనలోనూ,నష్టపరిహారం విషయంలోనూ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నది. నిబంధనలు పక్కనపెట్టి కరవు పరిస్థితి ఉందా, నష్టం జరిగిందా లేదా అన్నది మాత్రమే



పరిగణనలోకి కరవు ప్రాంతాలను ప్రకటించినప్పుడే రైతాంగానికి న్యాయం జరుగుతుంది.అధికారంలో ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా కరవు మండలాలను, పంటనష్టపరిహారాన్ని ప్రకటిస్తున్నాయి. రైతాంగ ప్రయోజనాలను విస్మరించడం, రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరపటమే అందుకు కారణం. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాష్ట్రంలో ఏర్పడిన కరవును తక్కువ చేసిచూపెడుతున్నది. 2014 నుండి 2018వరకు టిడిపి ప్రభుత్వ పాలనలో తీవ్రమైన కరవు తాండవించింది. రాష్ట్రంలోని అత్యధిక మండలాలు కరవు వాతపడ్డాయి. అయినప్పటికీ కరవు మండలాల ప్రకటన చాలా తక్కువ ప్రకటించింది. 2014-15లో మూడు దఫాల్లో కరవు మండలాలను ప్రకటించారు.2015లో కరవు మండలాలను నవంబరువరకు ప్రకటించలేదు. 2016లో కరవువస్తే 2017 ఫిబ్రవరి వరకు ప్రకటన చేయలేదు. 2018లో రాష్ట్రంలో తీవ్రకరవు ఏర్పడినా కరవు మండలాల ప్రకటనలో తీవ్రజాప్యం జరిగింది.2018 రబీ కరవుకు సంబంధించి ఎన్నికల దృష్ట్యా 2019ఫిబ్రవరిలో మాత్రం ఒకేసారి కరవు మండలాలను ప్రకటించింది. కరవు సహాయ చర్యల్లో కూడా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల విఫలమవుతున్నాయి.ప్రకటించే సహాయం నామమాత్రంగానే ఉన్నా అది కూడా అందరికీ అందటంలేదు. 2016లో ప్రకటించిన కరవు సహాయం 2015 నవంబరలో కొద్ది మందికే అందింది. 2016, 2017లలో అందిన నామమాత్రపు సహాయం కూడా చాలా ఆలస్యంగా అందింది. 2018లో ఖరీఫ్ నష్టం 1,832.28 కోట్లు, రబీలో 356.45 కోట్లు నష్టం జరిగితే టిడిపి ప్రభుత్వం ఎటువంటి సహాయంచేయలేదు. మోడీప్రభుత్వం రాష్ట్రానికి ప్రకటించిన కరవు సహాయం మరింత ఘోరంగా ఉంది. 2014లో ఏర్పడిన కరవు నష్టాన్ని పరిశీలించడానికి కేంద్రబృందం 2015 ఏప్రిల్ వచ్చిందంటేనే రాష్ట్రంలో ఏర్పడిన కరవు ఎడల కేంద్రం వైఖరి స్పష్టమవుతుంది. రాష్ట్రం కరవుసహాయాన్ని 1924 కోట్లు ఇవ్వమని కేంద్రాన్ని కోరితే ఇచ్చింది. 181 కోట్లు మాత్రమే. ప్రతి కరవు సందర్భంలోనూ కేంద్రం నుంచి అందే సహాయం ఈ విధంగానే ఉంది. ఈసంవత్సరం ఏర్పడిన కరవును ఎదుర్కొనేందుకు ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించలేదు. కరవు సహాయం కోసం పూర్తివివరాలతో నివేదిక పంపినట్లు మాత్రమే చెబుతున్నది. కరవును ఎదుర్కొనేందుకు 688 కోట్లు సహాయం చేయాలని కేంద్రాన్ని కోరింది. జూన్ నుంచే రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులుంటే ఇప్పటిదాకా కేంద్రానికి నివేదిక ఎందుకు పంపలేదు.కరవును అంచనా వేయడానికి కేంద్ర బృందం ఎప్పుడు వస్తుందో తెలియదు. కేంద్రం ఎప్పుడు,ఎంత ఇస్తానంటుందో తెలియదు. అప్పటిదాకా కరవు సహాయక చర్యలమాటేమిటి? కరవు ఎప్పుడుఏర్పడినా రైతాంగంతోపాటు ఇబ్బందులపాలయ్యేదిగ్రామీణ పేదలే. పంటనష్టపోయి రైతులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పనులను పెంచి, ఆ పనులకు కూలిరేట్లను పెంచి వలసలను ఆపాలి.వ్యవసాయ కూలీ కుటుంబాలకు 15వేల చొప్పున ఉచితఆర్థిక సహాయంతోపాటు 50 కేజీల బియ్యం,నిత్యావసర వస్తువులు అందించాలి. కరవుమండలా ల్లోని రైతులుతీసుకున్న వ్యవసాయ బ్యాంకుల రుణాలను రద్దు చేయాలి. తిరిగి వడ్డీలేని రుణాలివ్వాలి. ఆరుతడి పంటలకు ఉచితంగా విత్తనాలు, రెండుబస్తాల ఎరువులు ఇవ్వాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మరో 17మంది బందీలను విడిచిపెట్టిన హమాస్

## మానవతా సాయం అందడంలో ఆలస్యం



**గాజా, నవంబరు 26:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య విడుత బందీల విడుదలలో రెండో రోజు సందిగ్ధత నెలకొంది. గాజాకు మానవతా సాయం అందించడంలో ఆలస్యంపై అసంతృప్తితో ఉన్న హమాస్ తమ వద్ద ఉన్నవారిని విడిచిపెట్టేందుకు కాస్త సంశయించింది. అయితే అనుకున్న సమయానికి బందీలను విడుదల చేయకపోవడంతో గాజాపై తమ సైన్యాలు దాడికి దిగడానికి సిద్ధమవుతున్నాయని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో శనివారం అర్ధరాత్రి తర్వాత 17 మందిని విడుదల చేసింది. ఈజిప్ట్ వైపున్న రఫా సరిహద్దుల్లో వారిని రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తాజా విడుదల చేసిన వారిలో 13 మంది ఇజ్రాయెల్ పౌరులు ఉండగా, మరో నలుగురు థాయ్ జాతీయులు, అందులో ఆరుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు, టీనేజర్లు ఉన్నారని అధికారులు చెప్పారు. వారిని ఇజ్రాయెల్‌లోని ఆస్పత్రుల్లో చేర్పించినట్లు వెల్లడించారు. కాగా, ఒప్పందంలో భాగంగా తన వద్ద బందీగా ఉన్న 42 మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది. తొలి విడతలో 24 మంది బందీలను హమాస్ వదిలేసిన విషయం విదితమే. ఇజ్రాయెల్-హమాస్ నాలుగు రోజుల కాల్పుల విరమణ ఒప్పందంతో ఇరుపక్షాల మధ్య రెండు నెల లుగా జరుగుతున్న యుద్ధానికి విరామం లభిం చింది. ఈ సమయంలో బందీలను పరస్పరం మార్చుకోవడంతోపాటు గాజాకు మానవతా సాయం అందించాలని ఓ నిర్ణయానికి వచ్చాయి. ఇందులో భాగంగా హమాస్ 50 మంది బందీలను, ఇజ్రాయెల్ 150మంది పాలస్తీనా ఖైదీలను విడిచి పెట్టాల్సి ఉంది.

### ఉత్తర గాజా కమాండర్ హతం!

**జెరూసలేం, నవంబరు 26 :** హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా గాజా ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే అనేకమందిని అంతమొందించినట్లు ప్రకటించింది. ఈ క్రమంలోనే హమాస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. ఈ యుద్ధంలో తమ సీనియర్ కమాండర్లలో ఒకరు, ఉత్తర గాజా ఇన్‌చార్జి అహ్మద్ అల్-ఘూండౌర్ మృతి చెందినట్లు హమాస్ ప్రకటించింది. అయితే.. ఎప్పుడు, ఎక్కడ మరణించాడనేది మాత్రం వెల్లడించలేదు. మరో ముగ్గురు సైనిక నేతలు కూడా చనిపోయినట్లు తెలిపింది. అక్టోబరు 7న హమాస్ మెరుపుదాడుల తర్వాత ఉత్తర గాజాను ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. అక్కడి పౌరులను దక్షిణానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. హమాస్ సాయుధ దళంలో అల్-ఘూండైర్ ఉన్నతస్థాయి సభ్యుడు. ఉత్తర గాజాకు బ్రిగేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇజ్రాయెల్‌తో సాగుతోన్న యుద్ధంలో ఇప్పటివరకు మృతి చెందిన హమాస్ సభ్యుల్లో ఇతడే కీలకమైన వ్యక్తి అని అంతర్జాతీయ వార్తాసంస్థలు పేర్కొన్నాయి. గతంలోనూ ఇజ్రాయెల్ హత్యాప్రయత్నాల నుంచి మూడుసార్లు తప్పించుకున్నట్లు తెలిపాయి. 2017లో అమెరికా అతడిని అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. ఆర్థిక ఆంక్షలూ విధించింది. అంతకుముందు నిరిమ్ మారణకాం డకు బాధ్యుడైన బిలాల్ అల్ కేద్రా, హమాస్ ఏరియల్ ఫోర్స్ హెడ్ అబు మురద్, నక్బా యూనిట్ కమాండర్లు అహ్మద్ మౌసా, అమర్ అల్హంది తదితరులను ఇజ్రాయెల్ సైన్యం హతమార్చింది.



### వెస్ట్‌బ్యాంక్‌లో 8 మంది పాలస్తీనీయన్ల మృతి

ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ అమల్లో ఉండగా వెస్ట్‌బ్యాంక్‌లో మాత్రం ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. గడచిన 24 గంటల వ్యవధిలో ఎనిమిది మంది పాలస్తీనీయన్లను ఇజ్రాయెల్ దళాలు కాల్చిచంపాయని పాలస్తీనా ఆరోగ్యశాఖ తెలిపింది. జెనిన్ శరణార్థి శిబిరంలో ఐదుగురు మృతి చెందగా, సెంట్రల్ వెస్ట్‌బ్యాంక్‌లో ఒకరు, ఇతర ప్రాంతాల్లో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించింది. దీనిపై ఇజ్రాయెల్ సైన్యం సైతం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన తండ్రీకొడుకులను కారుతో ఢీకొట్టి చంపిన కేసులో నిందితులను అరెస్టు చేసేందుకు వెళ్లగా అక్కడి వారు తమపై దాడి చేశారని, దీంతో కాల్పులు జరిపినట్లు చెప్పింది. ఈ ఘటనలో మరణించిన వాంతా ఉగ్రవాదులని తెలిపింది.



# సుప్రీంకోర్టులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

**హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుప్రీంకోర్టు ఆవరణంలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. ఆదివారం ఢిల్లీలో అత్యంత ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం అందరు కలిసి ఫోటో దిగారు. అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అంబేడ్కర్ మూమెంట్, ఆర్గ్యూయింగ్ కౌన్సిల్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు చేసిన వినతి మేరకు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 1949 నవంబర్ 26 న కాన్స్‌టిట్యూయెంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా మన దేశానికి రాజ్యాంగం అవసరాన్ని ఆమోదిస్తూ తీర్మానం చేసింది. అందుకే ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ఆచరిస్తున్న విషయం తెలిసిందే.

**జాతీయ స్థాయిలో జ్యూడీషియల్ సర్వీసెస్ అవసరం:ముర్ము:** అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరించిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో జ్యూడిషియల్ సర్వీసెస్ ఏర్పాటు చేసి న్యాయమూర్తులను ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. అఖిలభారత స్థాయిలో పరీక్షలు నిర్వహించడం ద్వారా ఐఎఎస్, ఐపిఎస్,ఐఎఫ్ఎస్‌లకు మెరికల్లాంటి వారు ఎంపికవుతున్నారని చెప్పారు. జ్యూడిషియల్ సర్వీస్‌ను ప్రవేశపెట్టడం ద్వారా యువతకు అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.

**దేశ పౌరుల కోసం సుప్రీం తలుపులు తెరిచే ఉంటాయి: చంద్రచూడ్:**సర్వోన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్నవ్యవస్థల ద్వారా న్యాయం జరగకపోతే చిట్టచివరిగా న్యాయస్థానాలను ఆశ్రయిస్తారని, అలాంటి వారికి న్యాయం అందాల్సిన అవసరంఔఉందన్నారు.ప్రజల కోసం న్యాయస్థానంతలుపులు తెరిచేఉంటాయని భరోసా ఇచ్చారు.

# “‘నవంబర్ 26 ఉగ్రదాడి’ భారత్‌పై జరిగిన అత్యంత హేయమైన చర్య

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** సరిగ్గా 15 యేళ్ల క్రితం ఇదే రోజున భారత్ అత్యంత హేయమైన ఉగ్రదాడిని ఎదుర్కొందని ప్రధానిమోడీ గుర్తు చేశారు. ఆ దాడి నుంచి కోలుకుని, ధైర్యంగా ఉగ్ర వాదాన్ని అణచివేయడం భారత్ సామర్థ్యానికి నిద ర్శనమని తెలిపారు. ముంబయి ఉగ్రదాడి జరిగి 15 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఆనాటి ఘటన గురించి ప్రధాని మోడీ ‘మన్ కీ బాత్’లో ప్రత్యే కంగా ప్రస్తావించారు. ఈ ఘటనలో చనిపోయిన వారికి నివాళి అర్పించారు. ఈ దాడిలో అమరు లైన వారి త్యాగాలను దేశం ఎప్పటికీ మరిచిపోదని అన్నారు. నవంబరు 26 ఉగ్రదాడిని దేశం ఎప్పటికీ మరువదు. ఆ రోజు దేశం అత్యంత దారుణమైన ఉగ్రదాడిని ఎదుర్కొంది. ఆ దాడితో ముంబయి వణికిపోయింది. కానీ దేశం ఆ ఉగ్రదాడి నుంచి పూర్తి సామర్థ్యంతో కోలుకుని, ధైర్యసాహసాలతో ఉగ్రవాదాన్ని అణచివేస్తోంది అని ప్రధాని మోడీ అన్నారు.నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది. ఒక వ్యక్తికి మనం నైపుణ్యంతో శిక్షణ ఇస్తున్నామంటే వారికి మనం ఉపాధి కల్పిస్తున్నట్లేనని ప్రధాని మోడీ అన్నారు. ఈ సందర్భంగా గత నాలుగు దశాబ్దాలుగా నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్న ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం యూత్‌క్లబ్ సేవలను ప్రధాని ప్రశంసించారు. దేశ ప్రజలంతా తమ విధులను సరిగా నిర్వహించడం వల్ల దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చని ప్రధాని తెలిపారు. గత పండుగ సీజన్లో దేశంలో స్థానిక ఉత్పత్తులకు సంబంధించి రూ.4 కోట్ల వ్యాపారం జరిగిందని, భారత్‌లో తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే స్పృహ ప్రజల్లో పెరిగిందనేందుకు ఇది నిదర్శనమని అన్నారు. అలాగే, పండుగ సీజన్ కొనుగోళ్లలో ఎక్కువగా యూపిఐ ద్వారా చెల్లింపులు చేయడం డిజిటల్ చెల్లింపుల్లో దేశం సాధించిన పురోగతికి తార్కాణమని ప్రధాని పేర్కొన్నారు. దేశంలోని కొన్ని ఉన్నత కుటుంబాలు విదేశాల్లో వివాహ వేడుకలు చేసుకోవడాన్ని ప్రధాని ప్రస్తావించారు. ఈ పెళ్లిళ్ల సీజన్‌లో దేశ వ్యాప్తంగా రూ.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. పెళ్లి షాపింగ్‌లో స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకునా విజ్ఞప్తి. చాలాకాలంగా వివాహం కోసం ఇతర దేశాలకు వెళ్లడం నన్ను కలవరపెడుతోంది. దీని గురించి నా కుటుంబ సభ్యులతో కాకపోతే ఇంకెవరితో చెప్తాను. విదేశాల్లో పెళ్లి చేసుకోవడం అవసరమా? దాని గురించి మీరంతా ఒకసారి ఆలోచించాలి. పేద కుటుంబాల వారు కూడా తమ పిల్లలకు లోకల్ ఫర్ వోకల్ ప్రాధాన్యంగురించి చెబుతున్నారు. విదేశాల్లో పెళ్లిళ్లు చేసుకునే ఉన్నతకుటుంబాల వారు దీని గురించి ఆలోచించాలని నా విజ్ఞప్తి. మీరు భారత్‌లో వివాహాలు చేసుకోవడం వల్ల లోకల్ ఫర్ వోకల్‌కు ఎంతో మద్దతు ఇచ్చినట్లవుతుందని ప్రధాని తెలిపారు.ప్రస్తుతం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో నీటిఎద్దడి కూడా ఒకటి. ప్రజలంతా సమష్టిగా కృషిచేస్తే ఏదైనా సాధించవచ్చనేందుకు ఉదాహరణ గుజరాత్‌లోని అమ్రేలిలో నిర్మించిన అమృత్ సరోవర్.వీటిని దేశంలోని ప్రతిజిల్లాలో నిర్మించాలని ప్రధాని మోడీ కోరారు. నవంబరు 26కు మరో ప్రాముఖ్యత కూడా ఉందని మోడీ గుర్తు చేశారు. 1949లో ఇదే రోజున భారత రాజ్యాంగం ఆమోదం పొందిందని తెలిపారు. 2015లో డా బిఆర్ అంబేడ్కర్ 125వ జయంతి ఉత్సవాలను మనం నిర్వహించుకున్నాం. అప్పుడే నవంబరు 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరపాలనే ఆలోచన వచ్చింది. దాన్ని అమలు చేశాం అని ప్రధాని వెల్లడించారు.



# మయన్మార్ సాయుధ గ్రూప్ చేతికి చైనా బోర్డర్ గేట్!

**మయన్మార్, నవంబరు 26:** మయన్మార్‌లోని కీలక ప్రదేశాలు సాయుధ గ్రూపుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. దీంతో ఆ దేశం మరింత అస్థిరంగా మారింది. తాజాగా చైనా సరిహద్దులోకి కీలక మార్గాన్ని సాయుధ గ్రూపులు స్వాధీనం చేసుకున్నాయి. మయన్మార్‌లో సాయుధ పోరు తీవ్రరూపం దాల్చింది. ఉత్తర షాన్ రాష్ట్రంలోని ఓ మైనారిటీ సాయుధ గ్రూపు.. చైనా సరిహద్దు సమీపంలోని ప్రాంతాలను మయన్మార్ సైన్యం నుంచి స్వాధీనం చేసుకొంది. ఇక్కడ అక్టోబరులో మూడు మైనారిటీ గ్రూపులు కలిసి సైన్యానికి వ్యతిరేకంగా ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఈ క్రమంలో డజన్ల కొద్దీ సైనిక స్థావరాలు, చైనాతో వ్యాపార సంబంధాలు నడిపే కీలక నగరాన్ని ఇవి తమ అధీనంలోకి తీసుకొన్నాయి. మయన్మార్ సైన్యానికి నగదు చేరకుండా చూడటానికి ఇక్కడి వాణిజ్య మార్గాన్ని మూసివేశాయి.

తాజాగా ఈ మూడు సాయుధ గ్రూపుల్లో ఒకటైన ‘ది మయన్మార్ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఆర్మీ’ (ఎంఎన్‌డిఎఎ) చైనా సరిహద్దుకు దగ్గరగా ఉన్న మూసె జిల్లాలోని కీలకమైన క్యిన్ సాన్ క్యాప్ట్ బోర్డర్ గేట్‌ను స్వాధీనం చేసుకుంది. అక్కడ ఎంఎన్‌డిఎఎ పతాకాన్ని ఎగురవేసింది. ఈ విషయాన్ని స్థానిక పత్రికలు ధ్రువీకరించాయి. ఈ గ్రూపునకు మద్దతుగా ఉన్న అరాకాన్ ఆర్మీ, టాంగ్ నేషనల్ లిబరేషన్ ఆర్మీ బలగాలు చైనా సరిహద్దుల్లోని కీలక వాణిజ్య ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకొన్నట్లు ఎంఎన్‌డిఎఎ అనుకూల పత్రికలు పేర్కొన్నాయి.

చైనా-మయన్మార్ మధ్య ఉన్న క్యిన్ సాన్ క్యాప్ట్ బోర్డర్ గేట్‌ను కరోనా సమయంలో మూసివేశారు. 2022లో దీనిని తిరిగి తెరిచారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి ఇది కీలక ప్రదేశం. గత వారం సైనిక ప్రతినిధి జామిన్ మాట్లాడుతూ.. ఈ సరిహద్దు వద్ద 120 ట్రక్కులు కాలిపోయాయని ప్రకటించారు. దీనికి సాయుధ గ్రూపులే కారణమని నిందించారు. ఈ పరిణామాలతో అప్రమత్తమైన చైనా మయన్మార్ సరిహద్దుల్లో సైనిక విన్యాసాలను మొదలు పెట్టింది. యునాన్స్ ప్రావిన్స్‌లో ఇవి నవంబరు 28 వరకు జరుగుతాయని చైనా ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. మయన్మార్‌లో కొంతకాలంగా కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. మిలిటరీ పాలకులపై స్థానికంగా సాయుధ తిరుగుబాట్లు పెరుగుతున్నాయి. ఈపరిణామాల నడుమ భారత్ అప్రమత్తమైంది. మయన్మార్‌లో దిగజారుతోన్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా భారతీయ పౌరులు ఆ దేశానికి అనవసర ప్రయాణాలు మానుకోవాలని ఇప్పటికే సూచించింది. ఇప్పటికే మయన్మార్‌లో నివసిస్తున్న వారు ముందుజాగ్రత్తలు తీసుకోవాలంటూ భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. ఇక తిరుబాటును అణచివేసే క్రమంలో మయన్మార్ ఆర్మీ ఊచకోతకు దిగుతోంది. దీంతో అక్కడి నుంచి సైనికులు, పౌరులు పారిపోయి భారత్‌లోని మిజోరం రాష్ట్రానికి వస్తున్నారు.

# టన్నెల్ వద్ద ‘వర్టికల్ డ్రిల్లింగ్’ ఆరంభం

## రెస్క్యూ కోసం సైనిక దళాలకు పిలుపు



**డెహ్రాడూన్, నవంబర్ 26:** ఉత్తరాఖండ్ సిల్క్యారా సొరంగం కూలిపోవడంతో గత 15 రోజులుగా 41 మంది కార్మికుల అందులోనే చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు దేశంలోని నిపుణులతో సహా అంతర్జాతీయ టన్నెల్ నిపుణులు రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నారు. ఇటీవల అమెరికా నుంచి తీసుకువచ్చిన ఆగర్ మిషన్ సాయంతో రెస్క్యూ పనులు త్వరలోనే ముగుస్తాయని, కార్మికులంతా బయటపడతారని అంతా భావించారు. 57 మీటర్ల దూరంలో ఉన్న వారిని రక్షించేందుకు 47 మీటర్ల వరకు స్టీల్ పైపుల్ని అమర్చారు. అయితే మిషన్ విరిగిపోవడంతో ఈ ప్రయత్నాలను విరమించారు. ప్రస్తుతం కార్మికులను రక్షించేందుకు నిలువుగా డ్రిల్లింగ్ ప్రారంభించారు. మాన్యువల్ డ్రిల్లింగ్ చేసి వారిని బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో సాయం చేసేందుకు ఇండియన్ ఆర్మీకి పిలుపు అందింది. ఆర్మీ మాన్యువల్ డ్రిల్లింగ్ ప్రారంభించనుంది. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ యొక్క ఇంజనీర్ గ్రూప్ అయిన మద్రాస్ సాపర్స్ యొక్క యూనిట్ ఈ రోజు రెస్క్యూ ఆపరేషన్‌లలో సహాయం చేయడానికి సైట్‌కు చేరుకుంది. నేషనల్ హైవేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మహమూద్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికులను రక్షించేందుకు మల్టిపుల్ ప్లాన్ ఉన్నాయని తెలిపారు.

పెద్దగా అడ్డంకులు లేకుంటే వర్టికల్ డ్రిల్లింగ్ ద్వారా మరో నాలుగు రోజుల్లో సొరంగం వద్దకు చేరుకోవచ్చని తెలిపారు. 360 గంటలకు పైగా 41 మంది కార్మికులు అందులో చిక్కుకుపోయారు. వీరికి పైపుల ద్వారా ఆక్సిజన్, ఆహారం, నీరు, మందులు అందుబాటులో ఉన్నాయి. దీంతో వారంతా ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సభ్యుడు లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ మాట్లాడుతూ ఈ ఆపరేషన్‌కి చాలా సమయం పట్టవచ్చని, పర్వతంపై నుంచి పనిచేస్తున్నప్పుడు ప్రతీది అనూహ్యంగా ఉంటుందని, మేము ఎలాంటి టైమ్ ఫ్రేమ్ చెప్పలేమని అన్నారు. అంతర్జాతీయ టన్నెలింగ్ నిపుణులు అర్నాల్డ్ డ్రిక్స్, కార్మికులు క్రిస్మస్ రోజు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. నవంబర్ 12న సిల్క్యారా సొరంగం కూలిపోయింది. అందులో పనిచేస్తున్న 41 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఉత్తర కాశీ జిల్లాలో బ్రహ్మఖల్, యమునోత్రి జాతీయ రహదారిపై ఈ సొరంగాన్ని నిర్మిస్తున్నారు.

## కర్ణాటకలో రాజ్యాంగ బద్ధ కార్యకలాపాలకు మాత్రం అనుమతి: సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు,ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 26:** కర్ణాటకలో రాజ్యాంగ బద్ధంగా జరిపే కార్యకలాపాలకు మాత్రమే అనుమతి ఉంటుందని మిగతా వేటిని అనుమతించబోమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు.ఆయన ఆదివారం విధానసౌధలో జరిగిన రాజ్యాంగ పీఠిక వాచనం కార్య క్రమంలో మాట్లాడారు.భారత రాజ్యాంగ పీఠిక అనుమతి దినోత్సవం సభలో పాల్గొన్నారు. గత సర్కారు హయాంలో జరిగిన కోస్తా ప్రాంతాల్లో పోలీస్ నైతిక గిరి కార్యకలాపాల వలన కర్ణాటకకు మచ్చ వచ్చిన విషయం విదితమే. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల్లో భారత రాజ్యాంగం గురించి రాజ్యంగ పీఠిక గురించి ఆదేశిక సూత్రాల గురించి అవగాహన కలిగించేందుకు ప్రతి సర్కారు బడిలో రాజ్యాంగ పఠనం తప్పనిసరి చేశామన్నారు.దీనిని అన్ని సర్కారు పాఠశాలలు కచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు.భారత రాజ్యంగ నిర్మాత బాబా సాహెబ్ అంబెద్కర్ ఆశయాల బాటలో పయనిస్తామన్నారు.ఈ సందర్భంగా సచివాలయం ఉద్యోగులు అధికారులు రాజ్యాంగ పీఠిక వాచనం కార్యక్రమంలో పీఠికను చదివారు. ఆతరువాత సిఎం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఈసారి కాంగ్రెస్ పార్టీ సింపుల్ మెజారిటీతో అధికారానికి రానుందని చెప్పారు.

# అమెరికా యుద్ధనౌకను తరిమికొట్టిన చైనా

**బీజింగ్, నవంబరు 26:** చైనా-అమెరికా మధ్య శిఖరాగ్ర స్థాయి చర్చలు ముగిసి రెండు వారాలు కూడా కాలేదు. మళ్లీ ఇరు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. తాజాగా వీరి వివాదానికి దక్షిణ చైనా సముద్రం మరోసారి వేదికగా మారింది. అమెరికా యుద్ధనౌకను దక్షిణ చైనా సముద్రం నుంచి తరిమేశామని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వీచాట్ పోస్టులో ప్రకటించింది. మరోవైపు అమెరికా మాత్రం తమ డెస్ట్రాయర్ హాప్పర్ దక్షిణ చైనా సముద్రంలో పరాసల్ ద్వీపాల వద్ద అంతర్జాతీయ జలాల్లో తమకు ఉన్న నౌకాయాన హక్కును నొక్కి చెప్పిందని పేర్కొంది. గత వారం అమెరికా డెస్ట్రాయర్ యుఎస్ఎస్ హాప్పర్ దక్షిణ చైనా జలాల్లోకి ప్రవేశించింది. దీంతో తమ యుద్ధనౌకలు, వాయుసేన విమానాలు రంగంలోకి దిగి హాప్పర్‌ను ఆ జలాల నుంచి బయటకు పంపి నట్లు చైనా పేర్కొంది. అంతేకాదు దక్షిణ చైనా సముద్రంలో అమెరికా భద్రతా పరమైన సమ స్యలు సృష్టిస్తోందని ఆరోపించింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని ఫిలిప్పీన్‌స విదేశీ బలగాలను చేర్చుకుంటోందని బీజింగ్ విమర్శించింది. ఇటీవలే ఫిలిప్పీన్స్-అమెరికా దళాలు ఇక్కడ సంయుక్త గస్తీ నిర్వహించడంపై చైనా గుర్రుగా ఉంది.

బీజింగ్ ఇటీవల దక్షిణ చైనా సముద్రంలో తేలియాడే కంచెను ఏర్పాటు చేసింది. వివా దాస్పద స్థలంలో తమ చేపల వేట పడవలు రాకుండా బీజింగ్ ఇలా చేసిందని ఫిలిప్పీన్స్ ఆరోపించింది. అప్పట్లో ఈ ఘటన సంచలనం సృష్టించింది. మరోసారి ఫిలిప్పీన్స్ నౌకను తమ నౌకతో ఢీకొట్టేందుకు యత్నించింది. ఇక కెనడా, ఆస్ట్రేలియా నిఘా విమానాలను ఈ సముద్రంపై ప్రయాణించకుండా చైనా వాయుసేన తరచూ సమస్యలు సృష్టిస్తోంది. మరోవైపు అమెరికా స్ట్రాటజిక్ బాంబర్‌పైకి ఏకంగా చైనా ఫైటర్ జెట్ దూసుకుపోవడం సంచలనం సృష్టించింది.



# మాపై 250 కేసులు నమోదు

## అక్రమంగా సంపాదించిన ఒక్క పైసా కూడా చూపించలేదు: ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, నవంబర్ 26:** దేశంలో అత్యంత వేగంగా విస్తరిస్తోన్న పార్టీ ఆమ్ ఆద్మీ అని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక దీనోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. 11 యేళ్లలో తమ పార్టీనే అత్యంత ఎక్కువ లక్ష్యంగా చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సంజయ్‌సింగ్‌లను గుర్తుచేసుకున్న కేజ్రీవాల్ వారిపైతప్పుడు కేసులు నమోదు చేశారు. కానీ అక్రమంగా సంపాదించిన ఒక్క పైసా కూడా గుర్తించలేదు అని అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈరోజు ఎంతో సంతోషకరమైన రోజు అయినా సిసోడియా, సత్యేంతర్‌జైన్, సంజయ్‌సింగ్‌లు ప్రస్తుతం ఇక్కడ లేకపోవడం బాధగా ఉందన్నారు. వారిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ వారు తొలొగ్గలేదు. వారి కుటుంబాలు కూడా వెన్నంటి నిలబడ్డాయి. తప్పుడు కేసులు నమోదు చేసి విపక్షనేతలను విచ్ఛిన్నం చేయాలని బిజెపి కోరుకుంటోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా వారికి తలవంచని మా నేతలను చూస్తుంటే గర్వంగా ఉంది అని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# పంజాబ్, హార్యానా రైతులు మళ్లీ నిరసన చండీగఢ్‌లోకి రాకుండా సరిహద్దులు మూసివేత

**చండీగఢ్, నవంబర్ 26:** పంజాబ్, హర్యానా రైతులు మళ్లీ నిరసనకు దిగుతున్నారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన భారీ నిరసనకు మూడేళ్లయిన సందర్భంగా ఆ తరహా ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. రైతులు పెద్ద సంఖ్యలో చండీగఢ్‌కు తరలివెళుతున్నారు. పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల కోసం సంయుక్త కిసాన్ మోర్చా మూడు రోజుల నిరసనకు పిలుపునిచ్చింది. దీంతో రైతులు వందలాది ట్రాక్టర్ ట్రాలీల్లో చండీగఢ్‌కు ప్రయాణమయ్యారు. మొహాలీలోని గురుద్వారా అంబ్ సాహిబ్ వద్దకు వారంతా చేరనున్నారు. సోమవారం భారీ ర్యాలీగా అక్కడి నుంచి చండీగఢ్‌కు వెళ్లనున్నారు. మూడు రోజుల నిరసన తర్వాత తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పంజాబ్ గవర్నర్, ఆ రాష్ట్ర సిఎంకు సమర్పించనున్నారు. మరోవైపు రైతులు చండీగఢ్‌లోకి ప్రవేశించకుండా అడ్డుకునేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. పంజాబ్, చండీగఢ్, హర్యానా సరిహద్దులను ఆయా రాష్ట్రాల పోలీసులు మూసివేశారు. కాగా, రెండేళ్ల కిందట రైతులు చేపట్టిన చారిత్రక నిరసన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో చండీగఢ్‌లో నిరసన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.



27-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:04 AM Page 1





## 'కాలాన్ని శాసించే శక్తి కవిత్వానిదే'

### - మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్

### - డాక్టర్ రమణ యశశ్వి రచించిన 'యశస్వీయ సప్తపదులు' ఆవిష్కరణ

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** కాలాన్ని సైతం శాసించగల శక్తి కవులకే ఉందని జాషువా కళాపీఠం అధ్యక్షులు,మాజీ ప్రాథమిక విద్యాశాఖా మంత్రి డొక్కామాణిక్యవరప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రఖ్యాత రవి.గజల్ రచయిత ఏపీ ప్రభుత్వ హంస అవార్డు గ్రహీత డాక్టర్ రమణ యశస్వి రచించినుయశస్వీయ సప్తపదులు" పుస్తకాన్ని మాణిక్యవర ప్రసాద్ ఆవిష్కరించారు. బావ్రు, రమణ, బాలు కళాపీఠం(గుంటూరు),నవా ంధ్ర రచయితల సంఘం, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డొక్కా వరప్రసాదరావు ప్రసంగిస్తూ కాలాన్ని తన గుప్పెట్లో తెచ్చుకున్న గొప్ప వ్యక్తి రమణ యశస్వి అన్నారు.ప్రఖ్యాత ఎము కల వైద్య నిపుణునిగా కీర్తిని పొందుతూనే,కవిత్వంలో గమ్మత్తులు చేస్తూ రసజ్ఞులను ఆలరిస్తూన్న మంచి తెలుగుకవిగా ఆయన రాణించడం అద్భుతమన్నారు.లఘుకవితా ఉద్యమకారులు,సాహిత్య విమర్శకులు డాక్టర్ రావిరంగారావు మాట్లాడుతూ ఆధునీక కవితా ప్రక్రియలో మినికవిత పాత్ర కీలకంగా ఉంద న్నారు. ఆచార్య యల్లాప్రగడ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ నేడు తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలు, పరిణామాలు వస్తున్నాయనా న్నరు.సాహిత్యంలో మార్పు అనివార్యం అన్నారు.వ ల్లెతీగ సాహిత్య సంస్థ అధ్యక్షులు,నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ మాట్లాడుతూ సామాజిక అంశాలను స్పృజించని సాహిత్యం ప్రస్తుతం లేదన్నారు.కొన్ని ప్రక్రియల్లో కవితలో పంక్తులు సూక్ష్మంగా ఉన్న లోతైన ఆలోచన కలిగిస్తాయన్నారు.అధికార భాషా సంఘం సభ్యులు డాక్టర్ కత్తి వెంకటేశ్వరరావు,నవ్యాంధ్ర రచయతల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తూములూరి రాజేంద్ర ప్రసాద్ రమణ యశస్విని రచనా విధానాన్ని అభినందించారు. ుయశస్వీయ సప్తపదులు" పై కోసూరు రవికుమార్ సమీక్షను నిర్వహించారు. డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ తాను ఎన్నుకున్న సాహిత్య ప్రక్రియలను గురించి వివరించారు.అరసం రాష్ట్ర అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ సభకు అనుసరణగా జరిగిన కవి సమ్మేళనంపై విశ్లేషణ

## మోడీతోనే బిసిల జోడి: బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** బిజెపికి బిసిలంతా మద్దతుగా నిలవాలని బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. బిసిల చిరకాల ఆకాంక్ష అయిన బిసి సిఎం కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నామన్నారు. మోడి ఒక బిసి ప్రధానిగా ఉండటం, తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి బిజెపి ప్రకటించడం చారిత్రాత్మకం అన్నారు. బిసి ముఖ్యమంత్రి సాధన కోసం బిసి లంతా బిజెపితో నిలవాలన్నారు. ఈ సమా వేశం లో రాష్ట్ర మీడియా కన్వీనర్ లక్ష్మణ్, పద్మావతి, శ్రీలత, బలరాం, కిషోర్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దోచుకుతింటున్న దుర్మార్గపు ప్రభుత్వం

## -మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఏ సభకు వెళ్లినా తాను పేదవాడిని అని మాట్లాడుతూ ఉంటారని, ఇరవై ఏళ్ల క్రితం పేదవాడిగా ఉన్న వైఎస్ జగన్ నేడు కోట్లకు పడగలెత్తారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆదివారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2003లో వైఎస్ కుటుంబం కడు పేదది అని, అందులోఎలాంటి సందేహం లేదన్నారు. 2003లో వైఎస్ఆర్‌ఫ్యామిలీ ఐటి రిటర్న్ చూస్తే అర్థమవుతుందన్నారు.. జగన్ అన్ని దుర్మార్గాలు చేసి ఈ స్థాయికి వచ్చారన్నారు.. 2003లో వైఎస్ కుటుంబం ఐటి రిటర్న్ ప్రకారం ఆస్తి రూ.9,19,951 మాత్రమే అని, అధికారంలోకి వచ్చాక ప్రజానీకానికి సేవ చేయాలిఆనీ, జగన్ లాగా మోసం చేయకూడదన్నారు.. ప్రజాప్రతి నిధులు ఎపుడూ సంక్షేమం కోసం పనిచేయాలిగానీ, సంక్షోభం సృష్టించకూడదన్నారు.. ఎపుడూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోరాలన్నారు. జగన్ తండ్రి రాజశేఖరరెడ్డి తన అధికారాన్ని ఉపయోగించుకుని కోట్లు వెనకేసుకున్నారన్నారు. జగన్ అవినీతిని చట్టబద్ధత చేస్తూ ఈ నాలుగున్నర ఏళ్ల కాలంలో జగన్ కోట్లాది రూపాయలు దిగమింగారన్నారు.. సహజ వనరులను కూడ దోచుకుతింటున్నారన్నారు.. లక్ష కోట్లు దోచుకున్నట్టు సాక్ష్యాధారాలు చూపినా, ప్రెస్‌మీట్‌లు పెట్టి చెప్పినా వైకాపా నాయకులు నోరు మెదపరు అని అన్నారు.. నాలుగున్నర సంవత్సరాల్లో జగన్, జగన్ కుటుంబం, శ్రేయోభిలాషులు దోచుకున్న దానిపై హైకోర్టులోపిల్ వేస్తే హైకోర్టు మీకు నోటీసులు సర్వ్ చేసిందని, దీనికి సమాధానం చెప్పే ధైర్యం వైకాపా నాయకులకు ఉందా? అని ప్రశ్నించారు.. పదేళ్లుగా జగన్ బెయిల్‌పై తిరుగుతున్నారని, నేడు అధికారం, డబ్బు ఒకటయ్యాయన్నారు.. ఎవరైనా సరే చిన్న పిక్ పాకెట్ దొంగ కేసు నమోదైతే,, అతనికి వెంటనే వారంట్ ఇచ్చి జైల్లో వేస్తున్నారని,అయితే జగన్ విషయంలో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని , నాలుగు లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని, బెయిల్‌పై పది సంవత్సరాల నుంచి తిరుగుతూ, కోర్టుకు వెళ్లకుండా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారన్నారు.. జగన్ హయాంలో రాష్ట్రంలోనాలుగున్నరేళ్లుగా అరాచకాలు జరుగుతున్నాయన్నారు.. ఇసుక, మద్యం దోపిడీ యథేచ్ఛగా జగన్ అస్మదీయ సంస్థలకు చెందిన కాంట్రాక్టులు ఇచ్చారన్నారు.. కాంట్రాక్టులన్నీ, జగన్ సొంత మనుషులకిచ్చారన్నారు.. రాష్ట్రంల పంచభూతాలను కూడ వదటం లేదన్నారు. ప్రకృతి సంపద అయిన ల్యాండ్ శాండ్ మైన్‌లను కొల్లగొడుతున్నారన్నారు. అక్రమ కేసుల్లో ఉనన సిఎంతో సహనిందితుడు విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులు రాష్ట్రంలో పడి దోచుకుంటున్నారన్నారు. టే పార్కు ఇలా దేనీన వదలటం లేదన్నారు. దేశంల్నోఏ అత్యంత అవినీతి అనకొండగాఈ సిఎం తయారయ్యారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా కన్పించటం లేదన్నారు. సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు తదితరులుమాట్లాడారు.




# కోటి దీపకాంతుల్లో ఇంద్రకీలాద్రి - వేదోక్తంగా జ్వాలాతోరణం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 26, ప్రభాతువార్త' :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా ఆదివారం నాడు కోటి దీపోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా సాయం సంధ్యాసమయంలో ప్రారంభమయిన ఈ దీపోత్సవ కార్యక్రమం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా దీపాలను వెలిగించారు. ఆలయ ప్రాంగణమంతా దీపకాంతులలతో నూతన శోభ చేకూరింది. అనంతరం జ్వాలా తోరణం నిర్వహించి శ్రీ స్వామి





అమ్మవార్లను ముమ్మార్లు ఊరేగించారు. ఈ జ్వాలా తోరణంలో పాల్గొన్న భక్తులు శ్రీ స్వామి అమ్మవార్ల వెనుకనే పరివారంగా వెళుతూ జయ జయ నినాదాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక నివేదనలు నిర్వహించిన అర్చక స్వాములు నివేదనలు సమర్పించారు. కార్యక్రమంలో మంత్రి కొట్టు సత్యనారాయణ, ఇఒ కెఎస్ రామారావు ఇతర అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో మంత్రి రోజా:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర మంత్రి రోజా దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనం చేసుకున్న మంత్రికి వేదాశీర్వచనం తో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమెుంటోలను అధికారులు అందజేశారు.

**నేడు గిరి ప్రదక్షిణ:** సోమవారం ఉదయం 7 గంటలకు గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు.

**- పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్దీ:** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల సందడి పెరిగింది. భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. అలాగే భవానీ మాలధారణలు చేసే భక్తులు కూడా 4వరోజైన ఆదివారం పెద్ద ఎత్తున మాలధారణ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఇఒ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. ఈ సందర భంగా శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర ఆర్జిత సేవలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:** అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను ఆదివారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు.

అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులలతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.



# ఏడుగంగమ్మల జాతరకు దక్షిణకైలాసం ముస్తాబు, పోస్టర్ల ఆవిష్కరణ

## - డిసెంబర్ 3న జాతర చాటింపు, 6న జాతర

**శ్రీకాళహస్తి, నవంబర్ 26 ప్రభాతవార్త** ఓ వైపు చలి,మంచు దడపుట్టిస్తుంటే మరో వైపు జారత కమిటిలు ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు. డిసెంబర్ 5,6 తేదీల్లో జాతర నిర్వహించుటకు సిద్ధం చేస్తున్నారు.ఇప్పటికే ఏడుగంగమ్మలు నిల్చు స్థలంలో కన్నులు మిరుమిట్లు కొల్పొనట్లు ముస్తాబు చేస్తున్నారు. రంగు రంగుల పూల అలంకారాలతో ముస్తాబు చేస్తున్నారు.రెండేళ్లుగా కోవిడ్ నిబంధనలతో ఏకాంతంగా నిర్వహించిన జాతర ఈ సారి భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రంగా దక్షిణకైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందుకు సంబందించి ఆదివారం గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద గోడపత్రికలను ఆవిష్కరించారు. డిసెంబర్ 3వతేదీన ఆదివారం రాత్రి 12గంటలకు జాతర చాటింపు, డిసెంబర్ 5వ తేదీ మంగళవారం సాయంత్రం ఏడుగంగమ్మల అమ్మవార్లకు సారె సమర్పణ, అర్ధరాత్రి 12గంటల నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు డిసెంబర్ 6వతేదీ బుధవారం జాతర మహోత్సవం, రాత్రి నిమజ్జన కార్యక్రమం ఉంటుందన్నారు రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతర అత్యంత ప్రసిద్ధి చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరను శీతాకాలంలో డిసెంబర్ మొదటి, లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. అంతేకాక జాతర అంటే మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అయితే గంగాజటాధరుడు కొలువుదీరిన దక్షిణకైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలుతీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం ఈ ఏడుగంగమ్మల జాతర ప్రత్యేకత. ఏడు గంగమ్మల జాతరను ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా గంగమ్మలను అలంకరించేందుకు చర్యలుతీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గంగమ్మ కొలువుదీరే మూలస్థానాలందు ప్రత్యేకంంగా చలువపందిళ్ళు వేసి విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబుచేస్తున్నారు. అలాగే అమ్మవారు కొలువుదీరిన ఏడుగంగమ్మల ఆలయాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో వెలుగులు నింపుతున్నారు.. చలువపందిళ్ళు వేసి భక్తులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. అలాగే ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో తమ తమ గంగమ్మలను ప్రత్యేకంగా విభిన్నంగా ఉండేలా భక్తులను ఆకట్టుకునేలా చేసేందుకు అమ్మవారి వాహనాలను రూపుదిద్దుతున్నారు. ఇప్పటికే ఏడుగంగమ్మల ఆలయంలో ఏర్పాట్లును చేపడుతున్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, ఇఒ కెఎస్.రామారావు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు ఏడుగంగమ్మల కమిటీ అధ్యక్షుడు పోలస్వామిస్వర్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీమలో రైలు మార్గం పనులు

## - పలు రైళ్ల రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 26 ప్రభాతవార్త** రాయలసీమలోని నైరుతీ రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న రైలు మార్గం అభివృద్ధి పనుల కారణంగా దక్షిణాదివైపు రాకపోకలు సాగించే రైళ్ల నిర్వహణకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నైరుతీ రైల్వేజోన్ పరిధిలోని బెంగుళూరు డివిజన్ యలహంక-ధర్మవరం సెక్షన్ సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బాసంపల్లె స్టేషన్ల మధ్య కిలోమీటర్ నెంబర్ 21/552-786 వద్ద నిర్మించిన సొరంగం వద్ద గల 65-ఎ వ నెంబర్ వంతెన పటిష్ట పరిచే పనులను ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 01 వరకు 63 రోజులపాటు చేపట్టనున్న నేపథ్యంలో ఈ మ ఆర్గంలో తిరిగే అనేక రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హాసన్ నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్ 11312 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01 నుంచి ఫిబ్రవరి 01 వరకు రద్దు చేశారు. అలాగే యలహంక నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17604 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను (వాస్కోడిగామా/హుబ్లీ నుంచి కాచిగూడ వెళ్లే స్లిప్ బోగీలను) డిసెంబర్ 01 నుంచి ఫిబ్రవరి 01 వరకు రద్దు చేశారు. డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 01, 08, 15, 22, 29 తేదీల్లో ప్రతి సోమవారం యశ్వంతపూర్ నుంచి లక్నోకు బయల్దేరే నెంబర్ 22683 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ప్రతి శు క్ర, మంగళవారాల్లో యశ్వంతపూర్ న ఉంచి కొర్బా వెళ్లే నెంబర్ 12251 బై వీక్లీ డిసెంబర్ 01, 05, 08, 12, 15, 22, 29, జనవరి 05, 12, 19, 26 తేదీల్లో, ప్రతి ఆదివారం కోయంబత్తూరు నుంచి హాజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12647 కొంగు వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 03, 10, 17, 24, 31 జనవరి, 07, 14, 21, 28 తేదీల్లోను, అలాగే ప్రతి ఆదివారం యశ్వంతపూర్ నుంచి జాబల్ పూర్ వెళ్లే నెంబర్ 12193 వీక్లీ ఎక్స్‌ప్రెస్ 03, 10, 17, 24, 31 జనవరి 07, 14, 21, 28 తేదీల్లో రద్దు చేశారు. ప్రతి బుధవారం చెన్నై నుంచి షిర్డికి బయల్దేరే నెంబర్ 22601 షిర్డి వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 06, 13, 20, 27 జనవరి 03, 10, 17, 24, 31 తేదీల్లోను, బెంగుళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)లో మధ్య తిరిగే నెంబర్ 06515 రోజు వారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01 నుంచి ఫిబ్రవరి 01 వరకు, ప్రతి గురువారం ఈ నెల 30, డిసెంబర్07, 14, 21, 28, జనవరి 04, 11, 18, 25, ఫిబ్రవరి 01 తేదీల్లో బెంగుళూరు నుంచి అగ్దోరీ (గౌహతి) వెళ్లే నెంబర్ 00635 ప్రతి బుధవారం హౌరా నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) వెళ్లే న ఎంబర్ 22831 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29, డిసెంబర్ 06, 13, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31 వరకు, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి చెన్నైన వెళ్లే నెంబర్ 12692 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 02, 09, 16, 23, 30, జనవరి 06, 13, 20, 26 తేదీల్లో రద్దు చేశారు.

# కార్పొరేట్ కాలేజీలో బూతు వీడియోల రచ్చ

### కాలేజీ విద్యార్థినిలతో సిఇఒ అసభ్యకర వీడియోలు..?

### వీడియోలో ఉన్నది మాజీ ఉద్యోగి అంటున్న ఇన్‌చార్జి

### బ్లాక్‌మెయిల్... రూ. 3లక్షల నగదు, 2 ప్లాట్లు...

### మళ్లీ... పోలీసులను ఆశ్రయించిన రసికరాజు

**కర్నూలు, నవంబర్ 26, ప్రభాతవార్త :** కర్నూలులోని ప్రముఖ కార్పోరేట్ కళాశాలలో బూతు వీడియోలు రచ్చ జరిగింది. కళాశాల సీఈవో అమ్మాయిలతో కలిసి ఉన్న వీడియోలను తీసిన కొందరు బ్లాక్‌మెయిల్ చేశారు. బ్లాక్‌మెయిలర్స్ సంఖ్య పెరిగిపోవడంతో చివరకు పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు బ్లాక్‌మెయిలర్లను విచారించి వారి ఆట కట్టించారు. అయితే సదరు సరసాలాడిన అధికారిపై చర్యలు తీసుకోకుండా అతనికి అండగా పోలీసులు నిలిచారన్న విమర్శ వచ్చింది. అయితే సదరు వీడియోలులో ఉన్న అమ్మాయి కానీ అమ్మాయి తరఫున కానీ తమకు ఎలాంటి ఫిర్యాదు లేదని అందుకే ఆ విషయాన్ని పట్టించుకోలేదని పోలీసులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఒక ప్రముఖ కార్పొరేట్ కళాశాలలో వేల మంది విద్యార్థినులను మానిటర్ చేసే ఇంచార్జ్ ఇలాంటి కామ క్రీడలకు పాల్పడితే విద్యార్థుల జీవితాలు ఏమవుతాయి... అనే ఆందోళన సర్వత్రా వినిపిస్తుంది. ఈ విషయంలో సదరు బూతు వీడియోలను డిలీట్ చేయించిన పోలీసులు, వాటి ఆధారంగా కేసు కర్నూలు నగరంలో పలు బ్రాంచ్‌లతో ఉన్న నారాయణ కళాశాల ఇంచార్జ్ లింగేశ్వర్ తాజాగా పోలీసులను ఆశ్రయించాడు. కళాశాలలోని తన ఛాంబర్ లో కెమెరాలు ఏర్పాటు చేసి... తన ఛాంబర్‌లోకి వచ్చే మహిళలకు సంబంధించిన అంశాలను కళాశాలలో పనిచేసే కొందరు వీడియోలు తీశారని ఫిర్యాదు చేశారు. వీడియోలతో తనను వారు బ్లాక్ మెయిల్ చేశారని డిఎస్పీకి ఫిర్యాదు చేశాడు. తన ఛాంబర్ లోకి మహిళలు రావడానికి వారితో తాను చనువుగా ఉండడాన్ని కళాశాలలో పనిచేసే గోపికృష్ణ, నజీర్‌లు వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేశారని... పరువు మర్యాదలను దృష్టిలో పెట్టుకొని వారికి రూ.3 లక్షల నగదుతో పాటు రాగ మయూరి వెంచర్‌లో ఉన్న రెండు ప్లాట్లు ఇచ్చానని పేర్కొన్నారు. కాగా వారు మళ్లీ కొత్తవారితో కలిసి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని... తనకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. ఆ మేరకు డిఎస్పి కేసు విచారణ చేయించారు. కర్నూలు తాలూకా పోలీసుల ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. బ్లాక్ మెయిలర్‌లను పిలిపించి వారు తీసిన వీడియోలను మొబైల్‌ఫోన్‌ల నుంచి సైబర్ నేర పరిశోధన ఆధారంగా డిలీట్ చేయించారు. లింగేశ్వర ఇచ్చిన రూ.3 లక్షల నగదుతో పాటు ఆయన వారికి రాసిచ్చిన రెండు ప్లాట్లను తిరిగి వెనక్కి ఇప్పించారు. తర్వాత వీడియో తీసిన ఇద్దరితో పాటు కొత్తగా బ్లాక్ మెయిల్ చేసిన మరో నలుగురిని కలిపి ఆరు మందిని కర్నూలు ఎమ్మార్వో ముందు హాజరపరిచారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ చేస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికతో బైండోవర్ చేశారు. ఆ మేరకు కర్నూలు తాశీల్దారు కార్యాలయంలో బైండవర్ కేసు 52/2023గా నమోదయింది. ఇదంతా లింగేశ్వర్ పోలీసులకు చెప్పిన కథనం మేరకు జరిగిన అంశం. ఇందులో కొందరు విద్యార్థి సంఘాల నాయకులు మరో కథనాన్ని వినిపిస్తున్నారు. అక్కడ సదరు వ్యక్తి తన ఛాంబర్‌లో విద్యార్థినుల పట్ల తీవ్రంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. వేర్వేరు కారణాలతో కొందరిని భయపెట్టి లోబరుచుకున్నట్లు ఆరోపించారు. అలాంటి విద్యార్థినులతో బూతు వ్యవహారాలు నడుపుతుండగా కళాశాల సిబ్బంది వీడియోలు తీశారంటున్నారు. అమాయకులైన విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారనే విమర్శలు ఉన్నాయని చెబుతున్నారు. అసలు ఆయన జరిపిన కామకేళిపై విచారణ జరుపకుండా పోలీసులే దానిని ఎందుకు క్లోజ్ చేశారని ప్రశ్నిస్తున్నారు. ఆ వీడియోలలో ఉన్నది మైనర్ అమ్మాయిలే కావున వారు బాధితులే అవుతారు కావున వారు వివరాలు బయటకు రాకుండా సదరు కామాంధుడిని శిక్షించాలంటున్నారు. పోలీసులు బ్లాక్ మెయిలర్‌లను పట్టుకుని శిక్షించారే కానీ, అసలు బూతు వ్యవహారం నడిపిన వ్యక్తిని ఎందుకు క్షమించారని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వ్యవహారాలు ఎప్పటి నుంచి జరుగుతున్నాయి. ఇందులో బాధితులు ఎంత మంది ఉన్నారు అనే కోణంలో విచారణ చేసి కళాశాలపై ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ వ్యవహారంలో పోలీసులు పెద్ద నేరగానికి అండగా ఉంటూ... చిల్లర కోసం బ్లాక్ మెయిల్ చేసిన చిన్న నేరగాళ్లను శిక్షించడం ఎంతవరకు సబబు అని ప్రజా సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. అయినా బ్లాక్‌మెయిల్ చేస్తే కేవలం బైండోవర్ కేసులో సరిచేస్తారా.. ఇదంతా అసలు విషయం బయటకు రాకుండా చేయడానికి మాత్రమే చేసినట్లుందంటున్నారు. అంతగా అతనికి సహాయం చేయడానికి గల కారణాలేంటి అంటున్నారు. అసలు ఇందులో పోలీసులు చేసింది ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారి విషయంలో ఫిర్యాదు లేదని వదిలేస్తారా..? అలా వదిలేయడం అంటే అలాంటి వ్యవహారాలను ప్రోత్సహించడమే అవుతుందని ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు జరిపి ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు... ముఖ్యంగా విద్యార్థినుల తల్లిదండ్రులకు నమ్మకం కలుగేలాగా చర్యలు తీసుకోవాలనే డిమాండ్ విన్పస్తోంది.

# ఎన్నికల నిర్వహణపై అధికారులభేటీలు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా మూడు రోజుల గడువు మాత్రమే వుండడంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల(ట్రై కమిషనరేట్లు) పరిధుల్లో పోలీసు ఉన్నతాధికారులు బందోబస్తు ఏర్పాట్లలో బిజీగా వుంటూనే ఎన్నికల నిర్వహణపై ఎన్నికల పరిశీలకులతో వరుసగా భేటీ అవుతునా న్నరు. తెలంగాణ మొత్తం మీద నాలుగు కోట్లకు పైగా జనాభా వుండగా ట్రై కమిషనరేట్లలోనే రెండు కోట్ల మంది ప్రజలు నివసిస్తుండడం విశేషం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలు ఈ మూడు కమిషనరేట్ల కిందకు వస్తున్నాయి. ఒకప్పుడు ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో 29 సెగ్మెంట్లు వుండగా జిల్లాల పునర్విభజన త రువాత వికారాబాద్ ప్రత్యేక జిల్లాగా ఏర్పాటవడంతో రెండు సెగ్మెంట్లు ఆ జిల్లా పరిధిలో వెళ్లాయి. ఇక జంట నగరాలు, శివార్ల వరకు వస్తే మొత్తం 27 అసెంబ్లీ ని యోజికవర్గాలు వుండగా ఇందులో 15 హైదరాబాద్ పరిధిలో 12 ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వున్నాయి. అయితే ట్రై కమిషనరేట్ల పరిధులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు విభజిత రంగారెడ్డి జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్‌తో పాటు యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాలలోనూ విస్తరించి వున్నాయి. ఈ మూడు జిల్లాలలో అసెంబ్లీ సె గ్మెంట్ల భద్రతపై ఆయా ప్రాంతాల డిసిపిలు సమీక్షలు నిర్వహిస్తుండగా మిగతా చోట్ల ఏర్పాట్లను కమిషనర్లు స్వయంగా చూడసాగారు. హైదరాబాద్ వరకు వస్తే ఇక్కడి కొత్వాల్ సందీప్ శాండిల్యా భద్రతను పర్యవే క్షిస్తున్నారు. జంట నగరాలు శివార్ల వరకు గల ట్రై కమిషనరేట్ల పరిధిలోని 27 అసెంబ్లీ సెగ్మెంట్ల భద్రతే ఇప్పుడు ముఖ్య ంగా మారింది. ఇందులో 1500 వరకు పోలింగ్ కేంద్రాలు సున్నిత, అతి సున్నితమైనవిగా వున్నాయి.

# మీకు మేలు జరిగి ఉంటే 2024 ఎన్నికల్లో నన్ను గెలిపించండి

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి

**అనంతపురం, నవంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో** 25 ఏళ్ల పరిటాల పాలనలో ఎంత మేలు జరిగింది. నేను ఎమ్మెల్యే అయితన తర్వాత ఎంత మేలు చేశానో ఒకసారి ఆలోచించండి. నాలుగున్నరేళ్లలో మీకు మేలు జరిగింటే 2024 ఎ న్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించండి అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం కనగానపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్న ప్రజా సంక్షేమ సదస్సు కార్యక్రమాలో పాల్గొన్నారు. అలాగే గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్‌ఎం ఉమాతో కలిసి గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబం హయాంలో జరిగిన దుర్మార్గాలు, దోపిడీలను గమనించండి, హత్యలు, అత్యాచారాలు గమనించండి ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు వైఎస్ జగన్ పాలనలో ప్రతిపక్షం వాళ్లు బజార్‌లో మంచం వేసుకుని పడుకున్నా మాట్లాడే వాళ్ల లేరు. అంత ప్రశాంతంగా రాప్తాడు నియోజకవర్గం ఉంది అని ఎమ్మెల్యే వెల్లడించారు. రాప్తాడు నియోజకవర్గం రాష్ట్ర వా ్యప్తంగా అభివృద్ధికి, మంచి తనానికి చిరునామా, ప్రశాంతతకు చిరునామా. ఈ నియోజకవర్గఆనికి కానీ, జిల్లాకు కానీ ఫ్యాక్షన్ మరక అంటించిన ఆ కుటుంబం సమాధానం చె ప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడైనా రక్తం చుక్క పడిందా.. నేను అప్పులు చేస్తానో.. ఆస్తులు అమ్ముకుంటానో నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా అని అన్నారు. ప్రతి చెరువుకూ నీళ్లిచ్చాం, నియోజకవర్గంలో అదనంగా 50 వేల ఎకరాల సాగు పెరిగిందని వివరించారు. రాప్తాడు నియోకవర్గంలో నేను రెండుసార్లు ఓ డిపోయిన ఇక్కడే ప్రజల మధ్దే ఉన్నా.. ఇక్కడ ఒకసారి పోటీ చేసి ఓడిపోయిన పరిటాల శ్రీరామ్ ఈ నియోజకవర్గ ప్రజలు వద్దని ధర్మవరం పారిపోయాడు అని ఈ విషయాన్ని ప్రజలు గమనించి నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 27 నవంబర్, 2023


## ఉత్తర వైసిపి కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం


8లో



క్రెడాయ్ విజయనగరం ప్రాపర్టీ ఎక్స్పో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి - విశాఖపట్నం, ప్రభాతవార్త

## కాంగ్రెస్ ర్యాలీలో తెదేపా జెండాలా?

### - వైసీపీ నేత, ఎంపీ విజయసాయి రెడ్డి



**విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి**

తెలంగాణలో కాంగ్రెస్ నేత ప్రియాంకా వాద్రా ర్యాలీలో టీడీపీ వాళ్లు జెండాలు పట్టుకొని పాల్గొనడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి అన్నారు. సోషల్ మీడియాలో ఆదివారం పలుఅంశాలను వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్‌తో టీడీపీ జతకట్టడాన్ని ఏపీ బీజేపీ అధ్యక్షురాలుగా ఉంటూ చంద్రబాబు ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్న పురంధేశ్వరి ఏ విధంగా చూస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరిచే లక్ష్యంతో సీఎం జగన్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో 9 ఫిష్సింగ్ హార్బర్లు, నాలుగు పోర్టులు, 17 కొత్త మెడికల్ కాలేజీలు, కడప కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ పార్కు, కర్నూల్ గ్రీన్ కోపవర్ ప్లాంట్, వైజాగ్ ఐటీ అభివృద్ధి, మూడు ఐటీసెజ్‌లు, నెల్లూరు క్రిస్‌సిటీ, 2.5 లక్షల ఎంఎస్ఎంలు ఏర్పాటుతో అభివృద్ధి వికేంద్రీకరణ, విస్తరణ మునుపెన్నడూ లేని విధంగా జరిగిందన్నారు. రాష్ట్రంలో 2400 కోట్ల విలువైన యూనిట్లకు శంకు స్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. రూ.550 కోట్లతో నంద్యాలలో జెఎస్ డబ్ల్యు సిమెంట్, 402 కోట్లతో అయిదు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 800 కోట్లతో ఇంధన రంగంలో రెండు యూనిట్లకు శంకుస్థాపన, రూ.230 కోట్లతో నెల్లూరులో గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ ఉత్పత్తికి సిద్ధమైన్నట్లు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి 15 రోజులకు ఒకసారి సమీక్షలు నిర్వహిస్తూ అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తున్నారని అన్నారు.

## వాసుపల్లిని ఓడిస్తాం

### - దక్షిణంలో ఎవరికి సీటు ఇచ్చినా గెలిపించుకుంటాం
### - సాగరతీరంలో మత్స్యకారుల నిరసన



**విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త**

విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు వ్యతిరేకంగా సాగరతీరంలో మత్స్యకారులు నిరసన వ్యక్తం చేశారు. వాసుపల్లి వద్దు ఇంకా ఎవరైనా ముద్దు అంటూ ప్లకార్డులు పట్టు కొని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మత్స్యకార సంక్షేమ సంఘం నాయ కులు పెంటయ్య మాస్టర్, అయ్యప్ప మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మత్స్యకారుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఎమ్మెలే అయిన తరువాత మత్స్యకారులను పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నో ఏళ్ళుగా పరిష్కారానికి నోచుకోని మత్స్యకార సమస్యలు ఎన్నో ఉన్నాయని వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన కనీసం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకార బిడ్డగా చెప్పుకునే వాసుపల్లి గణేష్‌కుమార్ సాటి మత్స్యకారుల సమస్యలను తీర్చకపోవడంపై తాము తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో దక్షిణ నియోజకవర్గం నుంచి ఎవరికీ సీటు ఇచ్చినా తాము పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కి ఇవ్వద్దని వారు వైకాపా నాయకులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కోరారు.

## బిసిలంటే జగన్‌కు చులకన : గండి బాబ్జీ

**విశాఖసిటి,నవంబర్ 26,ప్రభాతవార్త**



బిసిలంటే జగన్‌కు చులకన అని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గండిబాబ్జి అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గండిబాబ్జి మాట్లాడుతూ బిసి బ్యాక్‌లాగ్ పోస్టులు 70 వేలు ఉన్నా, భర్తీచేయలేదు. ఉన్నత పదవులు, నామి నేటెడ్ పదవుల్లో బిసిలకు అన్యాయం జరుగుతుం దన్నారు. వైసిపి రీజినల్ ఇంచార్జులు అందరూ రెడ్డి సామాజిక వర్గం వారే ఉన్నారు. ఒక్క ఇన్‌చార్జి పదవి బిసికి జగన్ ఇవ్వలేదు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్స్ ఇస్తానని మాట ఇచ్చి తప్పారన్నారు. బిసిలంటే సిఎం జగన్‌కి చులకన చంద్రబాబు బిసిలకు పెద్దపీట వేసారన్నారు. రిషికొండలో బెస్ట్ ప్యాలెస్ జగన్ కట్టారు. రాజధాని తరలించకూడదని కోర్టు ఆదేశాలున్నాయి. అయినా పట్టించుకోవడం లేదని, వైసిపి నాయకులు కబ్జా చేసిన బూములను చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత వెనక్కి తీసుకుంటాం. టిటిడి చైర్మన్ పదవి రెడ్డి సామాజికవర్గంకే ఇస్తున్నారు. బిసిలకు ఇవ్వడం లేదు. ఐదుగురు డిప్యూటీ ముఖ్యమంత్రులు ఉన్నా వారి వలన ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని వ్యంగ్యంగా అన్నారు.

## రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ,ఎన్నికల జాబితా పరిశీలకుడు శ్యామలరావు రాక

**విశాఖసిటీ,నవంబర్ 26, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాల ఎన్నికల జావితా పరిశీలకులగా నియమితులైన రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిల్ సెక్రటరీ జె.శ్యామలరావు ఉత్తంధ్ర జిల్లాల పర్యటన నిమిత్తం సోమవారం విశాఖపట్నం జిల్లాకు రానున్నారు. ఉదయం 9 గంటలకు ఆయన విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం స్థానికంగా నిర్దేశించిన పలు చోట్ల పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూమ్‌లను 12 గంటలకు పరిశీలిస్తారు, ఓటర్ల జాబితా రూపకల్పన ఇతర అంశాలపై సమీక్ష చేస్తారు. మొదటి రోజు పర్యటన అనంతరం ఆయన అల్లూరి సీతారామరాజు పాడేరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పర్యటి స్తారు. తిరిగి 29వ తేదీన విశాఖ చేరుకొని స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులతో స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా పరిశీలకుల రూపకల్పన, సవరణ, తదితర అం శాలపై సమీక్షించే నిమిత్తం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. ఈమేరకు కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## పోస్టర్లు అతికిస్తే కఠిన చర్యలు

### - జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



**విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త:**

విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో గల పలు విగ్రహాల శిలాఫలకలపై అందమైన బొమ్మల గోడలపై బస్ స్టాప్‌లలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలపై రైతు బజార్లలో పార్క్‌లలో విద్యుత్ స్తంబాలపై పలు ప్రదేశాలలో బహిరంగంగా వాల్‌పోస్టర్లను కరపత్రాలను విచక్షణ రహితంగా అతికించినా పెయింటింగ్‌లతో ప్రకటనలను వ్రాసిన వారిపై కఠిన చర్యలు చేపట్టడమే కాకుండా జరిమానాల విధింపులు జరుగుతాయని జీవిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు. జీవిఎంసీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఎకో వైజాగ్ కార్యక్రమాల నేపథ్యంలో భాగంగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. జాతీయ అంతర్జాతీయ సదస్సులు కార్యక్రమాలు అధికంగా విశాఖ నగరంలో జరుగు చున్నందున నగరాన్ని ఎప్పటికప్పుడు అలంకకరణలతో ఆకర్షనీయమైన సందేశాత్మకతతతో కూడిన రంగుల బోమ్మలతో విశాలమైన అందమైన రోడ్లు పార్క్‌లు, ఓపెన్ జిమ్‌లతో క్రీడా ప్రాంగణాలతో ఆధునికీరణ బస్సు స్టాప్‌లతో అందంగా తీర్చిదిద్ది ప్రజలకు ఆహ్లాదకరమైన పర్యావరణ రహితపరమైన వాతావరణాన్ని జీవిఎంసీ నిత్యం అందిస్తుందన్నారు. తద్వారా - మిగతా 8లో

## రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరూ గౌరవించాలి

### - అదనపు ఎస్పీ పి. సత్యనారాయణరావు



8లో

## ఘనంగా అయ్యప్ప మహాసంగమం







### -పరవశించిన భక్తజన సందోహం
### - శరణుఘోషతో ప్రతిధ్వనించిన ఎయు మైదానం

**జగదాంబ,నవంబర్ 26, ప్రభాతవార్త**

శ్రీపూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్టు, అకిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ పర్యవేక్షణలో ఎయు మైదానంలో జరుగుతున్న అయ్యప్ప మహా సంగమంలో భాగంగా మూడోరోజు విశేష పూజలు జరిగాయి. ఆదివారం ఉదయం శ్రీమహాగణపతి హోమం, అనంతరం శ్రీఅయ్యప్పస్వామి ప్రధానమూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. సంతాన గోపాలహోమం జరిగింది. సాయంత్రం మహా పుష్పాభిషేకం, మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ప్రసిద్ధ గాయకులు వీరమణి, వారికుమారుడు అభిషేక్ బృందం ఆలపించిన అయ్యప్ప భక్తిగీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. విశాఖ వాసులు చక్రవర్తి, సంతోష్ బృందంచే భజన కార్యక్రమం జరిగింది. మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు,ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె రాజు పూజలో పాల్గొన్నారు. హరివరాసనం భక్తిశ్రద్ధలతో ఆలపించారు. కేరళ నుంచి వచ్చిన మేల్‌శాంతులు హోమం, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తరాంధ్ర నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు తరలివచ్చారు. శ్రీపూర్ణ పుష్కల ట్రస్ట్ ఐర్మన్ డా.పైలా ఆదిమోహన్‌రెడ్డి, అఖిల భారతీయ అయ్యప్ప ప్రచారసభ అధ్యక్షులు అయ్యప్ప దాస్, రాష్ట్ర అద్యక్షులు బెల్లపు హరిప్రసాద్, అయ్యప్ప మహాసంగమం పూజా కోర్ కమిటీ చైర్మన్ ఎం.క్రిష్ణయ్య, వైస్‌ప్రెసిడెంట్ ధర్మాల ఎనివాషరెడ్డి, ఫూర్ఘూ కమిటీ చైర్మన్ ఆదిమూలఫు నాగరాజు,ట్రస్టు అధ్యక్షులు నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం.ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అప్పన్న చందన దీక్షలు ప్రారంభం


8లో

## ఆలస్యం ప్రమాదాలకు కారణం కాకూడదు

### - ట్రాఫిక్ ప్రమాదాలపై అవగాహన సదస్సులో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్


10లో




## బీసీల అభివృద్ధికి ముందుకు రావాలి

### -ఉత్తరాంధ్ర బీసీ కులాల ఆత్మీయ కలయికలో వక్తలు

**విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త**



విశాఖ, ఉత్తరాంధ్రలో బీసీ కులాలదే ఆధిపత్యం అయినప్పటికీ ఆర్థికంగా, సామాజికంగా ఇప్పటికీ అభివృద్ధి చెందడం లేదని విశాఖ అభివృద్ధిలో స్థానిక బీసీలకు భాగస్వామ్యం లేకుండా పోయిందని ఉత్తరాంధ్ర రక్షణ వేదిక అధ్యక్షుడు ఎస్ఎస్ శివశంకర్ అన్నారు. విశాఖ నగరంతో పాటు ఇక్కడి బీసీల అభివృద్ధికి అన్ని కులాల కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు ఉత్తరాంధ్రా బీసీ కులాల ఆత్మీయ కలయిక నగరంలోని ఒక హోటల్ శనివారం సాయంత్రం జరిగింది. రాష్ట్రప్రభుత్వం చేపట్టనున్న కులగణన అంశంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రిజర్వేషన్ల పరంగా న్యాయం కులాల స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ బీసీ కులాల ప్రతినిధులు మాట్లాడుతూ స్థానిక బీసీ కులాలకు జరుగుతున్న అన్యాయంపై ఆవేదన వ్యక్తంచేశారు. ఉత్తరాంధ్రా ప్రాంత బీసీ కులాలలో అత్యధిక కులాల ఈ ప్రాంతంలో మాత్రమే వున్నాయని రాష్ట్రంలో మిగతా ప్రాంతాలలో లేకపోవడంతో వివక్ష - మిగతా 8 లో

## ఉత్తర వైసిపి కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం

విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్ , పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, కె అనిల్ కుమార్‌రాజు సాడి పద్మారెడ్డి, ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, వార్డు అధ్యక్షులు నీలిరవి, పైడిరమణ, కె పి రత్నాకర్, మండల ఇంచార్జులు కృష్ణారావు, మాస్టర్ బులుసు జగదదీష్, వసంతల అప్పారావు, సీనియర్ నాయకులు, కిరణ్, రాజు ఎం. లక్ష్మీప్రసాద్ లంకా భాస్కర్, సింద్దార్ధ గుడ్ల భాస్కర్ రెడ్డి హరిపట్నాయక్ యడ్ల శ్రీనివాసరెడ్డి, నాగరాజు, శంకర్, సిహెచ్ శ్రీను చైతన్య శ్రావణ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్లు అతికిస్తే కఠిన చర్యలు

7వ పేజీ తరువాయి..

విశాఖ నగరానికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణీయమైన నగరంగా ఖ్యాతిని పొందు తున్నామన్నారు. విశాఖ నగరానికి ఎంతో మంది పర్యాటకులు సందర్శకులు నగరానికి వస్తూ ఉంటారని వారందరికి ఆహ్లాదం కల్పించే బాధ్యత నగర వాసులందరిపై ఉందన్నారు. విశాఖ నగరాన్ని నిత్యం పరిశుభ్రతతో తీర్చిదిద్దడానికి జివిఎంసీ యంత్రాంగం నిత్యం శ్రమించిడమే కాకుండా జివిఎంసీకి ఆర్థికపరంగా అధిక వ్యయం అవుతుందన్నారు. కావున నగర ప్రజలు వాణిజ్య సంస్థలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.కావున వాణిజ్య సంస్థలు ప్రింటింగ్ వ్యాపారస్తులు సినిమా డిస్ట్రిబ్యూటర్లు మత దైవ సంబందపరమైన ట్రస్ట్ సంస్థలు విందు వినోద వేడుకల ఆర్గనైజేషన్లు తదితర సంబందించిన సంస్థలు కార్యాలయంలో రైతు బజార్‌లో బహిరంగ ప్రదేశాల్లో బస్సు స్టాప్‌లలో పార్క్‌లలో ఆట స్థలాలల్లో క్రీడ ప్రాంగణాలలో బీచ్ లలో గోడలపై శిలావిగ్రమాలపై రంగులు బొమ్మలపై ఖాళీ స్థలాలలో ఎవరైనా ఎంటువంటి పోస్టర్లనైనా అతికించినట్లయితే ప్రకటనల కొరకు పెయింటింగ్ లను వేసినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసికుంటామని జరిమానాలు కూడా విధించిబడతాయని కమీషనర్ తెలిపారు ఈ విషయమై జివిఎంసీ తనిఖీ బృందాలు నిత్యం పర్యవేక్షిస్తుయిని కమిషనర్ తెలుపుతూ నగర అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రకటన ద్వారా కోరారు.

## బీసీల అభివృద్ధికి ముందుకు రావాలి

7వ పేజీ తరువాయి..

జరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న బీసీ కులాలలో ఇతర ప్రాంత వాసులు పెత్తనం చెలాయిస్తూ రాజకీయ పదవులు పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈప్రాంత మూల వాసులుగా అందరం కలిసి ఐక్యత తో కార్యచరణ చేపట్టాలని తీర్మాణించారు. బీసీలందరూ ఐక్యంగా పోరాడి తమ హక్కులను జాతి సంపదను కాపాడుకోవాలని అభిప్రాయపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో వెనుకబడిన కులాలు జనాబా 89శాతం మేర ఉన్నాయన్నారు. ఇటీవల ప్రభుత్వ నిర్వహిస్తున్న కులగణన కార్యక్రమ ముఖ్యఉద్దేశం ఎలా ఉన్నప్పటికీ బీసీ కులాల అభివృద్ధి అంశంపై చర్చించకోవాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఉత్తరాంధ్రలోని ఎక్కువ శాతం బీసీల ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం చాలా వెనకబడే ఉన్నాయన్నారు ఆయా కుల సంఘాల ముఖ్య నేతలు వారి అభివృద్ధికోసం కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. ఒకే కులంలో అనేక జాతులు ఉన్నాయని వారంతా కలిసి కట్టుగా ముందుకొచ్చినప్పుడు మరింత బలంగా సమస్యలను పరిష్కరించుకునేందుకు అవగాహన ఉంటుందన్నారు. కొప్పుల వెలమ, తూర్పు కాపు, యావ, గవర, రెడ్డిక, కాళింగ, వద్మశాలి, శెట్టిబలిజ, శ్రీశయన, మత్స్య కార, శిష్టకరణం నాగవంశం, పెరికి, తెలికుల, రజక, విశ్వబ్రహ్మణ, నాయి బ్రాహ్మణ, కళింగ కోమటి, వడ్డేర,దేవంగ చాత్తద, శ్రీ వైష్ణవ తదితర బీసీల కులాల సంఘం నేతలు మాట్లాడారు. బీసీ సంఘ నాయకులు దేవగుప్త రమేష్, పిన్నింటి ఆదిమూర్తి యాదవ్, వాసుపల్లి జానికి రామ్ బోర కుమార్‌రెడ్డి, ఎం ఆనందరావు, బోదిల పాటి ఉమమహేశ్వరరావు, పెదిరెడ్డి రాజశేఖర్, కట్టా మల్లేశ్వరరావు, డాక్టర్ బిపిఎస్ కళ్యాణి, డి రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అప్పన్న చందన దీక్షలు ప్రారంభం

సింహాచలం, నవంబరు 26, ప్రభాతవార్త

శ్రీవరహాలక్ష్మీనృసింహస్వామివారి దేవాలయంలో నృసింహ దీక్షలు ఆదివారం సంప్రదాయంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రం నలుమూలలు నుండి వందలాదిగా తరలువచ్చిన భక్తులు చందన దీక్షలను స్వీకరించారు. అప్పన్న ఆలయ వైదిక పెద్దలు తులసి మాలలను భక్తులు మేడలో వేసి దీఓలకు శ్రీకారం చుట్టారు. ముందుగా తులసి మాలలు ,దీక్ష వస్త్రాలు మాలవిరాట్ సన్నిధిలో ఉంచి పూజలు చేశారు. వైదికలు ,అధికారలు భక్తులు వెంటరాగా ,బేడా ప్రదక్షిణ పూర్వకంగా ప్రత్యేక వేదిక పైకి తీసుకువచ్చారు. వేదిక పై ఏర్పాటు చేసిన స్వామివారి నమూనా విగ్రహం వద్ద సంప్రదాయ పూజలు చేశారు. ఉప ప్రధ్యానార్చకులు సీతారామచార్యులు సింహాచలేశుని భక్తులతో పారాయణ చేయించారు. ఉగ్రం ,వీరం మహావిష్ణుం జ్వలంతంసర్వతో ముఖం ,నృసింహ భీషణం భద్రం మృత్యోర్మృత్యుమ్ నామా మాహ్యమ్‌అంటూ ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు స్తోత్రం చేయగా భక్తులంతా నరసింహ మంత్ర జపం చేశారు. వైదికులు ఒక్కొక్కరికి మాలధారణ చేశారు. దీక్షల పరమార్ధాన్ని స్థానాచార్యులు డాక్టర్ టి.పి.రాజగోపాల్ వివరించారు. దీక్షలు తీసుకున్న భక్తులకు స్వామివారి ప్రతిమ ,వస్త్రాలు అందజేశారు. దీక్షాపరులందరికి స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. 40 రోజుల పాటు మండల దీక్షగా భక్తులకు దేవస్థానం ప్రత్యేకమైన సదుపాయాలు కల్పిస్తుందని అధికారులు వెల్లడించారు. రెండో దశ 32రోజుల దీక్షలు డిసెంబరు 4వ తేదీ ప్రారంభమవుతాయని అధికారులు ప్రకటించారు. జనవరి 6వ తేదీన దీక్షల విరమణ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. ఈ రోజు స్వాతినక్షత్రం పర్వదినం కూడా కావడంతో నృసింహ హోమం ఆర్జిత సేవగా నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ.ఎస్. శ్రీనివాసమూర్తి ,దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత,ధర్మకర్తలమండలి సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరూ గౌరవించాలి

అనకాపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త

రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని పోలీసు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనికి అదనపు ఎస్పీ పి. సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై భారతరత్న డా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటికీ భారత రాజ్యాంగ దేశ సార్వభౌమాధికారం సర్వసత్తాక, స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుతుందన్నారు. లౌకికవాదమే పునాదిగా రాజ్యాంగాన్ని డా. బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించారన్నారు. భిన్న సంస్కృతులు కలిగిన వ్యక్తులు మతాలను ఒక తాటిపైన నడిపించిన ఘనత భారత రాజ్యాంగానిదేనన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను అనుభవిస్తునే బాధ్యతలను కూడా నెరవేర్చాల్సిన అవసరం ప్రతీ ఒక్కరు పై ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరూ గౌరవిస్తామని ప్రతీ విధానాన్ని శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకుంటామని జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు పోలీసు అధికారులు, సిబ్బందితో అదనపు ఎస్పీ రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఎస్‌బి ఎస్పై బి. ఆంజిబాబు , ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలను సమర్పించారు.

## ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు

-డాక్టర్ వినికోటి ప్రమీల



అగనంపూడి, నవంబర్ 26, ప్రభాతవార్త

అగనంపూడి పునరావాస కాలని కొండ య్యవలస గ్రామంలో అంబేద్కర్ యువసేన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ముఖ్య అతిథి ఆగనంపూడి ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రమీల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా డా ప్రమీల మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పటిష్టంగా పాలకులు ప్రజలు అమలు పరిచినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని ఆణగారిన అన్ని వర్గాల ప్రజలకు కార్మికులు మహిళలకు హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ప్రజాస్వామ్య వ్యవస్థలో హక్కులే పునాదులు అని అన్నారు. గౌరవ అతిథి రాష్ట్ర బహుజన సమాజ్ వాది పార్టీ పి శివప్రసాద్ రావు మాట్లాడుతూ రాజ్యాంగం అమలు అయ్యి 75సంవత్సరాలు అయినప్పటికి అందులో పొందుపరచిన అంశాలు అమలు పరచటంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. ఏపిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం అని అన్నారు. కొండయ్య వలస అంబేద్కర్ యువసేన ప్రతినిధి ముప్పల రవి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ డిజిఎం చంద్రశేఖర్ ప్రజా సంఘ నాయకులు మరిసా రామ చంద్రరావు, బలిరెడ్డి శ్రీను, కోలిపాక అప్పారావు కోసపల్లి శ్రీనివాసరావు గుడె సుశీల గజేంద్ర విందుల నారాయణరావు కడిమి హనుమంతరావు అంగులూరి ఈశ్వరరావు, దొడ్డి దేముడు, వంకర రాము, దానబోయిన అప్పలనాయుడు అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు కె రాజు పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ తరువాత వచ్చే ఇబ్బందులు పై విశాఖ హోమియో వైద్యుల చర్చలు



విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమిపతిక్ ఫిజిషియన్స్ విశాఖ శాఖ నందలి వైద్యులు నగరంలో సిరిపురం నందున్న బాయ్ హాల్ లో ఆదివారం కోవిడ్ తదుపరి ఇబ్బందులు కు వ్యాధులకు శాస్త్రీయ హోమియో చికిత్స పై క్షుణంగా చర్చలు జరిపారు. రానున్న కాలంలో ఈ వ్యాధులలో ముఖ్యంగా బ్రాంకైటిస్ శ్వాస కోశ, బ్లాక్ ఫంగస్, న్యుమోనియో , గుండె, జబ్బులు మధుమేహం, మానసిక వ్యాధులు మూత్ర పిండాలు, సమస్యలు మొదలగు వ్యాధులు మరింత పెరుగుతున్నాయని వాటికి నైపుణ్యమైన హోమియో వైద్యం విశాఖ జిల్లా హోమియో వైద్యులు అందించడగలరని సంస్థ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ జి రాజేంద్రప్రసాద్ తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన విశాఖ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పి. రాఘవేంద్రరావు, మాట్లాడుతూ పోస్ట్ కోవిడ్ వలన ప్రజలలో అవగాహన తీసుకురావా లనివీటన్నిటికీ హోమియో లో దివ్యమైన చికిత్సలు ఉన్నాయన్నారు. అనంతరం నిరంతర వైద్య విద్యా కార్యాక్రమాల కన్వీనర్ డాక్టర్ వి హేమలత నిర్వహణలో జరిగిన హోమియో వర్క్‌షాప్ నందు సీనియర్ హోమియో వైద్యులు డాక్టర్ బి యస్ వెంకటేశ్వరరావు, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ ఆనంద రావు, డాక్టర్ రాధికా లు పోస్ట్ కోవిడ్ వ్యాధులకు వైవిధ్యమైన చికిత్సా విధానాలను బోధిం చారని ఉపాధ్యక్షులు డాక్టర శివకాంతి, ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి క్రిందటి నెలలో దివికేగిన డాక్టర్ చక్రవర్తి, కి నివాళులు అర్పించారు. ఒక మెమోరియల్ క్విజ్ ని డాక్టర్ పి. దుర్గాదేవి నిర్వహించడం జరిగింది.

## నిరుద్యోగులకు రామ్‌కీ ఫౌండేషన్ సేవలు అజరామరం

-ఎస్సీపిసిఆర్ సభ్యుడు సీతారాం



జగదాంబ,నవంబర్ 26, ప్రభాతవార్త

నిరుద్యోగులకు రామ్‌కీ ఫౌండేషన్ సేవలు అజరామరమని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎపిఎస్సీపిసిఆర్) సభ్యులు గొండుసీతారాం అన్నారు. ఇటీవల దేశవ్యాప్తంగాస్టాఫ్ సెలక్షన కమిషన్ వివిధ సాయుధ దళాల్లో జిడిసిఆర్‌పిఎఫ్ తదితర విభాగాల్లో 80 వేలుపైచిలుకు కానిస్టేబుల్ పోస్టుల బర్తీకి ముందస్తు ఉచిత శిక్షనా తరగతులు నిర్వమించేందుకు రామ్‌కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక పరీక్ష ఆదివారం చైతన్యనగర్‌లోని ప్రైవేటు పాఠశాలలో నిర్వహించారు.ఈ ప్రవేశపరీక్ష పేపర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణకమిషన్ సభ్యులు డా.గొండుసీతారాం, రామ్‌కీ ఫౌండేషన్ విశాఖ శాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్ గిరిధర్ భక్షి, రీజినల్ హెడ్ కె.శ్రీకాంత్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి సీతారామ్ మాట్లాడుతూ రామ్‌కీ ఫౌండేషన్, పరవస్తు ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ వ్ర్యంలో రాష్ట్రంలో 600 మంది నిరుద్యోగులను ఎంపికచేసి హైదరాబాద్, గుంటూరులోని రామ్‌కీ ఫౌండేషన్ నైపుణ్య శిక్షణా కేంద్రాల్లో శిక్షణా తరగతులు నిర్వహించేందుకు చర్యలు చేపడుతుండం హర్షణీయమన్నారు. ఈ శిక్షణాతరగతులు నిరుద్యోగులకు రామబాణం వంటిదన్నారు. రామ్‌కీ ఫౌండేషన్ డిజిఎం గిరిధర్ భక్షి మాట్లాడుతూ తమ సంస్థ నిరుద్యోగులకు చేయూత అందించివారిని దేశానికి చక్కని నిర్ధేశకులుగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం అన్నారు.ఫౌండేషన్‌రీజినల్ హెడ్ కె.శ్రీకాంత్ మాట్లాడుతూ ఆదివానం నిర్వమించిన ప్రవేశపరీక్ష ఫలితాలు 28న వెల్లడించనున్నారన్నారు. ఉచిత శిక్షణలో పాల్గొనే వారికి ఉచిత వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ అందచేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## 100వసారి అయ్యప్ప దర్శనానికి వెళ్తున్న బండారుగణపతి స్వామికి సన్మానం



జగదాంబ,నవంబర్ 26,ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద సీనియర్ సభ్యులు బండారుగణపతి స్వామి 99సార్లు శబరిమల దర్శనంచేసుకుని, 100వసారి దర్శనానికి వెళు తున్న సందర్భంను పురస్కరించుకుని స్వామివివేకానంద స్వచ్ఛంద సంస్థ గజపతిస్వామికి ఘన సత్కారకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, గౌరవాధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ లీడర్ దినపత్రిక అధినేత వివిరమణమూర్తి చల్మాజీ ఇన్‌ఫ్రా అధ్యక్షులు మట్టపల్లిహనుమతరావు పాల్గొని గజపతిగురుస్వామిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ 9 సార్లుఅయ్యప్పస్వామిని దర్శించుకుని ఎంతోమంది శిష్యులకు మాలధారణ చేసి అయ్యప్పసేవలో తరిస్తున్న గజపతిస్వామికి సన్మానంచేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో మట్టపల్లి హనుమంతరావు,ఎస్‌కెఎంఎల్ దేవస్థానం చైర్మన్ కొల్లిసింహాచలం, బనగానపల్లి మాధవరెడ్డి, ఫణిస్వామి, సంస్థ అధ్యక్షులుసూరాడ అప్పారావు 3 జిల్లాల నుంచి అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం ఉచిత వైద్య శిబిరం



జగదాంబ, నవంబర్ 26, ప్రభాతవార్త

ఆర్యవైశ్య యువజన సంఘం, లయ న్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివా రం స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద గల వాసవి భవన్‌లో ఉచిత వైద్య శిబి రాన్ని నిర్వహించినట్టు సంఘం అధ్య క్ష, కార్యద ర్శులు నలూరి నూకరాజు, పూసర్ల సురేష్‌కుమార్‌లు తెలిపారు.ఈ సందర్భం గా నల్లూరి నూకరాజు మాట్లాడుతూ భారతదేశంలోచక్కెర వ్యాధి విస్త్రతంగా వ్యాపించిందని చిన్న వయ స్సులోనే ఈ వ్యాధి బారినపడటానికి అస్తవ్యసబీ జీవన విధానమే ముఖ్యకారణమన్నారు. నిపు ణుల సూచనలతో మంచి జీవన విధానం, ఆహారపు అలవాట్లు, తగినంత వ్యాయామం లేదా నడక అలవాటు చేసుకుంటే చక్కెర వ్యాధిని అదుపులో పెట్టవచ్చున్నారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో వన్‌టౌన్ , కోటవీధి, లక్ష్మిటాకీస్, అంబుసరంగువీధి, పాతపోస్టాఫీసు పరిసర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## ఐటిడిఎ ఆధ్వర్యంలో సివిల్స్ శిక్షణ కోసం స్క్రీనింగ్ పరీక్ష పూర్తి

ఏర్పాట్లను పరిశీలించిన పివో



చింతూరు నవంబర్ 26 ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఎ ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తి చేసిన గిరిజన నిరుద్యోగ యువతి, యువ కులకు సివిల్స్,గ్రూప్-1.గ్రూప్-2 పరీక్షల ను శిక్షణా తరగతులకు శ్రీకారం చుడుతు న్నారు. అందులో భాగంగా డిగ్రీ పూర్తి చేసి పై పరీక్షలకు సిద్ధం కావాలని భావిస్తున్న అభ్యర్ధులు చింతూరు ఐటిడిఎలో ధరఖాస్తు చేసుకుంటె స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి అభ్యర్దులను ఎంపిక చేసి శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. అందుకోసం అభ్యర్దుల నుంచి దరఖాస్తులు కోరగా ఆదివారం నిర్వహించిన స్క్రీంగ్ పరీక్షకోసం 153 మంది దరఖాస్తు చేసుకోగా 145 మంది పరీక్షకు హాజరైనారు.చింతూరు ఎపిటిడబ్ల్యుఆర్‌యస్‌లో నిర్వహించి ఈ పరీక్షల ఏర్పాట్లను చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య పర్యావేక్షించారు. ఈ పరీక్షలో ఎంపికైన వారి వివరాలను ఐటిడిఎ నోటిసు బోర్డులో ఈనెల 28న అందుబాటులో ఉంచుతారు.తదుపరి ఎంపికైన వారికి శిక్షణా తరగతులు నిర్వహిస్తారు.ఈ కార్య క్రమములో ఐటిడిఎ పివోతో పాటు ఎటిడబ్ల్యువో,ఎవో ఐటిడిఎ,ప్రిన్సిపాల్ ఎపిఆర్‌యస్, పాల్గొన్నారు.

## మహిళా ఇన్‌చార్జి విసి ప్రొఫెసర్‌సమత అవమానాన్ని ప్రశ్నించిన జనసేన బోడపాటి శివదత్



నక్కపల్లి, /జగదాంబ, నవంబర్ 26, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ఆధ్వర్యం లో ఆంధ్రా యూనివర్శిటీలో రాజ్యాంగ దినోత్స వం సంద ర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకంచేసి, కొత్తగా నియమితులైన ఇంచార్జి వైస్‌చాన్స లర్ కె.సమతకు జరిగిన అవమానాన్ని ప్రశ్నించి విద్యార్ధులతోపాటు ఏ స్థాయిఉద్యమానికికైనా సిద్ధం అని హెచ్చరిక జారీ చేసారు.న ఆంధ్రా యూనివర్సిటీలో దళిత మహిళ ఇంచార్జి విసి ప్రొఫెసర్ కె.సమతకుజరిగిన అవమానాన్ని జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విసికి కేటాయించిన రూం, కార్‌ని ఎందుకు దకూడదని సందేశాన్ని పంపించారు. మాజీ విసి ప్రసాద్ రెడ్డి హయాంలో జగన్‌రెడ్డి అండతో జరిగిన అవకతవకలు పై న్యాయవిచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 98 ఏళ్ళ ఆంధ్రా యూనివర్శిటి చరిత్రలోవిసిగా మహిళను నియమించలేదని, కె.సతమతనిఫుల్‌టైమ్ విసిగా నియమించాలని డిమాండ్ చేస్తున్నామని, జగన్‌రెడ్డికి దళితులపట్ల ఈ విక్ష ఎందుకు, మహిళలు అంటే ఎందుకు అంత చిన్నచూపు అని జనసేన పారీట రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బోగిల శ్రీనివాస్‌పట్నాయక్,, ములకల వంశీ, అబ్దుల్‌ఖాదర్ జిలాని, సాయి, ఎర్రయ్య, మహేష, యోగి, దుర్గాప్రసాద్, గురుమూర్తి, సూర్యప్రకాష్, సుంకరసాయి తదితరులు పాల్గొన్నారు.

## జూ పార్కులో జూనియర్ దళపతి జన్మదిన వేడుక





ఆరిలోవ, నవంబర్ 26, ప్రభాతవార్త

ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాలలో ఆదివారం జూనియర్ దళ పతి అనే పిలువబడే నీటి ఏనుగుకు 6వ జన్మ దిన వేడుకను ఘనంగా నిర్వ హించారు. 2017లో విశాఖ జూలో జన్మించిన దళపతి జూ కు వచ్చే సందర్శకులు, పిల్లలకు సరి కొత్త అనుభూతిని ఇస్తూ అల రిస్తోంది. పుట్టిన రోజు సందర్భంగా దళపతికి ఎంతో ఇష్టమైన పుచ్చకాయ, అరటి పండ్లు, క్యారెట్ మరియు ఇతర కూరగాయలు మరియు పండ్లతో రూపొందించిన ప్రత్యేక కేక్‌ను ఆహారంగా అందించారు. అనంతనం క్యూరేటర్ నందనీ సలారియా కేక్ కట్ చేసి చిన్నా రులకు, సందర్శికులకు కేక్‌ను పంచిపె ట్టారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్లు గోపి, గోపాలనాయుడు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు భారతి, రాజేశ్వరరావు, జూ ఎడ్యుకేషన్ టీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎల్పీజీ అసోసియేషన్ ఫోరమ్‌లో ఇండియన్‌ఆయిల్

జగదాంబ,నవంబర్ 26, ప్రభాతవార్త

35వ ప్రపంచ ఎల్పీజీ అసోసియేషన్ ఫోరమ్ సమావేశం ఇటీవల జరిగింది.ఈ ఈవెంట్‌లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ (మార్కెటింగ్) వి.సతీష్‌కుమార్ ఎల్పిజి రంగంలో ప్రపంచ నాయకత్వానికి కార్పొరేషన్ తమ నిబద్ధతను చాటుకుంది. 'జస్ట్ ఎనర్జీ' థీమ్‌తో ఇది నిర్వహించారు. 125 పైగా ఎక్కువదేశాల నుంచి 300 కంపెనీలు ఇందులో పాల్గొన్నాయి. ఎల్పీజీ పరిశ్రమలో సానుకూల మార్పును తీసుకురావడానికి ఇండియన్‌ఆయిల్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య వరుసగా రెండు పర్యాయాలు వరల్డ్ ఎల్పిజి అసోసిఏషన్ అధ్యక్షుడిగా ప్రతిష్టాత్మకమైన పదవిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.సతీష్‌కుమార్ ఎల్పీజి పరిశ్రమలు సంబంధించిన కీలకమైన విషయాలపై అమూల్యమైన అంతర్దృష్టులను పంచుకున్నారు. గ్లోబల్ ఎనర్జీ సిఇఒలు, ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్‌తోపాటు ఎల్పీజీ స్వచ్ఛమైన, పర్యావరణ అనుకూల ఇంధన ఎంపికగా చెప్పారు. కుమార్ కార్బన్ ఎల్పీజీ పాత్రను హైలైట్ చేసారు. దేశ ప్రధాని నరేంద్రమోడి ఊహించిన విధంగా ప్రతి ఇంటికి వంటగ్యాస్ అందించాలనే లక్ష్యంతో భారతప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన విజయంపై వి.సతీష్‌కుమార్ దృష్టిని ఆకర్షించారు. ఇండియన్ ఆయిల్ చురుగ్గా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ రెన్యూవబుల్స్‌పై అంతర్దృష్టులను అందించారు.

## అల్లూరిజిల్లాలో స్వచ్ఛంద సేవలకు భార్యభర్తల ఇద్దరికీ డాక్టరేట్‌లు



రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త

గిరిజన ప్రాంత గిరిజన ప్రజలకు వైద్య, స్వచ్ఛంద సేవలు తో బాటు యేసుక్రీస్తు దైవసేవలను గుర్తించి క్రిష్టియన్ యూనివర్సిటీ అసోసియేషన్ డాక్టరేట్‌ల ను ఇచ్చి సత్కరించింది. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామానికి చెందిన రమణ క్లినిక్ ప్రవేటు వైద్యులు డా.బొల్లం వెంకటరమణ, భార్య బొల్లం నాగల క్ష్మిలు డాక్టరేట్లను పొందారు. 25 తేదీ శనివారం తెలం గాణా రాష్ట్రం సికింద్రాబాద్ సెయింట్ మేరీ కాలేజీ ప్రక్కన ఏమ్‌శ్రీ బిల్డింగులో జరిగిన కార్యక్ర మంలో హోలీ స్పిరిట్ క్రిస్టియన్ అసోసియే షన్ అధినేత డా. బిషప్ ఆనంద్‌కుమార్ చేతులుమీదుగా బార్యభర్తలు ఇద్ధరూ డాక్టరేట్ లను అందుకోవడం జరిగింది. గిరి జన ప్రజలకు వైద్యసేవలు, స్వచ్ఛంద సేవలకు ఈడాక్టరేట్ తనకు వచ్చిందని డా.బొల్లం వెంకట రమణ వివరించారు. తన బార్య నాగలక్ష్మి క్రిస్టియన్ దేవుని సేవలకు డాక్టరేట్‌ను ఇచ్చినట్లు వెంకటరమణ వెల్లడించారు.

## ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాలు జరిగే గ్రామాలు ఇవే

- డిఇఓ యం.శ్రీనివాస్

రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో ప్యామిలీ డాక్టరు కార్యక్రమాలు జరిగే గ్రామాలను యం. శ్రీనివాస్ తెలియజేస్తున్నారు. 28 తేదీ మంగళవారం చెరుకుం పాలెం, 29 తేదీ తాళ్ళపాలెం, 30 తేదీ తాళ్ళపాలెంలో జరిగే ప్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు.

## బారత్ గ్యాస్ లబ్ధిదారులు ఇకెవైసి చేయించుకోవాలి

-గ్యాస్ మేనేజర్ చంద్రశేఖర్

రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో జిసిసి బారత్ గ్యాస్‌ను వినియోగిస్తున్న లబ్ధిదారులు మాగ్యాస్ సిబ్బందిని కలిసి ఇకెవైసిని చేయించుకోవాలన్నారు. మండలంలో సుమారు 1500 మంది ఖాతాలు ఇకెవైసి తప్పనిసరి అన్నారు. ఉజ్వల ఉచిత గ్యాస్ సౌకర్యానికి మండలంలో 432 మంది అర్జీలు చేసుకున్నారని, ఇప్పటికి 168 మంది అర్హూలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్‌కు తమసిబ్బందికి ఇంకా అర్జీలను ఇవ్వవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది బ్రహ్మాజీ, వెంకటేష్, ముంగారి శ్రీనివాస్, సిబ్బంది అప్పారావు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్‌కు 892 అర్జీలు : ఏపియం ఆదినారాయణ

రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలపరిధిలో ఉజ్వల ఉచిత గ్యాస్ పథకానికి 892 మంది అర్జీలు చేసుకున్నట్లు ఏపియం ఆదినారాయణ తెలిపారు. గంగవరం మండలం నెల్లిపూడి గ్రామంలో గల ఇండియన్ గ్యాస్ సిబ్బంది రాజు, ప్రదీప్‌లు అర్జీలను తీసుకుంటున్నామని ఆదినారాయణ అన్నారు. ఈకార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, నానిబాబు, సూర్యనారాయణ, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు..

## రాజవొమ్మంగి సిఐగా స్వామినాయుడు



రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎ.స్వామినాయుడు విధుల్లో చేరనున్నారు. ఎన్నికల నేపద్యంలో రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ కొయ్యూరు వెళ్తుండగా, రాజవొమ్మంగికి కొయ్యూరు సిఐ వస్తున్నారని సమాచారం. ఎన్నికలు అయిన తదుపరి ఎవరి స్థానంలో వారే చేరి విధులను నిర్వహించడం జరుగుతుందని సమాచారం.

## రూ. 2 వేల 500 విలువగల క్రికెట్ బ్యాట్‌లు అందజేత



నక్కపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త

ధర్మవరం అగ్రహారంలో క్రికెట్ క్రీడాకారులకు ఆదివారం అచ్చుత్ ఫౌండేషన్ తరపున ప్రస్తుతం పండు గల సందర్భంగా వివిధ గ్రామాల్లో జరుగుతున్న టోర్నమెంటులకు అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం - ఆంధ్రా టోర్నీలో ఉపయోగకరంగా ఉండే విధంగా రూ.2వేల 500 విలువ గల క్రికెట్ బ్యాట్‌లు అందచేసారు.

## పది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ



అగనంపూడి, నవంబర్ 26, ప్రభాతవార్త

పరవాడ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఆదివారం ఉదయం రియా ఫౌండేషన్ పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఎంపీపీ పైల వెంకటపద్మ లక్ష్మీశ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రియా ఫౌండేషన్ పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సమకూర్చిన 400 ఖరీదు చేసే ఆల్ ఇన్ వన్ 10వ తరగతి స్టడీ మెటీరియల్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. 18మంది తెలుగు మీడియం బాలికలకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఎంపీపీ అందజేశారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ సృష్టికర్త డాక్టర బి ఆర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో విజయం సాధించాలని కోరారు. పేద విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేసిన రియా ఫౌండేషన్ పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించారు. మాజీ చైర్మన్ చల్లా కనకారావు, ఉపసర్పంచ్ బండారు రామారావు పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు వర్రి హరి వసతి గృహ సంక్షేమ అధికారిని పి సుజాత, రియా ఫౌండేషన్ చైర్మన్ ఎండి రాజు పరవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సిహెచ్ లోకేష్ పైల శ్రీను, వరహాల రావు, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి వైద్యఖర్చులకై 'మేమున్నాం'టీం..!

### రూ.5వేలు ఆర్థికసాయమందించిన అనిశెట్టిచిరంజీవి



కొయ్యూరు, నవంబర్26, ప్రభాతవార్త

రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం విశాఖపట్నం ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాల విద్యార్థి పోటు కూరి సాయిసంతోష్ వైద్యఖర్చుల నిమి త్తం 'మేమున్నాం' అంటూ దాత అనిశెట్టి చిరంజీవి ముందుకొచ్చారు. తనవంతుగా రూ.5వేలను కోవిడ్19 'మేమున్నాం' టీం సభ్యుడు బాబూరావు మాస్టారుకు అందించారు. ఈ టీం ద్వారా అనిశెట్టిచిరంజీవి, బాబూరావు మాస్టారు తదితర సభ్యులు విద్యార్థి వైద్యఖర్చులకై దాతలనుండి విరాళాలు కోరుతున్నారు. ఇప్పటికే ఈ టీంకు బాబూరావుమాస్టారు అకౌంట్కు రూ.35వేలు దాతలనుండి విరాళాలు అందినట్టు టీంసభ్యుడు అనిశెట్టిచిరంజీవి తెలిపారు. కాగా రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న విద్యార్థి పోటుకూరి సాయిసంతోష్ వైద్య ఖర్చుల నిమిత్తం ప్రస్తుతం రోజుకు రూ.50వేల వరకు ఖర్చుఅవుతుందని తెలిపారు. విద్యార్థివైద్యఖర్చుల నిమిత్తం ఆర్థికసాయమం దించనున్న దాతలు కోవిడ్19 మేమున్నాం'టీం సభ్యుడు బాబూరావు మాస్టారు ఫోన్నెంబరు: 9492329466 నెంబర్ను సంప్రదించాలని టీంప్రతినిధి అనిశెట్టిచిరంజీవి కోరుతున్నారు.

## రాజ్యాంగదినోత్సవం దేశప్రజల ఉత్సవం

### విద్యార్థులకు స్టేషనరీసామాగ్రి అందించిన 'దుమంతి'

కొయ్యూరు, నవంబర్26, ప్రభాతవార్త



రాజ్యాంగ దినోత్సవం భారతదేశ ప్రజలందరికీ ఉత్సవంలాంటిదని రెవెన్యూఅధికారి, సంఘసేవకుడు దుమంతిసత్యనారాయణ అభివర్ణిం చారు. రాజ్యాంగదినోత్సవం సంద ర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమపాఠశాలలో రాజ్యాం గ దినోత్సవం నిర్వహిం చారు. ఈ సంద్భంగా దుమంతి సత్యనారాయణ పదోతరగతి విద్యార్థులకు అంబేద్కర్ జీవితచరిత్ర పుస్తకాలు ప్యా డ్లు, పెన్నులు అందజేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-రాజ్యాంగదినోత్సవం యొక్క ప్రాముఖ్యత, రాజ్యాంగరచనాసంఘ అధ్యక్షుడు అంబేద్కర్ జీవితచరిత్ర, దేశసార్వభౌమత్వంలో రా జ్యాంగం యొక్క పాత్ర తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం గో పాల్, ఉపాధ్యాయురాలు జ్యోతి, దుమంతి రామకృష్ణ, పొగడాల అరవింద్, కాకరకుమార్ పాల్గొన్నారు.

## మత్రిపాలెం డిగ్రీకళాశాలలో రాజ్యాంగదినోత్సవం

కొయ్యూరు, నవంబర్26, ప్రభాతవార్త



ఆదివారం మండలంలోని మత్రిపాలెం మహిళాడి గ్రీకళాశాలలో రాజ్యాంగది నోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ రచనా సంఘ అధ్యక్షుడు అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ షేక్హరూన్ మాట్లాడుతూ-రాజ్యాంగంయొక్క ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. తెలుగు ఉపన్యాసకురాలు వికెటి మహలక్ష్మి మాట్లాడుతూ-స్వాతంత్ర్యదినోత్సవానికి, గణతంత్రదినోత్సవానికి, రాజ్యాంగదినోత్సవానికి మధ్య గల వ్యత్యాసాలను వివరించారు. ఈ సంధర్భంగా విద్యార్థినులు కూడా రాజ్యాంగదినోత్సవం గూర్చి ఉపన్యసించారు. కార్యక్రమంలో గణిత ఉపన్యాసకురాలు మంగమ్మ, ఫిజిక్స్ ఉపన్యాసకులు రాజుబాబు, జంతుశాస్త్ర ఉపన్యాసకులు కృష్ణ, తదితర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బూదరాళ్లలో 'సమరసత' నగరసంకీర్తన

కొయ్యూరు, నవంబర్26, ప్రభాతవార్త



సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మం డలంలోని మారు మూల బూదరాళ్ల పంచా యి తీలోని పలుగ్రా మాల్లో ప్రత్యేకపూజ, నగరసం కీర్తన, భజన, తత్సంగం కార్యక్రమాలను ఆధ్యా త్మికంగా నిర్వహించారు. హిందూత్వాన్ని, దైవత్వాన్ని ప్రతీఒక్కరూ అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో సమరసత సేవాఫౌండేషన్ పెద్దలు కె.లింగమూర్తి, బూదరాళ్ల పంచాయితీ ఎస్ఎస్ఎఫ్కన్వీనర్ కంకిపాటిసాయి, నల్లబిల్లి పూజారి అప్పన్న తదితరులు పాల్గొనగా, సుమారు 16మంది పునరాగమనం పేరుతో ఇతర మతాలనుండి హిందూత్వంలో చేరారు. అత్యంత ఆధ్యాత్మికంగా నిర్వహించిన ఈ ప్రత్యేకపూజా కార్యాక్రమాల్లో పలువురు గ్రామస్థులు,పెద్దలు, పిన్నలు పాల్గొని జైశ్రీరామ్ అంటూ నినాదాలుచేసారు.

## బిసి భరోసా..కినపర్తిలో బాబుష్యూరిటీ

కొయ్యూరు, నవంబర్26, ప్రభాతవార్త



మండలంలోని రత్నంపేటలో బిసిభరోసా కార్యక్రమాన్ని నిర్వహించిన మండలటిడిపినేతలు కినపర్తిలో 'బాబు షూరిటి, భవిష్యత్గ్యారంటీ' కార్య క్రమాల ను నిర్వహించారు. రాష్ట్రపార్టీ నాయకులు లోకేష్, కొల్లురవీంద్ర, జంపన వీర శ్రీనివాసరావు ఆదేశాలమేరకు నియోజకవర్గ టిడిపిఇన్ఛార్జి, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి నేతృత్వంలో మండలపార్టీనేతలు తోటదొరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో టిడిపిమేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి చంద్రబాబుతోనే భవిష్యత్ ఉందంటూ ప్రచారం చేసారు. ఈ కార్యక్రమాల్లో రత్నంపేట,కినపర్తి తెలుగుదేశంపార్టీనేతలు లింగేటిశం కర్రావు, కసవరాజు అచ్చియనాయుడు, లోతాసింహాచలం తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లగొండలో కామ్రేడ్ జంపావెంకటరమణ వర్ధంతి



కొయ్యూరు, నవంబర్26, ప్రభాతవార్త

ఆదివారం మండలంలోని నల్లగొండలో సిపిఐనేత కామ్రేడ్ జంపావెంకటరమణ ఆరోవర్ధం తిని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జంపావెంకటరమణ స్మారక స్థూపంవద్ద పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కామ్రేడ్ జంపావెంకట రమణ ప్రజలకు, పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. జిల్లాసిపిఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయన మాట్లాడుతూ-ప్రజలకు సేవచే యాలంటే సిపిఐతోనే సాధ్యమన్నారు. ప్రస్తుత వైసిపిప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలం భిస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఐమండలకార్యదర్శి ఇరువాడదేవుడు, అల్లూరిజిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్షుడు దర్శి సతీష్, జిల్లా వ్యవసాయకార్మికసంఘంనేత వియ్యపునానాజి, చింతపల్లి ఎఎంసిఛైర్మన్ జైతిరాజులమ్మ, సిపిఐనేతలు మాదలసత్యనారాయణ, మొల్లదేవమణి, మొల్లనాగరాజు, మాజీసర్పంచ్ గుమ్మారాంబాబు, పోటుకూరి దారమల్లేసు, ఉల్లి విజయ్కుమార్, సుంద్రుకృష్ణ, స్థానిక సర్పంచ్ జం పారాజకుమారి, టిడిపిమండలకార్యదర్శి తోటదొరబాబు, లోతాసింహాచలం, బిజెపినేతలు అరిమెల రాజు, రీమెలచంద్రరావు,మండలబిజెపిఅధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్రూతలూగించిన సినీ సంగీత విభావరి

జగదాంబ,నవంబర్ 26, ప్రభాతవార్త



ఎంటిఆర్ సినీ సాంగ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రం ఆడిటోరియంలో నిర్వహించిన 8 గంటలపాటు ఆలపించిన 60 వివిధ భాషల్లోని చిత్రాల పాటలు విచ్చేసిన సంగీతాభిమానులను ఉర్రూతలూ గించాయి. సంస్థ అధ్యక్షుడు, ప్రపంచ భాషలన్నింటిలో సినీ గీతాలు ఆలపించిన ప్రముఖ గాయకుడు ఎం.త్రినాధరావు మధుర స్వరం నుండి జాలువారిని పలు సినీగీతాలు ఆకట్టుకు న్నాయి. ఆదివారం మద్యాహ్నం 2 గంటల నుండి ప్రారంభమైన ఈ 8 గంటల సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను అలరించాయి. నగరంలోని పలువురు గాయనీ, గాయకులు పాల్గొని మధుర గీతాలను ఆలపించారు.

## స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నేతృత్వంలో కాన్స్టిట్యూషనల్ రన్



విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త

స్టీల్ప్లాంట్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండ తౌడన్న బై ఏ మల్లయ్య నేతృత్వంలో కాన్స్టిట్యూ షన ల్ రన్ను అసోసియేషన్ ఆఫీస్ నుంచి సెక్టర్ 6 అంబేద్కర్ పార్క్ వరకు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ సిఐటియు అధ్యక్షులు వై.టి.దాస్, అసోసి యేషన్ కార్యదర్శి మోహన్బాబు పుల్లారావు ఫణీంద్ర బాబు, జ్యోతి , ఓబీసీ ప్రెసిడెంట్ బి అప్పా రావు, కామేశ్వరరావు, ఉండవల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగం ప్రభుత్వం విధానం రాజ్యాంగంలో చట్టాలు ఆదేశిక సూత్రాలు రాజ్యాంగపరమైన విధులు విధానాలు పొందుపరచడి వుంటాయి. ప్రతి దేశానికి ప్రభుత్వమనేది సర్వసాధారణం ప్రతి ప్రభుత్వానికి రాజ్యాంగం అనునది అతి ముఖ్యమైంది. రాజ్యాంగం దినోత్సవం అంటే ఏంటీ? 1949నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించలేదు ఆ ఆనవాయితీ 2015లో మొదలైంది. 2015నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అసలు నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం ఎందుకు జరుపుకొంటారన్న అనుమానాలు సందేహాలు చాలా మందిలో ఉన్నాయి. ఎందుకో తెలుసుకోవాలంటే ఓసారి చరిత్రలోకి వెళ్లాలి. రాజ్యాంగంలో అవతారిక ప్రముఖమైనది రాజ్యాంగ నిర్మాణం ద్వారా భారతీయులు తమకు తాము అందివ్వదలచిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం పట్ల తమ నిబద్ధతను దీక్షనూ ప్రకటించుకున్నారు. భారతరాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం దీనికి కారణం దేశంలో అనేక మతాలు తెగలు ఆదివాసీలు దళితులు అణగారిని పీడనకు గురైన వర్గాలు తదితరులున్నారు. వీరి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యంగ రచన ఒక సవాల్లాంటిదే ఈనేపథ్యంలో భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో రాజ్యంగం సభ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సారిధిగా డ్రాఫింగ్ కమిటీని ఏర్పాటైంది.

## రాజవొమ్మంగిలో ఏడు అడుగుల కాంస్యం విగ్రహం

రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏడు అడుగుల అల్లూరి సీతారామరాజు కాంస్యం విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. హైద్రాబాద్ వాస్తవ్యులు, అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ముదునూరి సూర్యనారాయణరాజు ఈవిగ్రహాన్ని విజయవాడలో రూ.8లక్షలు వెచ్చించి తయారు చేయించారు. డిసెంబరు 16, 17 తేదీల్లో అల్లూరి సీతారా మరాజు ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు సందర్భంగా ఈవిగ్రహాన్ని ప్రారంబించడం జరుగుతుందన్నారు. స్వర్ణోత్సవ వేడుకలకు ఏర్పాటయిన కమిటీ అద్యక్షులు, పూర్వ విద్యార్థి దంతులూరి శివరామచంద్రరాజు, ఉపాద్యక్షులు చీడిపల్లి అప్పారావులు కాంస్యం విగ్రహానికి పూజలను చేసారు. స్వర్ణోత్సవ వేడుకల నిర్వహణకు సహకరిస్తున్న పెద్దలు, పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వేడుకల విజయవంతానికి అందరూ సహకరించాలని శివరామచంద్రరాజు, అప్పారావు కోరుచున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జీవన్శ్రీనివాస్, కృష్ణవర్మ మాస్టారు,సూరిబాబు మా స్టారు, చింతలపూడి వీరబాబు, ముప్పన కేశవ్, లక్ష్మణ్(మెడికల్ షాపు), బి.వి.ఎస్.ఎన్.గుప్త, పాపాని బద్రి, చిన్నారావు, సిగిరెడ్ల నాగు, పల్లా శివశంకర్, బషీరా బేబి, నీలవేణి, సత్తార్, గపూర్, పట్నాల ప్రసాద్, బాస్కర్, కృష్ణ పాల్గొన్నారు.

## మనువాదులు రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారు

### ప్రముఖ కవి,రచయిత గొడిశాల జయరాజ్

జగదాంబ,నవంబర్ 26, ప్రభాతవార్త



రాజ్యాంగ బద్ధంగా మనం నడుస్తుం టే మనువాదులకు ఇష్టం లేదని, మనువాదులు రాజ్యాంగ హక్కు లను కాలరాస్తున్నారని ప్రముక కవి, రచయిత గొడిశాల జయరాజ్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కుని భారత రాజ్యాంగం, సమన్యా యంఅనే అంశంపై రామాటాకీస్ సమీపంలో గల అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ (ఎఎంఎస్) నిర్వహించిన సదస్సులో గొడిశాల జయరాజ్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా మనం నడుస్తుంటే మనువాదులకుకళ్ళు కుట్టాయని, మన హక్కులను కాలరాసేప్రయత్నంచేస్తున్నారన్నారు. రాజ్యాంగ హక్కులను సాధించుకోవాలంటే ఐకమత్యం, మనలో చైతన్యం అవసరం అన్నారు. రాజ్యాంగానికి కట్టుబడి జీవిస్తామనిప్రమాణం చేయాలన్నారు. అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు తీసుకొచ్చి, దళితుల్లోచీలికలు తెప్పించుదుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మళ్లీ మనువాద రాజ్యంలోకి, బానిస వ్యవస్థలోకి వెళ్ళిపోయే ప్రమాదం ఉందన్నారు మన పిల్లలను అంబేద్కు వారషులుగా తీర్చిదిద్దాలన్నారు? అంబేద్కలా యూనివర్శిటి మాజీ విసి వై.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా స్వామ్యవ్యవస్తను సృష్టించే గొప్ప డాక్యుమెంట్ లాంటి రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు.ప్రపంచదేశాలన్నీ రాజ్యాంగాన్ని అమలు చేస్తే ఎన్నికాలాలైన బాగుంటుందన్నారు. ఇదిగొప్ప రాజ్యాంగం అని, మరో రాజ్యాంగం సృష్టించేవారు మరొకరులేరన్నారు. సొసైటి అధ్యక్షుడు బొడ్డు కళ్యాణరావు మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలను మనువాదులే బాగాఅనిపిస్తుందని, దలజతులకు రాజ్యాంగ ఫలాలు అందకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. అంబేద్కర్ భావజాలాన్ని ముందకు తీసుకువెళ్లాలన్నారు. కెజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున మాట్లాడుతూ ప్రజల్లో రాజ్యాంగం పట్ల అవగాహన పెరగాలన్నారు. ఈ కార్యక్రమంఠ డాక్టర్ జి.జయరాజ్,ఎఎంఎస్ ప్రధానకార్యదర్శిజెవి ప్రభాకర్, న్యాయవాది పివిగిరిధర్,ఎఎంఎస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్తాడి కాంతారావు,ప్రొఫెసర్ సత్యపాల్, మాటూరు రత్నకుమారి, కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, కె.సాధుర, జి.సత్యనారాణయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా ప్రముఖ ప్రజా గాయకుడు దేవీశ్రీ ఆలపించిన పలు గీతాలు అందరిని అంబేద్కర్ ఆశయాల వైపు దృష్టిని మళ్లించాయి.

## 29 నుంచి మాదక ద్రవ్యాల నిరోధకంపై దక్షిణ భారత దేశ యాత్ర

జగదాంబ, నవంబర్ 26, ప్రభాతవార్త



హిమ హ్యూమానిటేరియన్ సంస్త, సింహాద్రి టిఎంటి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధకం పైదక్షిణ భారతదేశ యాత్ర ఈనెల 29వతేదీ బుధవారం ప్రారంభిస్తున్నట్లు హిమ ఛైర్మన్ బిఎన్ మూర్తి, అధ్యక్షుడు సరగడం సురేష్ తెలిపారు. మాదక ద్రవ్యాల అవగా హన ర్యాలీ యాత్రను ద్వారకానగర్ లో గల బివికె కళాశాల నుండి ప్రారంవవుతుందని విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ముఖ్యఅతిధిగా విచ్చేసి జెండా ఊపి ఆరంభిస్తారని తెలిపారు. అనం తరం మాదక ద్రవ్యాల నిరోదకంపై అవగాహన 'కార్ ర్యాలీ' బయలుదేరుతుందన్నారు. దారి పొడవునా కళాశాల విద్యార్థు లకు ఆయా భాషల్లో ముద్రించి కరపత్రాలు అందచేసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామన్న ప్రతిజ్ఞ చేయిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రా ష్ట్రాలవరకు ఈ యాత్ర 25 రోజులపాటు కొనసాగుతుందని, తిరిగి 2024 ఫిబ్రవరి మొదటి వారంలో విశాఖపట్నం, ఒరిస్సా, ఢిల్లీ మీదుగా 29 రోజులు చేపట్టి కాశ్మీర్ చేరుకుం టుందన్నారు. గత 31 ఏళ్ళుగా ఎటువంటి ప్రభుత్వ సహకారం లేకుండా,ఆశించకుండా సొంత ఖర్చులతో హిమ సంస్థ, సింహాద్రి టిఎంటి ఎన్నో సేవాకార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.ఈ యాత్రలో హిమ ఫౌండర్, ప్రధానకార్యదర్శి టివిడి దాస్, ఉపాద్యక్షుడు డా.బివిఎన్ నందా, ఎం.కాశీవిష్వనాధ్,ఎస్కె ఖాసీం పాల్గొంటారని ప్రధానకార్యదర్శి టివిడి దాస్ తెలిపారు.

## రాజధాని జిమ్మిక్కులు ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మరు

### - టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్

అగనంపూడి, నవంబర్ 26, ప్రభాతవార్త



ఉత్తరాంధ్రకు వైసీపీ ప్రభుత్వ నాలుగున్నర సంవత్సరాలలలో ఏమి చేయలేని జగన్రెడ్డి నాలుగు మాసాల్లో ఏమి ఉద్ధరించడానికి విశాఖ వస్తున్నారని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ మంత్రి అమర్నాధ్ని ప్రశ్నించారు. ఇప్పటికే విశాఖ ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ప్రభుత్వ భూములను బ్యాంకులకు తాకట్టు పెట్టేసారని ప్రేవేటు భూములు మీద పడతారని భయంతో ప్రజలు ఉన్నారని అన్నారు. గంగవరం పోర్టు 32వేల కోట్లు ఆస్తి ముఖ్యమంత్రి జగన్రెడ్డి ఆదాని గ్రూపుతో కుమ్మక్కయ్యే షేర్లకు ఆశపటి 646కోట్లకు అప ్పలంగా అమ్మివేశారని ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్రం ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించినప్పుడు నుంచి అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకుని స్టీల్ప్లాంట్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంద లేనట్లుగా ఉత్తరాంధ్ర ప్రజలను మోసగిస్తున్నారని గుడివాడ అమర్నాధ్ బూడి ముత్యాలనాయుడు బొత్స సత్యనారాయణ సిదర అప్పలరాజు, ధర్మాన ప్రసాదరావు స్పీకర్ తమ్మినేని సీతారాంతో పాటు ఏ ఒక్కరూ కూడా ఏనాడు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయలేక ఆడ లేక మద్దిలే ఓడినట్లు మంత్రి మీడియా ముందు రాజకీయం అవాకులు చవాకులు మాట్లాడడం తప్పితే ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్యని పరిష్కరించలేని దద్దమ్మలని నాగజగదీష్ మండిపడ్డారు.సమావేశంలో పాల్గొన్న డాక్టర్ కె కె వి ఏ నారాయణరావు, కడిమిశెట్టి నరసింగరావు బొడ్డేడ మురళి, మళ్ళ గణేష్, కుప్పిలి జగన్మోహన్రెడ్డి , విల్లూరి రమణబాబు, తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డు పెదగదిలిలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



ఆరిలోవ, నవంబర్ 26, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్ వద్ద టీడీపీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుదు మూరి గోవింద్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కలిసి బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పిం చారు. అనంతరం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు అందరు స్వేచ్ఛగా బతుకుతున్నారని, భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతీ పౌరుదు బాధ్యతా యు తంగా మెలగాలని, భారత దేశంలో విభిన్న వర్గాలు, జాతులు, కులాలు, మతాలు ఉన్నప్పటికీ అందరూ ఒక్కటిగా ఉండేలా చేసే ఘనత మన రాజ్యాం గానిదేనని టీడీపీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, అనుగుపల్లి ఈశ్వరరావు, నల్ల ఈశ్వరరావు, ఫణీంద్ర నాయుడు, గెడ్డవలస వెంకటరావు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ | గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్హెచ్-5, బిహెచ్పివి ఎదురుగా, రామ్నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. శ్రీ గుజ్జు పోతన రెడ్డి, 2. శ్రీ గుజ్జు వెంకట రెడ్డి, 3. శ్రీ గుజ్జు తోట రెడ్డి, చిరునామా-1: తండ్రి : జి. పోలిరెడ్డి, డి.నెం.13-41-30/5, ఇండస్ట్రియల్ ఎస్టేట్, 104 ఏరియా, మత్రిపాలెం, విశాఖపట్నం - 530007. 4. గుజ్జు లావణ్య (హామీదారు), భర్త : జి. పోతన రెడ్డి (హామీదారు), 5. గుజ్జు శ్రీదేవి, భర్త : జి. వెంకట రెడ్డి, 6. జి. భవాని (హామీదారు), భర్త : జి. తోట రెడ్డి, భర్త : జి. పోతన రెడ్డి, డి.నెం.13-41-30/5, ఇండస్ట్రియల్ ఎస్టేట్, 104 ఏరియా, మత్రిపాలెం, విశాఖపట్నం - 530007.

సర్ / మేడమ్

విషయం : మీ యొక్క హోమ్ లోన్, ఇండియన్ బ్యాంక్, గాజువాక బ్రాంచ్- గురించి.

మీలో చెల్లించవలసిన బకాయి తేది:30-10-2023 నాటికి రూ.56,47,434/- (అక్షరాల యాభై ఆరు లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు సదరు సొమ్ము పై తేది:31-10-2023 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా తేది:30-10-2023 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:30-10-2023 నాటికి రూ.56,47,434/- (అక్షరాల యాభై ఆరు లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు తేది.24.11.2023న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిననూ మాకు తిరిగి వచ్చినది. తేది:31.10.2023 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో తేది.30.10.2023 నాటికి చెల్లించవలసిన రూ.56,47,434/- (అక్షరాల యాభై ఆరు లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్ఫోర్స్మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులలోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

తనఖా ఆస్తులు : 1. అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో గల ఆస్తి వివరములు:

ఎ) విశాఖపట్నం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కప్పరాడ గ్రామం, బాపూజీనగర్ ఏరియా పాత సర్వే నెం.43/1, కొత్త సవరించిన సర్వే నెం.43/1డి, పట్టా నెం.6లోని 200 చ॥గ॥లులో 66.66చ॥గ॥ల అవిభాజ్య వాటాతో గల స్థలం అందు డోర్ నెం.38-39-89/1, అసెస్మెంట్ నెం.70427తో స్టిల్ట్, క్రింద+రెండు అంతస్తులతో కూడిన రెసిడెన్షియల్ భవనం శ్రీ గుజ్జు పోతనరెడ్డి, తండ్రి: పోలిరెడ్డిగారి పేరున కలదు.

బి) విశాఖపట్నం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కప్పరాడ గ్రామం, బాపూజీనగర్ ఏరియా పాత సర్వే నెం.43/1, కొత్త సవరించిన సర్వే నెం.43/1డి, పట్టా నెం.6లోని 200 చ॥గ॥లులో 66.66చ॥గ॥ల అవిభాజ్య వాటాతో గల స్థలం అందు డోర్ నెం.38-39-89/1, అసెస్మెంట్ నెం.70427తో స్టిల్ట్, క్రింద+రెండు అంతస్తులతో కూడిన రెసిడెన్షియల్ భవనం శ్రీ గుజ్జు వెంకటరెడ్డి, తండ్రి: పోలిరెడ్డిగారి పేరున కలదు.

సి) విశాఖపట్నం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కప్పరాడ గ్రామం, బాపూజీనగర్ ఏరియా పాత సర్వే నెం.43/1, కొత్త సవరించిన సర్వే నెం.43/1డి, పట్టా నెం.6లోని 200 చ॥గ॥లులో 66.66చ॥గ॥ల అవిభాజ్య వాటాతో గల స్థలం అందు డోర్ నెం.38-39-89/1, అసెస్మెంట్ నెం.70427తో స్టిల్ట్, క్రింద+రెండు అంతస్తులతో కూడిన రెసిడెన్షియల్ భవనం శ్రీ గుజ్జు తోటరెడ్డి, తండ్రి: పోలిరెడ్డిగారి పేరున కలదు.

2. మొత్తం ఆస్తి విస్తీర్ణం: విశాఖపట్నం, ద్వారకానగర్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కప్పరాడ గ్రామం, బాపూజీనగర్ ఏరియా పాత సర్వే నెం.43/1, కొత్త సవరించిన సర్వే నెం.43/1డి, పట్టా నెం.6లోని 200 చ॥గ॥లు లేదా 182.72 చ॥గ॥ల స్థలం అందు డోర్ నెం.38-39-89/1, అసెస్మెంట్ నెం.70427తో స్టిల్ట్, క్రింద+రెండు అంతస్తులతో కూడిన రెసిడెన్షియల్ భవనం శ్రీ గుజ్జు వెంకటరెడ్డి, తండ్రి: పోలిరెడ్డిగారి పేరున కలదు. హద్దులు: తూర్పు: అసి ప్రభాకర రావు గారి ఇల్లు, దక్షిణం: గుజ్జి పైడితల్లి గారి కుమారుల ఆస్తి, పడమర: అభిష్ ఎన్క్లేవ్ కొంతభాగం మరియు అసి వెంకట వర నరసింహ ప్రసాద రెడ్డి గారి ఆస్తి భాగం కొంతమేర, ఉత్తరం: 30' రోడ్డు కొంతమేర మరియు అసి వెంటక వర నరసిహ ప్రసాద రెడ్డి భాగం ఆస్తి కొంతమేర.

తేది : 24-11-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గాజువాక ఇండియన్ బ్యాంక్



ఇండియన్ బ్యాంక్ | గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్హెచ్-5, బిహెచ్పివి ఎదురుగా, రామ్నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. మెస్సర్స్ లక్ష్మి ఇండస్ట్రీస్, మేనేజింగ్ పార్ట్నర్ : శ్రీమతి గవిరెడ్డి మాధవి, భర్త : జి. సన్యాసి నాయుడు, డోర్ నెం.1-75, తూటిపాల గ్రామం మరియు పోస్ట్, మాకావరపాలెం మండలం, అనకాపల్లి జిల్లా - 531113. 2. శ్రీమతి గవిరెడ్డి మాధవి (పార్ట్నర్), భర్త : జి. సన్యాసి నాయుడు, డోర్ నెం.1-75, తూటిపాల గ్రామం మరియు పోస్ట్, మాకావరపాలెం మండలం, అనకాపల్లి జిల్లా - 531113. 3. శ్రీ ధర్మిరెడ్డి వెంకటేష్ (పార్ట్నర్), తండ్రి : అప్పల నాయుడు, డోర్ నెం.5-91బి, రామన్నపాలెం గ్రామం, చోడపల్లి, అచ్యుతాపురం - 531011. 4. శ్రీ అన్నంరెడ్డి వెంకటరమణ (పార్ట్నర్), తండ్రి : ఎ. నూకన్న, డోర్ నెం.4-96, కాపు వీధి, పెదబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా - 531116. 5. గవిరెడ్డి బుచ్చిబాబు (పార్ట్నర్), తండ్రి : జి. నూకరాజు, డోర్ నెం.12-4/4/12/1, పూడిమడక రోడ్డు, సీతారామ గుడి వీధి, అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా - 531011. వేరొక చిరునామా : తండ్రి : జి. నూకరాజు, డి.నెం.1/75, తూటిపాల, మాకావారపాలెం మండలం, అనకాపల్లి జిల్లా. 6. లాలం ఉమ (పార్ట్నర్), భర్త : లాలం అప్పారావు, డోర్ నెం.5-91బి, రామన్నపాలెం గ్రామం, చోడపల్లి, అచ్యుతాపురం - 531011. కేరాఫ్ : దర్మిరెడ్డి వెంకటేష్, డి.నెం.5-91బి, రామన్నపాలెం గ్రామం, చోడపల్లి, అచ్యుతాపురం మండలం, అనకాపల్లి జిల్లా.

సర్ / మేడమ్

విషయం : మీ యొక్క ఎమ్ఎస్ఎమ్ఇ ఓసిసి, టెర్మ్లోన్ & ఎఫ్ఐటిఎల్ సౌకర్యం, ఇండియన్ బ్యాంక్, గాజువాక బ్రాంచ్- గురించి.

మీలో చెల్లించవలసిన బకాయి తేది:30-10-2023 నాటికి రూ.50,45,806/- (అక్షరాల యాభై లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ఆరు రూపాయలు మాత్రమే) మరియు సదరు సొమ్ము పై తేది:31-10-2023 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా తేది:30-10-2023 నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది:30-10-2023 నాటికి రూ.50,45,806/- (అక్షరాల యాభై లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ఆరు రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు తేది.24.11.2023న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిననూ మాకు తిరిగి వచ్చినది. తేది:31.10.2023 నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో తేది.30.10.2023 నాటికి చెల్లించవలసిన రూ.50,45,806/- (అక్షరాల యాభై లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ఆరు రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్ఫోర్స్మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులలోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

తనఖా ఆస్తులు : ఆస్తి -1 : తనఖాలో గల విశాఖపట్నం, అచ్యుతాపురం మండలం, అచ్యుతాపురం జంక్షన్ దగ్గర, చోడపల్లి గ్రామం, ఎస్.నెం.83/4, 83/5 లోని 484 చ॥గ॥లు లేదా 404.685 చ॥మీ॥ల విస్తీర్ణం గల వ్యక్తిగత స్థలం ఆస్తి. హద్దులు: తూర్పు : ధర్మారెడ్డి దేముడు & ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : రోడ్డు, పడమర : కోన రాములు గారి స్థలం, ఉత్తరం : ధర్మారెడ్డి అప్పలనాయుడు గారికి చెందిన స్థలం.

ఆస్తి -2 : తనఖాలో గల ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, అచ్యుతాపురం మండలం, అచ్యుతాపురం జంక్షన్ దగ్గర, చోడపల్లి గ్రామం, ఎస్.నెం.83/4, 83/5 లోని 242 చ॥గ॥లు లేదా 202.33 చ॥మీ॥ల విస్తీర్ణం గల వ్యక్తిగత స్థలం ఆస్తి. హద్దులు: తూర్పు : ధర్మారెడ్డి దేముడు & ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : రోడ్డు & హక్కుదారుని స్థలం, పడమర : కోన రాములు గారి స్థలం, ఉత్తరం : సూరిశెట్టి సీతారామ్ గారి స్థలం.

ఆస్తి -3 : తనఖాలో గల ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, మాకావారపాలెం మండలం, తూటిపాల గ్రామం, కొత్త సర్వే నెం.237/2 లోని 1451.60 చ॥గ॥ విస్తీర్ణం గల నివాస ఏరియా వ్యవసాయ భూమి మరియు వ్యవసాయేతర భూమిగా మారిన తదుపరి అందు గల ప్లాంట్ & స్థలం ఆస్తి. హద్దులు: తూర్పు : గవిరెడ్డి సన్యాసి నాయుడు గారికి చెందిన స్థలం, దక్షిణం : గవిరెడ్డి రాము గారి భూమి, పడమర : రోడ్డు, ఉత్తరం : రుత్తాల అచ్చన్న అలియాస్ తాతాలు గారి భూమి.

తేది : 24-11-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గాజువాక ఇండియన్ బ్యాంక్



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..

నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని వెదుళ్ళ పాలెం జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు తీవ్ర గాయాలు పాలై విశాఖపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ఉదయం మృతి చెందిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా ఏనుగు తోట జంక్షన్ దాసన్నపేట గ్రామానికి చెందిన అంట్యకుల నవీన్ కుమార్(26), కాకినాడ జిల్లా తునిలో ఉన్న స్నేహితుడు ను కలిసి శనివారం రాత్రి బైక్ పై తిరుగు ప్రయాణమై ఇంటికి వెళుతుండగా మండలంలోని వెదుళ్ళపాలెం జంక్షన్ వద్దకు వచ్చేసరికి అదే రహదారిలో వస్తున్న బోరు మిషన్ లారీ అదుపుతప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గాయపడిన నవీన్ కుమార్ ను సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులు మెరుగైన చికిత్స కోసం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందు ఆదివారం ఉదయం మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హెచ్‌సి వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా బిఆర్‌కు నివాళులు..

నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని వేంపాడు గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు కుంచె మధు సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ఫోర్స్ ప్రాతినిధ్యం గుడాల దావీదు, నక్కా ప్రసాద్, దువ్వాడ నానాజీ, డదాల సత్యనారాయణ ఉన్నారు.



## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు...

నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త

నక్కపల్లిలో పని కోసం వచ్చిన ఈ వ్యక్తి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు శనివారం నక్కపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఏ విభూషణరావు స్థానిక విలేకరులకు తెలిపారు. బీహార్ రాష్ట్రం బంగ్లా ఫిరోజ్ గ్రామానికి చెందిన ఆనంద్ సింగ్(41), అదృశ్యమైన సంఘటనపై ఫిర్యాదు అందిందని, ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఎవరికైనా తను కనిపించినట్లయితే 944 07 96 105, 770 70 69 430కి సమాచారం అందజేయగలరని ఎస్సై కోరారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

గొలుగొండ, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలంలో జోగుంపేట, ఏఎల్ పురం పంచాయతీలో 74వ రాజ్యాంగ దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన విధానాలు అమ్మలు జరగాలని, రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలపై అందరికీ పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ యూత్ సభ్యులు రేముల నాగేశ్వరరావు, లోచల ధర్విజ్, కర్రి నరసయ్య, కాళ్ల సత్తిబాబు కర్రి ప్రకాష్ రావు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మేకా సూరిబాబు 36వ వర్ధంతి

గొలుగొండ, నవంబర్ 26, ప్రభాతవార్త



పాత కృష్ణా దేవి పేటలో తూపం వద్ద నివాళు లర్పించిన సీపీఐ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్యంలో ఆయన అందించిన సేవలు భూపోరాటాలు ద్వారా ఎంతో మందికి భూమి హక్కు కలిగిందని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే సిపిఐ ఈ ప్రాంతంలో నేటికీ పోరాట స్ఫూర్తి కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలిపల్లి వెంకటరమణ, సహకరి కార్యదర్శి మాకిరెడ్డి రామానాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు గురుబాబు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎల్వి రమణ, రైతు సంఘం నాయకులు మేక. సత్యనారాయణ, అల్లూరు సిపిఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, కొయ్యూరు మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు, రైతు సంఘం నాయకులు శివలంక కొండలరావు, అల్లూరి జిల్లా నాయకులు గిరిజన సమైక్య నాయకులు సతీష్, నానాజీతో పాటు కుటుంబ సభ్యులు, గొలుగొండ మండల కార్యదర్శి మేక భాస్కరరావు, జిల్లా నాయకులు రాధాకృష్ణ, శాఖ గిరిజన సమైక్య నాయకులు గిరిజన సమీక నాయకులు ద్వారా బాలు రాంబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన దశగా జగనన్న పాలన

### భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు,నవంబర్26,ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పాడేరు శాసనసభ్యులు కొటగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడేరు శాసనసభ్యులు కొటగుళ్లి భాగ్యలక్ష్మి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని మన నిర్మాతలు మనకు అందించడం జరిగిందని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణం కోసం ప్రపంచ దేశాలన్నింటిలో పర్యటించి ఆయా రాజ్యాంగాలను పరిశీలించిన అనంతరం అతి గొప్ప రాజ్యాంగంగా నిర్మాణం చేశారని పేర్కొన్నారు. నాటి నిర్మాతల కృషి నేటి మనం అనుభవిస్తున్న ఫలాలని తెలిపారు. సమాజంలో బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు అమలు చేస్తే తప్ప సామాజిక, ఆర్థిక, సాధికారత సాధించలేని పరిస్థితిలో ఉంటాయని ఆనాడే అంబేద్కర్ ఊహించి భవిష్యత్ కార్యాచరణ రూపంలో భాగంగా రిజర్వేషన్లు అమలు చేయాలని రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. భారతదేశంలో వివిధ కులాలు, మతాలు, జాతులు వారందరిని సమానంగా స్వేచ్ఛాపూరితంగా ఉండేలా చేయడంలో మన రాజ్యాంగమేనని చెప్పారు. అంబేద్కర్ కలలన్నట్లే సమాజంలో వెనుకబడిన వారిని రాజకీయంగా, ఆర్థికంగా పురోభివృద్ధి సాధించినప్పుడే అన్ని వర్గాల వారు సమాన స్వేచ్ఛ స్వతంత్రం అనుభవించగలుగుతారన్న ఆయన సిద్ధాంతాలకు అనుగుణంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ, ఎస్టీ బీసీ వంటి సామాజిక తరగతులకు రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. తామంతా రాజ్యాంగంలో పొందుపరచిన అంశాల కారణంగానే చట్టసభల్లో గిరిజన మహిళలూ గొంతు వినిపించే అవకాశం లభించింది అని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధన దశగా సాగుతున్న జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. పాఠశాల దశ నుండే రాజ్యాంగ విలువలను పిల్లలకు పెంపొందించాలని ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ పసుపుల సత్యనారాయణ, గబ్బడ రాజారావు,జిల్లా పార్టీ కార్యదర్శి సీదరి మంగ్గన్న దొర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, ఏఎంసీ డైరెక్టర్ కొండబాబు, జిల్లా పంచాయతీ కమిటీ అధ్యక్షులు గబ్బాడి చిట్టిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు సిరగం దశమూర్తి, సర్పంచులు వంతల రాంబాబు, గొల్లోరి నీలకంఠం, వంతల బొంజు బాబు, సోమెలి లక్ష్మణరావు, మాదల రమణమ్మ, ఈశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ పలాసి కోటేశ్వరరావు, ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మి, లకే రామకృష్ణ పాత్రుడు, పలాసి రాజేశ్వరి, సచివాలయ కన్వీనర్లు మినుముల కన్నాపాత్రుడు, వంతాల నరేష్ బాబు, లకే రామ సత్యవతి, కొట్టగుళ్లి నాగేంద్ర, కొర్ర బాలరాజు, మాదల ప్రసాద్, పాడి సింహాచలం, సీనియర్ నాయకులు సమెరెడ్డి ఊర్వశి రాణి, శివరాత్రి నాగేశ్వరరావు, కొట్టగుళ్లి కొండాజీ, పాంగి కోటి బాబు, బోనంగి రమణ, రాంబాబు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముని పూజ అక్షతలు అల్లూరి జిల్లాకు రాక

### అధిక సంఖ్యలో శోభాయాత్ర పాల్గొన్న భక్తులు

పాడేరు,నవంబర్26,ప్రభాతవార్త



ఆదివారం సూర్యనారాయణ శ్రీసూర్యనారాయణస్వామి ఆలయం జరిగాయి. అయోధ్య శ్రీరాముని పూజ అక్షతలు అయోధ్య నుండి అల్లూరి జిల్లాకు చేరుకున్నాయి. విశ్వహిందూ పరిషద్ జిల్లా కార్యదర్శి కుదరామకృష్ణపరమహంస ఆధ్వర్యంలో పాడేరు మండలం కరకపుట్టు నుండి సూర్యనారాయణ సుకురుపుట్టు శ్రీసూర్యనారాయణస్వామి ఆలయం వరకు శోభాయాత్ర వందలాదిమంది భక్తులతో ఘనంగా నిర్వహించారు. 11. మండలకు శ్రీరాముని పూజ అక్షతలు అందజేసారు. ఈ కార్యక్రమంలో 11. మండలంకర్త కర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

అరకులోయ, నవంబర్ 26, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26న పురస్కరించుకొని ఆదివారం అరకులోయలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘం నాయకులు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిపల్లి సింహాచలం, ఉప కోశాధికారి కూతంగి కొండలరావు, అరకులోయ మండల శాఖ అధ్యక్షులు జన్ని సింహాచలం, హుకుంపేట మండల శాఖ గౌరవ అధ్యక్షులు శతక బొంజు బాబు, అధ్యక్షులు పి సింహాద్రి, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న దీక్షలు

పాడేరు,నవంబర్26,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏ ముందు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు (సిహెచ్ డబ్లులు) రిలే నిరాహార దీక్షలకు 3వ రోజు కొనసాగింది. ఎల్.సుందరరావు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆశ వర్కర్లతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ ఇచ్చే జీతంలో సిహెచ్ డబల్యులకు 4వేలు ఆశలకు 10వేలు వ్యత్యాసం తగదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ఇటువంటి వ్యత్యాసం లేదని అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో 750 మంది కమ్యూనిటీ వర్కర్లకు ఈ వ్యత్యాసం ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్లు ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వానికి సమస్యలు పరిష్కరించాలని కోరిన కనీసం స్పందించలేదని అన్నారు. సిహెచ్డబ్లులకు ఇచ్చే నెల జీతం 4వేలు కుటుంబ పోషణ సరిపోవడం లేదని ఇచ్చే జీతం కూడా ప్రతి నెల చెల్లించడం లేదని ఒకవైపున ధరలు ఆకాశాన్ని అంటుతున్న సిహెచ్ డబల్యులకు ఇచ్చే వేతనం పెరగడం లేదని ఆశ వర్కర్లతో సమానంగా జీతాలు ఇచ్చి యూనిఫాం సెల్ ఫోన్లు మెడికల్ కిట్లు ఇవ్వలన్నారు. సిహెచ్ డబల్యుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని సిహెచ్డబ్ల్యులు చేస్తున్న సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి వై మంగమ్మ,ఉపాధ్యక్షులు.దాసమ్మ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సంఘం కిల్లో పార్వతమ్మ. టి మోదకొండమ్మ. జె సావిత్రి. కాంతమ్మ,నాగమణి కే చిన్ని,టి.లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.



## అన్న సమారాధనకు ఏర్పాట్లు

పాడేరు,నవంబర్26,ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయా దర్శనానికి విచ్చేసినటువంటి భక్తులకు శ్రీ మోద కిరణ్ మ వాణికంఠ అన్న దాని టెస్ట్ వారి ఆధ్వర్యంలో సుమారుగా 300 మందికి భక్తులకు అన్న సమారాధనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఈ నెల 27 వ తేదీన సోమవారం అన్నదాన చైర్మన్, పాడేరు జంగం సేవా సంఘం అధ్యక్షులు శివశ్రీ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ జన్మదిన సందర్భంగా అన్నదాన టెస్ట్ బోర్డ్ సెక్రెటరీ ముకుంద రావు, కొండలరావు కార్యక్రమానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి శ్రీనివాస్ కుమార్, ముకుందరావు, ఆలయ కమిటీ సెక్రెటరీ కే. సింహాచలం మాస్టారు, కమిటీ సభ్యులు ఆర్కే టైలర్స్ శివరాత్రి నాగేశ్వరావు గారు కారం దేవుడు, కొట్టగుల్లి రామారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 29న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి పాడేరు రాక

### జాతీయ రహదారి, మెడికల్ కళాశాల పనులను పరిశీలించనున్న బీజేపీ చీఫ్ పురందేశ్వరి

పాడేరు,నవంబర్26, ప్రభాతవార్త

ఈ నెల 29 న పాడేరులో రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరి బుధవారం పాడేరు జిల్లా కేంద్రంలో అరకు పార్లమెంట్‌లో పాడేరు, అరకువెలి, రంపచోడవరం నియోజకవర్గ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులతో బుధవారం ఉదయం 11గంటలకు సమావేశం కానున్నారు. ముందుగా ఆమె కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న మెడికల్ కళాశాల, జాతీయ రహదారి పనులను ఆమె పరిశీలించనున్నారు. అనంతరం ఆమె బీజేపీ శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ స్థాయి అధ్యక్షులు సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై రివ్యూ చేస్తారని బీజేపీ జిల్లా కార్యదర్శి సల్లా రామకృష్ణ, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కుడా కృష్ణారావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక ఆదివారం పాడేరు ఒక ప్రకటనలో తెలిపారు. మూడు అసెంబ్లీలో ఉన్న కార్యకర్తలు బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ప్రముఖులు విధిగా హాజరు కావాలని కోరారు.

## కార్తీక పౌర్ణమితో పోటెత్తిన శ్రీ స్వామి ఆలయం

పాడేరు,నవంబర్26, ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమి సందర్భంగా పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ ఉమానీలకంటేస్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు.దీంతో ఆలయం ప్రాంగణం అంతా భక్తులతో నిండిపోయింది.స్వామి వారిని దర్శించు కోవడానికి ఆలయం బయట లోపల భక్తులు కిక్కిరిసి పోయారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పర్యవేక్షణలో కమిటీ ప్రధానకార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,సభ్యులు కొట్టగుల్లి రామారావు,బాలన్నా మాస్టారు,బాబురావు,నాగు,శ్రీనివాస్ కుమార్, సిద్దినాతి కొండలరావు,నుకుందరావు, పోతురాజు,నాగు, రాంబాబు తదితరులు ఏర్పాట్లు చేశారు.స్వామి వారిని దర్శించుకొని వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ప్రసాదాన్ని పంపిణీ చేసారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ ఉమానీలకంటేశ్వర ఆలయాన్ని దర్శించు కోవడానికి పాడేరు ఎఎస్పీ ధీరజ్ దంపతులతో వచ్చి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. అలాగే పాడేరులో ఉన్న శివాలయాలు భక్తులతో సందడిగా మారాయి.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

పాడేరు,నవంబర్26, ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమి సంధ్బంగా పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ తమర్బ, నరసింగరావు అమ్మవారిని దర్శించుకున్నారు. దీంతో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. అలాగే అమ్మవారిని దర్శించు కోవడాని భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో అమ్మవారి ఆలయం లోపల బయట భక్తులతో కిటకిట లాడింది. భక్తులకు ఉచితంగా ప్రసాదాన్ని ఆలయ కమిటీ,పంపిణీ చేశారు. భక్తులకు ఎటు వంటి ఎ సౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు పర్యవేక్షణలో కొట్టగుల్లి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలస్యం ప్రమాదాలకు కారణం కాకూడదు

### విశాఖలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ -స్పీడ్ లిమిట్ 60 నుండి 40 కు తగ్గించేందుకు చర్యలు -ఆటోలో పరిమితికి మించి పిల్లలను తీసుకెళ్తే చర్యలే -డ్రైవర్లు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేయించుకోవాలి -ట్రాఫిక్ ప్రమాదాలపై అవగాహనా సదస్సులో పోలీస్ కమిషనర్ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి సమగ్ర కార్యాచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందనీ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ.రవి శంకర్ అన్నారు. ఆదివారం ఏ.యూ నార్త్ క్యాంపస్‌లో గల డా.వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియం రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లు,స్కూల్ ట్రాన్స్పోర్ట్ బస్ డ్రైవర్లు, యూనియన్లు, విద్యార్థులు, తల్లిదండ్రులతో ట్రాఫిక్ ప్రమాదాలపై అవగాహనా సదస్సుతో పాటుగా డ్రైవర్లకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ రవిశంకర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని అన్నారు.విద్యార్థులను తీసుకువెళ్లే బస్సులు, ఆటో డ్రైవర్లకు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా అవసరమైన హెల్త్ చెక్అప్ లను ప్రతీ మూడు నెలలకు ఒక సారి విధిగా చేపట్టాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా డ్రైవర్ల హెల్త్ చెక్అప్‌లను ఎప్పటికప్పడు పరిశీలించుకోవాలన్నారు. అందులో భాగంగానే ఆటో, బస్సు డ్రైవర్ల మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో పాలు పంచుకుంటున్న పలు శాఖల, ఎన్.జీ.ఓలు సమావేశంలో మాట్లాడి ప్రమాదాలు జరగడానికి గల విభిన్న కారణాలను, వారి అభిప్రాయాలను తీసుకోవడం జరిగిందన్నారు. ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి స్కూల్ యాజమాన్యం, బస్ డ్రైవర్లు,యజమానులు, ఆటో డ్రైవర్లు తో చర్చించామన్నారు. అందరూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారన్నారు. ట్రాఫిక్ ఏ.డి.సి.పి మాట్లాడుతూ నగర పరిధిలో స్పీడ్ లిమిట్ ను 60 నుండి 40కు తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం జరుగతుందనీ, తద్వారా నగరంలో వేగం కారణంగా జరిగే ప్రమాదాలు తగ్గించవచ్చని తెలిపారు. డి.టి.సి మాట్లాడుతూ ఏ వాహనంలోనైనా పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లరాదని, ముఖ్యముగా ఆటోలో 6 గురు పిల్లలకు మించి తీసుకువెళ్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మితిమీరిన వేగంతో ప్రయాణించినా, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగించక పోయిన, రాంగ్ రూట్లో వెళుతూ, ఏదైనా ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి ప్రమాదానికి గురైతే బాధితులకు రావలసిన భీమా పరిహారం కూడా వర్తించదని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రి చెందిన డాక్టర్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే అందించాల్సిన ప్రధమ చికిత్స విధానం వివరించారు, బి.పి, సుగర్‌లు మోతాదుకు మించి ఉంటే అవి కూడా ప్రమాదాలకు కారణం కాగలవని కనుక ఎప్పటికప్పుడు చెక్ చేయించుకోవాలని తెలిపారు. విశాఖ ఐ హాస్పిటల్ చెందిన డాక్టర్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు కళ్ళు ముఖ్య ప్రాధాన్యత వహిస్తాయనీ, ముఖ్యముగా లాంగ్ సైట్, షార్ట్ సైట్, నైట్ సైట్ వంటి దృష్టి లోపాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని కావునా డ్రైవింగ్ చేసేవారు ఎప్పటికప్పుడు చెక్ చేయించుకోని తగు కళ్ళ వాడాలని తెలిపారు.ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఉమ్మడిగా పలు నిర్ణయాలను తీసుకున్నారు.ఆటోలు, బస్సు లలో మోతాదుకు మించిన డేసిబుల్స్‌తో సౌండ్ బాక్సులు కలిగి ఉన్న వాటిని గుర్తించి, వాటిని వాహనంతో వేరు చేసి, డిస్పోస్ చేయడం జరుగుతుందన్నారు. స్కూల్స్‌కు తీసుకువెళ్లే ఆటోలు, బస్సులు ఎక్కే వద్దకు అనుకున్న సమయానికి ముందుగానే పిల్లలను తీసుకువెళ్ళాలని ఆలస్యం ప్రమాదానికి కారణం కాకూడదని, అదే విధంగా ఆటోలు, బస్సుల డ్రైవర్స్ నిదానమే ప్రధానమని గుర్తించాలని ప్రాణం పోవడం వలన జరిగే నష్టం ముందు ఆలస్యం చాలా చిన్నదని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి గోల్డెన్ హవర్ కాలంలో (గుడ్ సమరిటన్) ఆసుపత్రికి సకాలంలో తరలించి, బాధితుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర వహించిన వారికి పోలీసు, రవాణాశాఖ నుండి అభినందన పత్రాలతో పాటూ తగు నగదు రివార్డు రూపంలో అందజేయడానికి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా రాజ్యాంగ ప్రవేశికను సామూహికముగా అందరూ చదివి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రోడ్డు నిబంధనలు ఎల్లప్పుడూ పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆదివారం నిర్వహించిన మెడికల్ క్యాంపులో 320 మంది డ్రైవర్లు పాల్గొనగా కంటి చూపు పరీక్షలలో 46 మంది, బి.పి నందు 74 మంది, సుగర్ నందు 68 మంది, ఈ.సి.జీ నందు 32 మందికి అసాధారణముగా ఉన్నవని వైద్యులు తేల్చారు. డా.శోభన్, మెడికవర్ హాస్పిటల్, డా.మౌనిక, విశాఖ ఐ హాస్పిటల్, డి.టి.సి జి.రాజా రత్నం, ఎన్.జీ.ఓ బాల సతీష్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## సినీ హీరో సుమన్‌కు ఘన సత్కారం

గాజువాక నవంబర్ 26,ప్రభాతవార్త

విశాఖ వచ్చిన ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్‌ను పోర్టు స్టేడియంలో గాజువాక బీజేపి కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు సత్కరించారు. నరసింగరావు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ లో హీరో సుమన్ యాభై ఏళ్లు పూర్తి చేసుకున్నారని అన్నారు. అనంతరం అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాడో కాయ్ కరాటే డు అసోసియేషన్ అధ్యక్షులు సతీష్, సీనియర్ కోచ్ అంగ రాము, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 60వ వార్డులో ఘనంగా బ్రతుకమ్మ పండుగ

గాజువాక నవంబర్ 25,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 60 వ వార్డు ఇందిరా కాలనీ లో కొలువై ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయంలో కార్తీక మాస మహోత్సవాల్లో వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సుమారు 50 మంది మహిళలు బిందెలతో బోనాలతో నృత్యాలు ప్రదర్శించి పండుగ ఈ మహోత్సవాలు కోలాటాలతో నిర్వహించి తమ భక్తి భావాలను చాటుకున్నారు.వైఎస్సార్ సీపీ నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు, మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు, ఆలయ అధ్యక్ష కార్యదర్శులు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంలో పూజలు

గాజువాక నవంబర్ 26, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని ముసలినాయుడుపాలెం శివాలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగ ఆలయ కమిటీ చైర్మన్ కిలాని ముసలయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘణంగా పూజలు జ్వాలా తోరణం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ మహాభారతం ప్రకారం కార్తికేయుడు తారకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమని అన్నారు. ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న సంతోషంతో ప్రజలు దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్న రోజు అని తెలిపారు. ఈరోజు దీపారాధన చేయడమంటే ముక్కోటి దేవతలను పూజించడంతో సమానమని అన్నారు. నేడు చంద్ర కిరణాలు నేరుగ భక్తులపై పడితే అనేక రోగాలు దరిచేరవని అన్నారు. ఆలయ కమిటీ ఆద్వర్యంలో బహిరంగ ప్రదేశంలో పాలు మరగబెట్టి ప్రసాధం తయారు చేసి భక్తులకు పంపిణీ చేసారని అన్నారు. లోక కళ్యాణార్ధం ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కానూరు అప్పలరాజు నాగేశ్వరరావు ఆలయ కమిటీ ప్రతినిదులు నాయుడుబాబు,కోన.చంటి,నమ్మి సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## శివాలయంలో జ్వాలాతోరణం

గాజువాక నవంబర్ 26,ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 40వ వార్డు పరిధి షిపియార్డ్ కాలనీలో ఉన్న శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదివారం జ్వాలతోరణం దీపారాధన అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు తో పాటు యావన్మంది భక్తులందరూ పాల్గొన్నారు.

## సేవే పరమావిధిగా సాగుతున్న శిష్టకరణాల అసోసియేషన్

### -డిసెంబరు 17న సంఘం ఆత్మీయ సమావేశం

గాజువాక నవంబర్ 26,ప్రభాతవార్త



సేవే పరమావిధిగా కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ ముందుకు సాగుతుందని కార్యదర్శి డి.సత్యారావు అన్నారు. సంతమామిడి తోట కార్యాలయ0 వద్ద అసోసియేషన్ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి శుభ సందర్భాన్ని ఓ వేడుకగా నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే నెల 17న అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంనువేదుళ్లనరవ ప్రాంతంలోని తోటలో నిర్వహించనున్నామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా సమ్మే ళనం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యా, వైద్యం, పేద ప్రజలకు సహాయం,సంఘం సభ్యులకు ఆపద వస్తే అందరి సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని, ఓబీసీ సాధనే లక్ష్యంగా అందరూ ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గంగవరంగోపి, ప్రతినిధులు డబ్బీరు గురునాథం, కె.రవీంద్ర, శేఖరమంత్రి శ్రీనివాసరావు, జెఎస్పీ.పట్నాయక్, ఎస్.సమీర్, ఎన్.నరసింహారావు, మానాపురం శివాజీపట్నాయక్, పి.పార్వతీశం, ఎంపీ.సాయికృష్ణ, ఎం.శ్రీనివాస్ పట్నాయక్, ఎన్.శ్రీనివాస్, ఎస్.శంకర్, ఎస్.వరలక్ష్మి, డి.కళ్యాణి పాల్గొన్నారు.

## షిప్యార్డ్‌లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

### ఘనంగా రాజ్యాంగ దినోత్సవం- ఆవిష్కరించిన షిప్యార్డ్ సిఎమ్డీ: హేమంత్ కత్రి-స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం సాంఘిక న్యాయం ముఖ్య లక్ష్యం

గాజువాక నవంబర్ 26,ప్రభాతవార్త




భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని హిందుస్థాన్ షిప్ యార్డ్ ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని హిందుస్థాన్ షిప్యాడ్ సీఎమ్డీ హేమంత్ కత్రి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, విధి విధానాలు, ఆహారపు అలవాట్లు, ఆచార వ్యవహారాలు ఉన్నప్పటికీ ఐకమత్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృ, సాంఘికన్యాయం, లౌకికవాదం దేశ పౌరులందరికీ చేరాలనే సంకల్పంతో అతి పెద్ద రాజ్యాంగ రచన కమిటీకి నాయకత్వం వహించిన అంబేద్కర్ కాంస్య విగ్రహం షిప్యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం అందరికీ గౌరవం లభిస్తుందని, భవిష్యత్ తరాలకు మంచి సందేశం అందిస్తుందని చెప్పారు. చరిత్రలో సువర్ణ అక్షరాలతో లెక్కించబడుతుందని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం సమర్పిస్తూ 1949 నవంబర్ 26వ తేదీన దేశంలో సరికొత్త జీవన విధానం కి చేరుతున్నామని రాజకీయ ఆర్థిక జీవనంలో సమానత్వం ప్రతి వ్యక్తికి ఒకే ఓటు ఒకే విలువ ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికార యంత్రాంగం, వివిధ గుర్తింపు నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, షిప్ యార్డ్ ఎస్సీ, ఎస్టి, ఓబీసీ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోనే ఉంటా - టిడిపితోనే నా భవిష్యత్

### నా ఎదుగుదలను చూసి ఓర్వలేక దుష్ప్రచారం -టిడిపి పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర

అరకులోయ, నవంబర్ 26, ప్రభాతవార్త



రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకే తనపై కావాలనే కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీతోనే ఎప్పటికీ ఉంటానని, టిడిపి తోనే నా భవిష్యత్తు అని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ సెల్ సివేరి దొన్ను దొర అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తనకు ఉన్నత పదవినిచ్చి గౌరవించిందని, ఈ గౌరవాన్ని నేను ఎప్పటికీ మర్చిపోనన్నారు. నాపై విశ్వాసం ఉంచిన తెలుగుదేశం పార్టీకి నేను ఎప్పుడూ విశ్వాసపాత్రుడినై పని చేస్తానని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి సేవ చేసుకోవడంలో ఎప్పుడూ వెనుకంజ వేయనన్నారు. అయితే ఇటీవల కాలంలో తనపై అసత్య ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని తాను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారనే అసత్య ప్రచారం జరుగుతుందన్నారు. దీనిని ఏ ఒక్కరూ నమ్మవద్దని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అయన సూచించారు. ఎవరైనా తాను వైసీపీలోకో మరొక పార్టీలోకో వెళ్తున్నానని ప్రచారం చేసినట్టు తెలుగుదేశం కార్యకర్తలకు తెలిసినా, విన్నా దాన్ని వెంటనే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి గిరిజనులకు అన్యాయం చేస్తూనే ఉందన్నారు. గిరిజనులకు అన్యాయం జరుగుతున్నా చట్టసభల్లో కనీసం నోరు మెదపలేని నాయకులు ఎందుకని ఆయన ప్రశ్నించారు. గిరిజనులకు అన్యాయం జరిగేలా బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో కలుపుతూ తీర్మానం చేయడాన్ని ఆహ్వానించిన వారంతా గిరిజన ద్రోహులని అన్నారు. గిరిజన ఉద్యోగాలు గిరిజనులకే దక్కాలని ఎప్పటినుంచో పోరాటం చేస్తున్నా, జీవో నెంబర్.3 విషయంలో వైఎస్ఆర్సిపి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తన నవరత్నాల కోసం వైసిపి ప్రభుత్వం వినియోగించుకుంటుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి కి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, మాదల సర్పంచ్ శ్రీనివాస రావు, బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు, ఉప సర్పంచ్ పాడి విజయ నిర్మల, కిరసానీ మత్యరాజు, మాజీ ఎంపీటీసీలు బొరి బొరి లక్ష్మీ, కిల్లో కుమార్, బాబురావు, నీరజా లక్ష్మీ, తులవతి, వార్డు మెంబర్ గంగా, తెదేపా నాయకులు బొడ్డా శ్యామ్ సుందర్ పోతురాజు (మాస్టర్), పాడి చందు, రాము, మహదేవ్, అరకు ఎస్టీ సెల్ అసెంబ్లీ అధికార ప్రతినిధి శంకర్ నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొర్ర సంతోష్ కుమార్, డుంబ్రిగుడ మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కొర్ర నాగరాజు, భీమన్న దొర, మాజీ ఆర్మీ జవాన్ అర్జున్, కార్యకర్తలు బాబురావు, జానకీ రామ్, సుబ్బారావు, లక్ష్మణ్, రాము, విజయ కుమార్, మత్యారాజు జగబందు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## మెగా రక్తదాన శిబిరం

మాధవధార, నవంబర్ 26, ప్రభాతవార్త

75వ ఎన్‌సీసీ దినోత్సవ వేడుకల సందర్భంగా సత్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌తో కలిసి మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. విజయనగరం సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజ్‌మెంట్ బ్యాగ్‌లతో దాతలను అభినందించింది సీతం, సత్య ఎన్‌సీసీ క్యాడెట్‌లు చురుకుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి అస్మా ఫర్వీన్ (ఏడీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అడ్మిన్. విజయనగరం జిల్లా) రక్తదానం ప్రాముఖ్యతపై మాట్లాడారు. మన చిన్న ప్రయత్నమే ఇతరులకు జీవితాన్ని జీవించడానికి రెండవ అవకాశం ఇస్తుంది, ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత ముఖ్యమైన దానం ఒకటి కాబట్టి రక్తదానం చేయండి- ఒక జీవితాన్ని కాపాడండి. డాక్టర్ ఎం.శశిభూషణరావు (డైరెక్టర్ ఆఫ్ సీతం) డాక్టర్.డి.వి. రామమూర్తి (ప్రిన్సిపల్ ఆఫ్ సీతం) డాక్టర్ సాయి దేవమణి (ప్రిన్సిపల్ ఆఫ్ సత్య డిగ్రీ, పీజీ కాలేజ్) హెచ్డిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ సాయికుమార్, గవర్నమెంట్ హాస్పిటల్ స్టాఫ్ డాక్టర్ రాజీవ్, ఎస్. మురళి అప్పలనాయుడు, రమణ, కెప్టెన్ ఎం సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, లెఫ్టినెంట్ ఎస్. ప్రశాంత్, సి.ఎస్.ఓ.సత్యన్నారాయణ, కేర్ టేకర్ ఉదయ్ కిరణ్, టూ ఏ గర్ల్స్ ఎన్సిసి బెటాలియన్ పి.ఐ.స్టాఫ్, ఎన్సిసి క్యాడెట్‌లు ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

## ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ ఆమోద దినోత్సవ వేడుకలు



మాధవధార, నవంబర్ 26, ప్రభాతవార్త

51వ వార్డు పార్టీ కార్యాలయం 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ ఆధ్వర్యంలో ఇండియన్ కన్స్టిట్యూషన్ అసెంబ్లీ సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రెయ్యి వెంకటరమణ మాట్లాడుతూ 1947 నవంబర్ 26న అప్పటి అసెంబ్లీ దీనిని నేషనల్ కన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా అని ఆమోదించింది. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం రూపుదిద్దుకుని 1949 నవంబరు 26న రాజ్యాంగ పరిషత్ ఆమోదం పొందింది. అయితే, జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. జాతీయోద్యమ కాలంలో పూర్ణ స్వరాజ్య దినంగా 1930 జనవరి 26న ప్రకటించడమే ఇందుకు కారణం అని తెలియజేశారు. అలాగే నేషనల్ కాన్స్టి ట్యూషన్ డే 2022 సుదీర్ఘకాలం పరాయి పాలనలో ఉన్న భారతావని.. ఎందరో మహాత్ములు, గొప్ప వ్యక్తుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య భారతంగా అవతరించింది. మరో రెండేళ్ల తర్వాత దేశానికి ఒక రాజ్యాంగం సిద్ధమయ్యింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి ఎంతో మంది మేధావులు దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి రాజ్యాంగ రూపకల్పన చేశారు. అందుకే ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై విద్యార్థుల్లో అవగాహనను పెంచడానికి రాజ్యాంగ దినోత్సవం జరుపుతున్నాం.దీంతో నవంబరు 26న న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించింది. కానీ, భారత ప్రభుత్వం 2015లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, బి.తిరుమలరావు, మెట్ట దమయంతి కరిమిరెడ్డి శ్యామ్, రెయ్యి గణేష్, సారిక నూకరాజు, ధర్మావతి, రాజేశ్వరరావు, మోహన్ రావు, జగన్, ఉప్పాడ అప్పలరాజు, డి. శ్రీను, ఎం.శ్రీను,చిన్ని, సాధు,బాబురావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన!

మాధవధార, నవంబర్26, ప్రభాతవార్త



మురళీనగర్ నగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ పార్క్ సభా వేదికపై క్వీన్ ఎన్ఆర్ఐ హాస్పిటల్స్ ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 181మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని నిపుణులైన వైద్యుల సలహాలు పొందారు. వారిలో 132 మంది ఈసీజీ గుండె పరీక్షలు, 113 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రముఖ ఎముకలు, కీళ్ల వ్యాధుల నిపుణులు డా. ఎం.ప్రశాంత్ మాట్లాడుతూ వృద్ధులు ఎక్కువగా ఎదుర్కొనే సమస్యలు కళ్లు తిరగటం, జారి పోవటం, తూలి పోవటం వలన కాళ్ళు,చేతుల ఎముకలు, తుంటి ఎముకలు విరగటం జరుగుతుంటుందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. షుగర్, బీపీలను నియంత్రణలో ఉంచుకోవాలని, నరాల సంబంధిత వ్యాధులున్న వారు సకాలంలో వైద్యం చేయించుకోవాలన్నారు. తుంటి ఎముక విరిగితే శస్త్రచికిత్స చేయించు కోవడం ద్వారా యదా విధిగా తిరగవచ్చన్నారు. డా.మళ్ల అరవింద్ కుమార్ అన్ని వయసుల వారు ఆహారంలో పిండి పదార్థాలు తగ్గించి, ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని, దైనందిన జీవితంలో నడకను నిత్య వ్యాయామంగా చేసుకోవాలన్నారు. మార్కెటింగ్ టీం శ్యామ్, మణికంఠ నేతృత్వంలో కుమారి, తనూజ, దివ్య, లోవకుమారి, విజయ తదితర వైద్య సిబ్బంది పాల్గొని సహరించారు. క్లబ్ అధ్యక్షులు పల్లా చంద్రమౌళి, కార్యదర్శి లంకా సుధాకర్, కార్యవర్గ సభ్యులు వైద్యులను శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ శిబిరంలో పూర్వాధ్యక్షులు బుచ్చయ్య,సత్యనాధం ఉపాధ్యక్షులు మళ్ల రామకృష్ణ, ఎన్.ప్రకాశరావు,ఎస్.సీతారామకృష్ణ కార్యవర్గ సభ్యులు విజయలక్ష్మి, వడ్డాది అప్పారావు, ఆర్.నాగేశ్వరరావు,టి.వెంకటరమణ, పి.చెల్వరాజు, బి.సూర్యానారాయణ, వై.దేముడు, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు సిహెచ్.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

పెదబయలు, నవంబర్ 26, ప్రభాతవార్త



గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మన్న పడల్ మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంఘ కార్యాలయంలో 74వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం డాబిఆర్ అంబేద్కర్ చిటపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు బొండ సన్నీ బాబు ప్రస్తుత అల్లూరి జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడల్ మాట్లాడుతూ దేశప్రజలందరికి సమాన హక్కులు సమాన అవకాశాలు అనే సిద్ధాంతంతో భారత దేశ రాజ్యాంగం ఏర్పడిందన్నారు 1949 నవంబర్ 26 రాజ్యాంగ సంఘ సభ్యులు రాజ్యాంగాన్ని నిఆ మోదించారన్నారు 1950 జనవరి 26లో పూర్తి ఆమోదంతో అమల్లోకి వచ్చిందన్నారు 2015లో కేంద్రప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగం దినోత్సవంగా ప్రకటించిందన్నారు. రాజ్యాంగంలో 448 ఆర్టికల్స్‌లో 12 షెడ్యూల్ 25 భాగాలు ఉన్నాయన్నారు రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన హక్కులు చట్టాలు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు గిరిజన ప్రాంతంలో 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో 1/70 చట్టాల్లో పిసా చట్టం జిఓ నంబర్ 3 గిరిజన ప్రాంతంలో పూర్తిగా అమలుకావాలని ఉందన్నారు. 1/70 అతిక్రమించి గిరిజనేతరులు అక్రమ కట్టడాలు జరుగుతున్నా ప్రభుత్వం కళ్ళకు గంతలు కట్టుకున్నదన్నారు. చదువుకొన్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి రహదారులు వైద్య వైద్యం అందాక గిరిజనుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విట న్నింటిని కాపాడుకొనుటకు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జి ప్రసాద్ సీఐటీయూ మండల నాయకులు సిహెచ్ రామారావు గిరిజన సంఘం మండల అధ్యక్షులు బి గంగ దరం మండల కమిటీ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయితోట ధ్వంసం

హుకుంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలంలో తీగల వలస పంచాయతీ గుర్రాల తోట గ్రామ పరిసరాలలో సుమారు రెండు ఎకరాల గంజాయితోటను ధ్వంసం చేశామని ఎస్సై బి.సతీష్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు ఆదివారం తమ సిబ్బందితో కలిసి ఈ గంజాయి తోటలను ధ్వంసం చేసామని గంజాయి సాగు చేస్తున్న రైతులు వివరాలు సేకరిస్తున్నామని త్వరలో వారిపై చర్యలు తీసుకుంటామని పాడేరు ఏఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గంజా అక్రమ రవాణా చేసిన, గంజాయి తోటలో పెంపకం చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తయారు చేయడం కోసం సహకరించాలని కోరారు. గిరిజన రైతులు గంజాయి తోటల పెంపకం నాని అంతర్ పంటలను వేసుకుని ఆర్థిక లాభాలు సాధించాలని సూచించారు. పాడేరు ఎస్సై రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## చోడవరం డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం



చోడవరం నవంబర్ 26, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల చోడవరంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాధా కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ అల్యూని సమావేశంలో అల్యూని కోఆర్డినేటర్ జి.నారాయణమూర్తి మాట్లాడారు. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థుల చైర్మన్ గౌరీ శంకర్‌తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ 1981లో ప్రారంభించినఈ కళాశాల మొదటిసారిగా నేక్ అసెస్మెంట్ వెళుతున్నందని మీ సహకారంతో కళాశాల అభివృద్ధికి సూచనలు, అభివృద్ధికి, కార్యక్రమాలకు సలహాలు ఇవ్వాల్సిందిగా కోరడమైనది. డిసెంబర్ 12,13 తేదీల్లో నాక్ అసెస్మెంట్ కమిటీ సమావేశానికి పూర్వ విద్యార్థులు దరూ తప్పని సరిగా హాజరై మీ సలహాలు సూచనలు ఇవ్వవలసి కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ గౌరీ శంకర్ ఇతర విద్యార్థులు, మా సహకారం ఎప్పుడూ ఉంటుందని మేము తప్పనిసరిగా హాజరవుతామని కళాశాల యాజమాన్యానికి హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థి ఏవి రమేష్, సీనియర్ అధ్యాపకులు సుధీర్, మాల్యాద్రి కళాశాల సూపరింటెండెంట్ శర్మ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

పీఎం పాలెం, నవంబర్ 26,ప్రభాతవార్త

బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు 7వ వార్డ్ కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, వార్డు అధ్యాక్షులు పిల్లా నరసింగరావు ఆదేశాల మేరకు, భీమిలి నియోజకవర్గం, పరిధిలో 7వ వార్డ్‌లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో 7వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ పిల్లా వెంకటరావు, యూనిట్ ఇంఛార్జ్ నాగోతి సూర్యప్రకాష్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, వార్డు ప్రధాన కార్యదర్శి కానూరి అచ్చుతరావు, జె.పి రాజు ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భీమిలి నియోజకవర్గం, వాసుపల్లి బండయ్య 311, డి వెంకటేశ్వరరావు 312, ఆర్ సురేశ్ 308, రాగోలు లావణ్య 284, వేపూరి కృష్ణకిషోర్ 283, బూత్ ఇంచార్జిలు, టీడీపీ కార్యకర్తలు ఈరోతి అప్పారావు, రాళ్లపతి వెంకటరావు, డి గౌతమ్ పాల్గొనడం జరిగింది.

## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.పి.జగదీశ్వరరావు

పీఎం పాలెం, నవంబర్ 26, ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశాఖ నగర పరిధిలో ఉన్న అక్కిరెడ్డిపాలెం, క్రాంతినగర్, మల్కాపురంలలో పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఆరోగ్య సిబ్బంది, వైద్యులకు స్టాఫ్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి సమీక్ష చేశారు. డా.జగదీశ్వరరావు మాట్లాడుతూ సిబ్బంది, క్షేత్ర సిబ్బంది మాతా శిశు ఆరోగ్య సేవల మీద దృష్టి పెట్టాలన్నారు. ఎఎన్ఎం, ఎఎస్‌మెచ్ఎంలు త్వరితగతిన గర్భిణులను 12 వారాలలోపే రిజర్వేషన్ చేయించాలని, శిశువులకు అన్ని వ్యాధి నిరోధక టీకాలు అందజేయాలని, జెఎఎస్ కార్యక్రమంలో గుర్తించిన రిఫరల్ కేసులకు వెంటనే వైద్య సదుపాయాం అందించాలని గర్భిణులు, బాలింతలు, వైద్యుల సలహా నిమిత్తం పోషకాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఉమాపతి, నాగభూషణం, అక్కిరెడ్డిపాలెం, క్రాంతినగర్, మల్కాపురం, యుపిహెచ్‌సి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటిఏ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి : కనితి శేఖర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఎటపాక, నవంబర్ 26, ప్రభాతవార్త



ఏ.టి.ఏ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని మండలంలో స్థానిక ఏటీఏ కార్యాలయంలో కాక రాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనితి శేఖర్ పాల్గొని మాట్లాడారు. ఏ.హెచ్.ఎస్ నల్లకుంట పాఠశాల ప్రాంగణంలో నిర్వహించబడే జిల్లా మహాసభకు మండలాల నుండి అత్యధిక సంఖ్యలో ఏటీఏ సభ్యులు పాల్గొని జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా మొత్తం ఏకోపాధ్యాయులతో విద్యారంగంపై తీవ్ర ప్రభావం చూపుతోందని వాపోయారు ప్రత్యేక డిఎస్సీ ద్వారా తక్షణమే ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3కు చట్టబద్ధత తీసుకురావాలని 100% ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలను స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేసేటట్లు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు కనితి రామకృష్ణ, శ్రీశైలం, వినోద్ కుమార్, శ్రీనివాస్ దొర తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

ఎటపాక, నవంబర్ 26, ప్రభాతవార్త



మండల పరిధిలోని గుండాల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఉపసర్పంచ్ తోట శశికుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలి అని అన్నారు. భారత రాజ్యాంగం చాలా గొప్పది అని కొనియాడారు. కుల మత వర్గ భేదాలు లేకుండా అందరికి అందరికి సమాన హక్కులు కల్పించారని అన్నారు. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి అని దానిని కాపాడుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు కురినాల వెంకటేశ్వర్లు, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు శీలం నాగేశ్వరరావు, అంబేద్కర్ విగ్రహ దాత గంపల శ్రీను, సచివాలయ కన్వీనర్ కాకాని సురేష్, ముక్తిబోయిన రఘురామ్, సీనియర్ నాయకురాలు రెడ్డిమల్ల సావిత్రి, గృహారదసారధి ముక్కు కల్పన, నెర్రిబోయిన సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

నర్సీపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహం-1లో ఆదివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన డిస్ట్రిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ వి.నాగశిరీష ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ స్వేచ్ఛ, సమానత్వం కలిగిన రాజ్యాంగాన్ని అందించారన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచబ్ల్యూ ఒలు వరలక్ష్మి, ఈశ్వర్, టి.మల్లేష్, ప్రణవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నర్సీపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త



నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆదివారం పలువురు బాధితులకు రూ.2.28 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. గొలుగొండ మండలం చీడిగుమ్మలకు చెందిన పోతల చాన్వికకు రూ.28వేలు, లోకారపు రమణమ్మకు రూ.52వేలు, పోతల రాజుబాబుకి రూ.8వేలు, షేక్ మదీనాబికి రూ.70వేలు, షేక్ నూర్ బీ రూ.24వేలు, షేక్ రహమతుల్లా రూ.46వేల చెక్కులను ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ సిహెచ్. భాస్కర్ నాయుడు, గొలుగొండ జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం

నర్సీపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త



నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ యావత్ మానవాళి ఎంతో రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ సిహెచ్. భాస్కర్ నాయుడు, గొలుగొండ జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధ పాలన

### డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల/దేవరాపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త



అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా రాజ్యాంగాన్ని దాని సంక్షేమ ఫలాలను అందరికీ వర్తింపజేస్తున్న ప్రభుత్వం తమదని, సీఎం జగన్ అందరికీ అన్ని హక్కులు అందిస్తున్నారని తద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం దిశగా మేలు చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా ఉందని తెలిపారు. రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ఆదివారం తారువా క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠికను చదివి దాని ప్రాముఖ్యతను రాజ్యాంగ ఉద్దేశాలను పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్నా సమాన అవకాశాలు కలిగిన సమాజాన్ని సీఎం జగన్ సారథ్యంలో నిర్మిస్తున్నామని అదే విధంగా రాజ్యాంగాన్ని దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉన్నదని రానున్న తరాలు సైతం బాధ్యతగా పనిచేసే దేశ ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ రామ కుమారి, విశాఖ డైరీ డైరెక్టర్లు సూర్యనారాయణ, గెదెల సత్యనారాయణ, సుందరపు గంగాధర్, మండల జేసియస్ కన్వీనర్ కె.వి.రమణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేసిన పార్టీ నాయకులు

అడ్డతీగల, నవంబర్ 26,ప్రభాతవార్త



రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం లంగుపర్తి గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త బూసరి అప్పలస్వామి అనారోగ్యానికి గురై ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా రంపచోడవరం నియోజవర్గం జనసేన పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షులు కుర్ల రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే గ్రామంలో నివసింటున్న బూసరి వెంకటరమణ అనే వృద్ధుడుకు పొలం ఎక్కువగా ఉంది అనే సాకుతో వృద్ధాప్య పింఛన్ తీసేసారని తెలపడంతో వేయి రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుర్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ జనసైనకులకు, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి ఎటువంటి ఇబ్బంది వచ్చిన మేము తోడుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్డతీగల మండల జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం 50 కేజీల బియ్యం పండ్లు అందజేశారు.ఆ గ్రామానికి చెందిన 20 కుటుంబాలు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల నచ్చి జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు పాపోలు శ్రీనివాసరావు, రాజవొమ్మంగి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి త్రిమూర్తులు, గంగవరం అధ్యక్షులు కుంజం సిద్ధు, అడ్డతీగల మండల జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, మణికంఠ వెంకటేష్, ప్రసాద్, వెంకన్న, లోకేష్, రాజు, లక్ష్మణ్ వీరబాబు, లోవరాజు, వెంకన్నబాబు, వీర మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల, నవంబర్ 26,ప్రభాతవార్త



భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఆదివారం అడ్డతీగల మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ సంఘం అధ్యక్షులు చీకట్ల సామ్యూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇరువురు నేతలు మాట్లాడుతూ రాజ్యాంగం అనే గొప్ప గ్రంథాన్ని మనందరికీ ప్రసాదించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి దిక్సూచి అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా కుల, మత, లింగ, ప్రాంత, భాష వివక్ష లేకుండా దేశ పౌరులందరికీ సమాన హక్కులు ఈ రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ రాజ్యాంగం ద్వారానే పేద, బడుగు, బలహీన వర్గాల అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. పేదలు రైతులు దళితులు బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకు బలమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అటువంటి మహనీయుని బాటలో పైనుంచి ప్రతి ఒక్కరూ నవ సమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అడ్డతీగల ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, అడ్డతీగల సొసైటీ ప్రెసిడెంట్ తోట రాజేశ్వరరావు, అడ్డతీగల సిఐ వై రాంబాబు, ఎస్సై అప్పలరాజు, ఎంపీటీసీలు వడ్లమూరి రత్నం, నక్కా ఈశ్వరి, వార్డు నెంబర్లు కొడుతూరి కాసులమ్మ, మిర్తివాడ రాజబాబు, అడ్డతీగల వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పార్టీ నాయకులు బత్తుల సత్యనారాయణ, నక్కా మోహన్, ఎర్రం శెట్టి మూలా స్వామి, నిమ్మల శ్రీను, జనుమహంతి శ్రీను, కృష్ణ (బంగారం షాపు), బుర్రే నరసింహమూర్తి, నడింపల్లి రాజు, వంకా సతీష్, గణేష్, చీకట్ల రాజేంద్ర పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న దుర్గాలమ్మకు పసుపు కుంకుమలు సమర్పణ

మాడుగుల నవంబర్ 26, ప్రభాతవార్త



మాడుగుల మండలం కేజే పురంలో వెలసిన గ్రామ దేవత శ్రీ దుర్గా తల్లి అమ్మవారికి డిసెంబర్ రెండవ తేదీన పసుపు కుంకుమలు సమర్పించుటకు నిర్ణయించామని ఆలయ కమిటీ ఆదివారం తెలిపింది కాబట్టి గ్రామస్తులందరూ ఆరోజు అమ్మవారికి మొక్కులు తీర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సహకారం తో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. కాబట్టి పుర ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు సేకరించవలసిందిగా కోరారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ మరింత వేగవంతం చేయాలి



### పార్టీ పరిశీలకుడు మూర్తి యాదవ్

చోడవరం నవంబర్ 26, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని చోడవరం నియోజకవర్గంలో మరింత విస్తృతంగా చేపట్టాలని నియోజకవర్గం రాష్ట్ర పార్టీ కార్యదర్శి పీ ఎస్ ఎన్ మూర్తి యాదవ్ సూచించారు. ఆదివారం సాయంత్రం చోడవరంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు మంచి రోజులు వస్తున్నాయని 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం అధ్వాన్న స్థితిలో ఉందని ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని, సంక్షేమం కనిపించలేదని ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ప్రజలకు వివరించి వారిలో అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి గ్రామంలో కూడా పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ గ్రామాల్లో గల ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను వివరించాలని కోరారు. ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అభివృద్ధి కనిపించడం లేదని ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని, రహదారి సౌకర్యాలు అధ్వానంగా ఉన్నాయని, రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రతి కార్యకర్తలు, నాయకులు ప్రజలను మేల్కొల్పి రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రణాళికలను వివరిస్తూ, వైసిపికి గట్టి బుద్ధి చెప్పే విధంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, క్లస్టర్లు బూత్ కమిటీ కన్వీనర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరులు సన్నిధిలో ఏకాహం

మాడుగుల నవంబర్ 26, ప్రభాతవార్త



మాడుగుల గవర వీధి రామాలయంలో కొలువుంచిన శ్రీ గౌరీ పరమేశ్వరుల సన్నిధిలో అఖండ భజన ఏకాహం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 17వ తేదీ నుంచి అక్కడ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభించారు. ప్రతిరోజు కూడా గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు భజనలు నిర్వహిస్తున్నారు. అయితే కార్తీక్ పౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం తెల్లవారుజామున 5 గంటల నుంచి సోమవారం తెల్లవారుజాము 5 గంటల వరకు అఖండ భజన ఏకాహం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్థానిక భక్తులు బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భగవంతుడిపై వారికున్న భక్తిశ్రద్ధలను చాటుకుంటున్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## రాజ్యాంగం పట్ల గౌరవం, విధేయత మన బాధ్యత



### జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి

అనకాపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త

రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవం, విధేయత కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి చెప్పారు. ఆదివారం 74వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయడం మనందరి బాధ్యతన్నారు. ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి, హక్కులు బాధ్యతలతో రచించిన రాజ్యాంగ గ్రంథాన్ని 26 నవంబర్ 1949న జాతికి అంకితం అంకితం చేశారన్నారు. రాజ్యాంగ ప్రధాన రూపకర్తగా అంబేద్కర్‌ను స్మరించుకోవాలన్నారు. ఇదే రోజును జాతీయ న్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. అనంతరం రాజ్యాంగ పీఠిక చదువుతూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి ఏ.శ్రీనివాసరావు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసిన లంకా..

నక్కపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు నాయకత్వంలో మెగా యూత్ ఫ్యామిలీ జిల్లా ప్రధాన కార్యదర్శి లంకా శ్రీనివాసరావు శనివారం విశాఖలోని మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు.

# డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి

## యుపి సిఎం యోగి ఆధిత్యనాథ్



ఆమనగల్లులో మాట్లాడుతున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

**ఆమనగల్లు, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే యుపీ తరహా డబుల్ ఇంజన్ సర్కారు రావల్సి ఉందని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాల అభివృద్ధికి పాటుపడుతుందని, ప్రజలు కోరిన విధంగా తెలంగాణ అభివృద్ధి సాధించాలంటే బీజేపీ సర్కారు ప్రజలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్ప కొండ సమీపంలో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన విజయభేరి సభకు బీజేపీ సీనియర్ నాయకులు ఎంపీ లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ అభ్యర్థి తల్లోజు ఆచారితో కలిసి యోగీ ఆధిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో నవ భారత్ నిర్మాణం జరుగుతుందన్నారు. తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో భారతదేశం ప్రపంచ ఖ్యాతి సాధించిందని, అనేక రంగాలలో సంస్కరణలు తీసుకువచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశాభివృద్ధిలో ఎంతో పురోగతి సాధించారన్నారు, నీళ్లు, నిధులు, నియా మకాలు అనే నినాదంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారు అవినీతి, అక్రమాలు, మాఫియా, భూకబ్జాలకు పాల్పడి ప్రజల సొత్తును దోచుకుందన్నారు.

యుపీలో దోపిడికి బుల్డోజర్ చర్యలతో సమాధానం దొరుకుతుందని చెప్పారు. నేరస్థుల గుండెల్లో బుల్డోజర్ ప్రకంపనలు సృష్టిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు.

### రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయం

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్):** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో భారతీయ జనతా పార్టీ ప్రచారంలో దూకుడు పెంచింది. ఆ పార్టీకి చెందిన అగ్రనేతలతోపాటు జనాదరణ కలిగిన నేతలు తెలంగాణ రాష్ట్రానికి క్యూ కట్టారు. కాగా ఆదివారం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కుత్బుల్లా పూర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, పేదల సంక్షమానికి పాటుపడతామన్నారు. బిజెపి రాకతోనే తెలంగాణలో బీసిలకు గుర్తింపు ఉంటుందన్నారు. దళితులకు రాజకీయంగా గౌరవప్రదమైన స్థానం దక్కుతుందన్నారు.

### రామరాజ్యం తీసుకొస్తాం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ప్రభాతవార్త :** కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటేనని, ఎవరికి వేసిన ముగ్గురికి వేసినట్లేనని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే, రాష్ట్రంలో బిసి అభ్యర్థి సీఎం అవుతాడని వెల్లడించారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బిజెపి మహబూబ్‌నగర్ అభ్యర్థి మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ సంకల్ప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలతో టిఆర్ఎస్ ప్రభుత్వం యువత జీవితాలతో చెలగాట మాడుతుందన్నారు. పాలమూరులో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని, రాష్ట్రంలో రామ రాజ్యం తెస్తామని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు రవి

# అరాచక పాలనకు అంతం తప్పదు

## కాంగ్రెస్ 80 నుండి 90 స్థానాల్లో గెలుపు ఖాయం

### టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు రవి

**తాండూరు, నవంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం తప్పదని టిపిసిసి ఉపాధ్యక్షుడు, ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ మల్లు రవి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కేవలం 15 సీట్లకే పరిమితం కాబోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 80 నుండి 90 స్థానాల్లో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు కోట్ల మంది ప్రజలకు.. బీఆర్ఎస్ పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా ఆయన అభివర్ణించారు. ఆదివారం తాండూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధర్మం పెచ్చు పెరిగి పోయిందని, ప్రభుత్వం అహంకారంతో అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని అన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించేందకు కసితో సిద్ధంగా ఉన్నారన్నారు. తాండూరులో విలువలకు.. అనైతికతకు మధ్య ఎన్నికల పోరు జరుగుతున్నాయని.. ప్రజలంతా కాంగ్రెస్‌వైపే ఉన్నారని అన్నారు. .

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతంలో సుమారు 1600 కోట్లతో అభివృద్ధి చేశానంటూ చెప్పుకుంటున్న రోహిత్‌రెడ్డి ఏ గ్రామంలో ఏం అభివృద్ధి చేశావో బహిరంగంగా చెప్పాలని సవాల్ చేసినా.. చేసిన అభివృద్ధి గురించి చెప్పేందుకు మాటలు రావడం లేదని అన్నారు. సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయకులు మురళీకృష్ణగౌడ్, జనార్ధన్‌రెడ్డి, ఉత్తంచంద్, బాల్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అధికారంలోకి రాగానే

### 6 గ్యారెంటీలు అమలు

**కొడంగల్, ప్రభాతవార్త:** ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేయడం జరుగుతుందని పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు తెలంగాణ 4 కోట్ల మంది ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణాలో పోలీసు రాజ్యం నడుస్తుదని, కేసీఆర్ పాలన రాజుల పాలనను తలపిస్తున్నదని, బీఆర్ఎస్ పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే అవకాశాలు లేదని, ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావ అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాలను ప్రజలు గుర్తించారని చెప్పుకొచ్చారు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ మూడవ సారి ఎలాగైనా గెలువాలనే కుట్రలకు తెరలేపుతున్నారని విమర్శించారు.

# ముస్లింలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండ

## ● బిఆర్ఎస్‌తోనే నారాయణఖేడ్ అభివృద్ధి: హోంమంత్రి మహమూద్ అలీ

**నారాయణఖేడ్, నవంబరు 26, ప్రభాతవార్త:** గత 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మైనార్టీల ఓట్లు వాడుకున్నారే తప్ప కాంగ్రెస్ నాయకులు మైనార్టీలకు ఏ మాత్రం వారి అభివృద్ధి కోసం పని చేయలేదని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు.

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన మైనార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో మన ముఖ్య మంత్రి కేసీఆర్ మైనార్టీల అబివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు. మన ముఖ్యమంతి కేసీఆర్ నారాయణఖేడ్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేసి ప్రతి గ్రామానికి రోడ్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించారన్నారు.

మైనార్టీల కొరకు రాష్ట్రంలో ఎన్నో గురుకుల పాఠశాలలు ప్రారంభించి విద్యను అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. దేశంలో ఎవరు చేయని పనులను మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారని మైనార్టీలకు రూ.12000 కోట్లను బడ్జెట్‌ను కేటాయించారని అన్నారు.

ముస్లింలకు షాది ముభారక్‌ల కోసం రూ.2300 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో ఒక్క విద్యార్థికి సంవత్సరానికి రూ.1.25 లక్షలు ఖర్చు చేస్తుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 203 మైనార్టీ గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నా యన్నారు. రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి గెలిచిన తర్వాత 60 సంవత్సరాల్లో కాంగ్రెస్ నాయకులు చేయని అభివృద్ధి ఏడు సంవత్సరాల్లోనే బిఆర్ఎస్ ప్రభుత్వం నారాయణఖేడ్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎం.భూపాల్‌రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.



నారాయణఖేడ్ సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

# దేవుని రాజకీయం చేస్తున్న బిజెపి

- కల్వకుంట్ల కుటుంబంపై ప్రజలకు విసుగొచ్చింది..
- హైదరాబాద్ అభివృద్ధి అంతా వైఎస్ హయాంలోనిదే
- పేపర్ లీక్‌లతో నిరుద్యోగులకు తీవ్రఅన్యాయం
- ఎఐసిసి ప్రధానకార్యదర్శి దిగ్విజయ్‌సింగ్



ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాముడు అందరి వాడు రాజకీయాలు ఆయనకు ఏమీలేవు... కానీ బిజెపి మాత్రం ధర్మంపేరుతో దేవుడిని రాజకీయాలకు వాడుకొంటున్నది విభజన రాజకీయాలకు వ్యతిరేకం అని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్ సింగ్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరుతో ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విజన్ తోనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ ఆయన హయాంలోనే వచ్చిందని దిగ్విజయ్ సింగ్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగింది కల్వకుంట్ల కుటుంబం అహంకారం అవినీతిపై ప్రజలకు విసుగెత్తినది అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఏఐసిసి ప్రధానకార్యదర్శి మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ అన్నారు. హైదరాబాద్ బెంగుళూర్‌తో పోటీ పడుతుందంటే దానికి కారణం వైఎస్ విజన్ ఆయన నిర్ణయాలే హైదరాబాద్‌ను గ్లోబల్ సిటిగా అభివృద్ధి చేసేందుకు దోహదం చేసిందని అన్నారు. మూడులక్షల కోట్లకు పైగా పెట్టుబడి ఐటి సెక్టార్ నుంచి వస్తున్నాయి. తెలంగాణ ప్రజల బాగుకోసం సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలో ఇంకా విభజన హామీల్లో భాగంగా ఇచ్చిన ప్రాజెక్టులను అమలు చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వాటిని ఫుల్‌ఫిల్ చేస్తాం అని ఆయన అన్నారు. అన్ని వర్గాల బాగుకోసమే సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలు ప్రకటించారు. కౌలు రైతుకు న్యాయం జరగడంలేదు. రైతుభరోసాను వారికి అందజేస్తాం వరికి బోనస్ ఇస్తాం అని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగింది. మధ్యప్రదేశ్‌లో మేం అధికారంలో ఉన్నప్పుడు హామిలను అమలుచేశాం రాజస్థాన్ ఛత్తీస్‌గడ్, కర్ణాటకలో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేశామని ఆయన అన్నారు బిజెపి ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని బిజెపి బలహీనపరుస్తున్నదని, రాష్ట్రంలోను అలాంటి పరిస్థితి ఉన్నదని దిగ్విజయ్‌సింగ్ అన్నారు.



ఎన్నికల ప్రశ్నపత్రం విడుదల చేస్తున్న ఎన్ఎస్‌యుఐ నేషనల్ ఇన్‌చార్జి కన్హయ్య కుమార్

# కార్పొరేట్ సంస్థల రుణాల మాఫీ

## అవుతున్నప్పుడు రైతులకెందుకు మాఫీ చేయరు?

### ప్రశ్నపత్రం విడుదల చేసిన ఎఐసిసి జాతీయ నేత కన్హయ్యకుమార్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ అవుతున్నప్పుడు రైతులకు రుణమాఫీ ఎందుకు కాదు ? అని ఏఐసిసి జాతీయ నాయకులు ఎన్ఎస్‌యుఐ నేషనల్ ఇన్‌చార్జి కన్హయ్య కుమార్ ప్రశ్నించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నేను ఎన్నికల ప్రశ్న పత్రం విడుదల చేస్తున్నా డిసెంబర్ 3న ఫలితాలనాడే రిజల్ట్ వస్తదని అని ఆయన పేర్కొన్నారు. కన్నయ్య విడుదల చేసిన ప్రశ్నాపత్రంలో తొలి ప్రశ్న ప్రవళికది ఆత్మహత్య కాదు, ఈ వ్యవస్థలో సర్కార్ చేసిన హత్య కాదా? అని ప్రశ్నను సంధించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులది కీలక పోరాటం నీళ్ళు నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ పోరాటాన్ని చేశారు కానీ నిరుద్యోగుల మ్యూజియంలో అమరవీరుల పేర్లే మిగలలేదా అని ప్రశ్నించారు. పదేళ్ళలో ఉద్యోగ కల్పన సక్రమంగా జరగలేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఐటి హబ్ అని అంటున్నారు మరి ఐటిలో లక్షల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పగలరా? మీ పాలనలో ఒక్కొక్కరిపై లక్షలకు పైగా రూపాయల అప్పును మోపినారు. మేనిఫెస్టోలో పెట్టినట్లు ఫిబ్రవరిలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం ఏడాదిలో లక్షజాబ్ భర్తీ చేస్తాం అనిఆయన తెలిపారు. కెజి టు పిజి వ్యాపారం చేశారు మాకు సర్కార్ విద్యకావాలి మాకు ఉద్యోగం కావాలి పేపర్ లీకులతో జీవితాలతో ఆడుకున్నారని కన్నయ్య ఆరోపించారు. యూత్‌కు కాంగ్రెస్‌పై నమ్మకం పెరిగింది. ప్రవళిక చనిపోతే ఆందోళన చేసిన యువతను జైలులో పెట్టారు. తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా జరిగింది కానీ విద్యార్థులను సర్కార్ పట్టించుకోవడం మానేసింది. హామిలు నెరవేర్చని వాళ్ళు పేర్లు మార్చుకుంటారు బిఆర్ఎస్ పేరును అలాగే మార్చినారు అని ఆయన అన్నారు.

# కెసిఆర్ పాలనకు చరమగీతంతోనే ఆత్మగౌరవం

## స్థానిక ప్రజాప్రతినిధులకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభకు జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ కెసిఆర్ పాలనకు చరమగీతం పాడి ఆత్మగౌరవం కాపాడుకునేందుకు ఒక మంచి అవకాశం లభించిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ పదేళ్ళుగా తెలంగాణ పాలకుడు చంద్రశేఖర్‌రావు పాలనలో స్థానిక ప్రజాప్రతినిధుల దుస్థితిని గుర్తుచేస్తూ పార్టీలకు, జెండాలకు ఎజెండాలకు సంబంధంలేకుండా ఒక్కతాటిపైకి రావాలని ఆయన కోరారు. జెడ్పీటిసిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కష్టాలు తెలుసని ఆయన వివరించారు. స్థానికసంస్థల విధులు బాధ్యతలు నాకు తెలుసని ఏ ప్రభుత్వం పాలనకైనా మీరు పునాదులని ఆయన వివరించారు. పదేళ్ళుగా మీరు బిఆర్ఎస్ పాలనలో అనేక అవమానాలు గురైనారని మిమ్మల్ని పురుగులకంటే హీనంగా చూశారని ఓదార్పుతో లేఖను రాశారు.

నిర్ణయాధికారంలేక నిధులు రాక మీరు పడిన వేదన అంతా ఇంతాకాదు. భార్య మెడలో పుస్తెలతాడు అమ్మి అభివృద్ధి కోసం ఖర్చుచేసిన ప్రజాప్రతినిధులు ఎంతో మంది ఉన్నారని ఆయన ఎత్తిచూపారు. ఊరి కోసం అప్పులు చేసి ప్రభుత్వం నిధులు రాకపోవడతో వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న స్థానిక ప్రజాప్రతినిధుల కూడా వున్నారని కుటుంబ పెద్ద కోల్పోయి న కుటుంబాల ఆత్మఘోషను ఆయన వివరించారు. కొంత మంది ఉపాధి కూలీలుగా వాచ్‌మెన్‌లుగా మారినారని బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి దుర్ఘటనలు ఎన్నో జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఈనేపథ్యంలో నవంబర్ 30న ఎన్నికలు జరగబోతున్నాయి మీ ఆత్మగౌరవం కాపాడుకునేందుకు స్థానికసంస్థలకు పూర్వవైభవం తెచ్చుకునేందుకు కాంగ్రెస్‌ను గెలించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ రేపటి నాడు మీ కష్టాలు తీర్చే బాధ్యత తీసుకుంటది

ఈ ఎన్నికలలో మీవంతు కృషి చేయాలని కాంగ్రెస్ కూడా మీరు పల్లె రుణం తీర్చుకోవడానికి మీకు విధులు నిధులు రాజ్యాంగబద్ధంగా సంక్రమించినవి దఖలు చేస్తామని ఆయన తెలిపారు. వార్డుసభ్యులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లుమేయర్లు అందరు బిఆర్ఎస్ నిరంకుశపాలనను పాతరేసేందుకు ఏకంకావాలని పిలుపు నిచ్చారు.

# జనవరిలో గల్ఫ్ పాలసీ: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను ప్రకటించిన భారత రాష్ట్ర సమితి మరో కీలకమైన అంశంపై ప్రకటన చేసింది. తెలంగా నుంచి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి కోసం ప్రత్యేకంగా గల్ఫ్ పాలసీని తీసుకుని వస్తామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సిరిసిల్ల రోడ్ షోలో ప్రకటించారు. అధికారంలోకి రాగానే జనవరిలో గల్ఫ్‌పాలసీని అమలులోకి తీసుకుని వస్తామన్నారు. ప్రధానం గా గల్ఫ్‌లో ఉపాధి కోసం వెళ్లిన వారికి సైతం గల్ఫ్ భీమా కార్యక్రమాన్ని అమలు చేస్తామ న్నారు. రాష్ట్రంలో అమలవుతున్న రైతు భీమా మాదిరే రానున్న ప్రభుత్వంలో గల్ఫ్ ప్రవాసీలకు కూడా భీమా అందిస్తామన్నారు. ఈ గల్ఫ్ భీమా పథకం కింద ఐదులక్షల భీమా కవరేజ్ అందు తుందన్నారు. దీంతో పాటు గల్ఫ్ పాలసీలో భాగంగా ఇతర సంక్షేమ కార్యక్ర మాలను కూడా కలిపి సమగ్రమైన పాలసీని అమలులోకి తీసు కునివస్తామని మంత్రి కెటిఆర్ ప్రకటించారు.

# కాంగ్రెస్‌కు ఓట్లేయాలని ప్రభుత్వ పెన్షన్‌దారుల తీర్మానం

**హైదరాబాద్ (సికిందరాబాద్), నవంబరు 26 ప్రభాతవార్త:** ఈనెల 30 జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలంగాణ పెన్షనర్‌ల జేఏసీ నిర్ణయించినట్లు తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ కె. లక్ష్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 జరిగే ఎన్నికలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవని, రాష్ట్ర భవిషత్తును నిర్ణయించేవాని తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పెన్షనర్‌లు ఎంతో నిరుత్సాహంగా, నిరాశతో గడిపామని పేర్కొన్నారు. పెన్షన్‌లు సకాలంలో చెల్లించకపోవ డంతో పాటు మా సమస్యలను పట్టించుకోలేనది తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. గత పీఆర్‌సీ సిపార్సు చేసిన విధంగా తాము ఒక శాతం బేసిక్ పెన్షన్ మొత్తాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉండి, నగదు రహిత చికిత్సా సౌకర్యం కల్పించమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని. అనేకసార్లు అభ్యర్థించినా ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాలో కనీసం రెండు నిమిషాల సమయాన్ని కూడా ఇవ్వలేదన్నారు. మా సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల ప్రణాళికలో చేర్చాలని రాజకీయ పార్టీలను కోరామన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రం స్పదించి ముందుకు వచ్చిందన్నారు. జేఏసీ సభ్యులతో కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు సమావేశమై వారి ఎన్నకల ప్రణాళికలో చేర్చారన్నారు. కాబట్టి పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లువేసి గెలిపించాలని తీర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో కోర్ కమిటీ సభ్యులు సుధాకర్‌రావు, పాలకుర్తి కృష్ణమూర్తి, రాజేంద్రబాబు, భరత్‌రెడ్డి, కోచైర్మన్‌లు జ్ఞానేశ్వర్, కృష్ణప్రసాద్, నర్సింగ్ రావు, ఎంఎ బారి, ఎంఎ కరీం, శాంతప్ప, మహదేవ్, నాగేశ్వర్‌రావు, యాదగిరి, తులసి సత్యనారాయణ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో గెలిచే స్థానాలపై బిజెపి ప్రత్యేక దృష్టి

## ప్రధానితోపాటు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకుల రోడ్‌షోలు, బహిరంగ సభలు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలలో గెలిచి తీరాలని, అధికారం చేపడతామని బిజెపి నేతలు అంటున్నారు. అందులో ఈ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బిజెపి అగ్రనాయకత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తుంది. అందులో భాగంగానే రాష్ట్ర నేతలతో పాటు కేంద్రమంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు పాల్గొంటు న్నారు. దీనికి తోడు ప్రధానమంత్రి కూడా ప్రత్యేకంగా రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. ప్రచార ముగింపుకు సమయం చాలా తక్కువగా ఉండడంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. గడిచిన కొద్ది రోజులుగా ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణాపై దృష్టిసారించారు. అందులో భాగంగానే ఇప్పటికే పలుసార్లు రాష్ట్రంలో పర్యటనలు చేశారు. అంతేకాకుండా బహిరంగ సభలలో కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌పై, కాంగ్రెస్‌లపై విమర్శలు గుప్పిస్తున్నారు. అంతే కాకుండా తాము అధికారంలోకి వస్తే బిసి సిఎం అంటూ ప్రచారాన్ని ఉధృతంగా చేస్తున్నా రు. ప్రధానంగా రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ తదితర అంశాలను ప్రధానంగా ప్రచారం చేస్తున్నారు.

తాము అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేస్తామని ప్రకటించడంతో పాటు ఉచితంగా రామదర్శనం చేపిస్తామన్నారు. బిసి ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామంటూ ప్రచారం చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు కేంద్ర మంత్రులు అందరూ రాష్ట్రంలో పర్యటనలు చేస్తూనే ఉన్నారు. పటాన్‌చెరువులో ఉన్న బిజెపి అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ కోసం కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటించగా, ఇక ముషీరాబాద్‌లో ఉన్న పూసరాజు కోసం బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ప్రచారం నిర్వహించారు. రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. చిలకలగూడ నుంచి సీతాఫల్ మండి మీదుగా ప్రచారాన్ని కొనసాగించారు. కుత్బుల్లాపూర్ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిజాంపేటలో రోడ్ షో నిర్వహించారు. నిజామాబాద్‌లో ధన్‌పాల్ సూర్యనారాయణకు మద్దతుగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగా పాల్గొన్నారు.

రాష్ట్రంలో గెలిచే అవకాశాలు ఉన్న స్థానాలపై బిజెపి జాతీయ నాయకత్వం పూర్తిస్థాయిలో దృష్టిసారించింది. అందులో భాగంగానే ఒక్కొక్క నేతలు రెండు మూడు బహిరంగ సభలతో పాటు రోడ్ షోలు నిర్వహించి ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి అగ్ర నాయకత్వం దాదాపుగా తెలంగాణాలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నువ్వా నేనా అన్నట్లుగానే ప్రచారం సాగుతుంది. అంతేకాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడి సైతం మూడు రోజుల షెడ్యూల్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా మూడు షెడ్యూల్‌లు తెలంగాణాలోనే కేటాయించారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, స్కీముల పేరుతో కెసిఆర్ స్కాములకు పాల్పడ్డారంటూ, అవినీతి ప్రభుత్వం అంటూ ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వం అని, బిసి ముఖ్యమంత్రి అంటూ ప్రచారం నిర్వహిస్తూ తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25

## బీసీలంటే జగన్‌కు చులకన : మాజీ ఎమ్మెల్యే



శృంగవరపుకోట, నవంబర్ 26, ప్రభాతవార్త

బీసీలను సీఎం జగన్‌కు మొదటి నుంచి చులకనగా చూస్తున్నారని ఎస్.కోట టీడీపీ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆరోపించారు. ఆదివారం ఎసనకోటలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కోళ్ళ మాట్లాడుతూ బీసీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని ఎన్నికలు దగ్గరపడుతున్నాయని అందువల్ల సీఎం జగన్ బీసీలపై అమిత ప్రేమ చూపిస్తున్నారని ఆమె విమర్శించారు. బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులు 70 వేలు ఉన్నప్పటికీ భర్తీ చేయలేదని అలాగే ఉన్న చదువులు నామినేటెడ్ పదవులలో కూడా బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. వైసిపి రీజనల్ ఇన్‌చార్జిలు కూడా రెడ్డి, సామాజిక వర్గానికి జగనన కేటాయించేదని ఒక్క ఇన్‌చార్జి పదవి కూడా బీసీలకు ఇవ్వలేదని ఆమె తెలిపారు. ఇక ప్రతియేటా జాబ్ క్యాలెండర్స్ ఇస్తామనని మాట ఇచ్చి నిరుద్యోగ యువతను సీఎం జగన్ మోసం చేశాడని ఆమె మండిపడ్డారు. అలాగే 52 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి ఏమి ప్రయోజనమని ఏ ఒక్క దానికి నిదులు మంజూరు చేయలేదని దాని వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ఆమె తెలిపారు. ఈ మూడు రాజధానుల పేరిట సీఎం జగన్ రాష్ట్రాన్ని మూడు ముక్కలను చేశాడని ఇప్పటికీ మన రాజధాని ఏదో మని తెలియని దౌర్భగ్యం ఏర్పడిందని ఆమె తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అదికారంలోకి రావడం ఖాయమని వైసిపి నాయకులు కబ్జా చేసిన భూములను స్వాదీనం చేసుకుంటామన్నారు. ఇక టీడీపీ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి బీసీలే ఓడిస్తారని ఆమె తెల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, టీడీపీ నాయకులు బీశెట్టి అరుణ, రొంగలి రమణ, బీశెట్టి మోహన్, బి.బంగారునాయుడు, బి.రవీంద్రనాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో భారత రాజ్యాంగ దినోత్సవం

కురుపాం, నవంబర్ 26, ప్రభాతవార్త



బ్రిటీష్ పాలనలో అస్తవ్యవస్థంగమైన భారతదేశ అన్ని స్వతంత్రన ం అనంతరం నడిపించడంలో భారత రాజ్యాంగం కీలక భూమిగా పోషించిందని కురుపాం మండల విద్యాశాఖాధికారి ఎస్.సత్యనారాయణ అన్నారు. ఆదివారం భారతరాజ్యాంగ దినోత్సవం సందరభంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రనోపాధ్యాయులు టి.శంకరారరావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సత్యనారాయణ, రాజ్యాంగ నిర్మాతలు ఆయన బాబు రాజేంద్రప్రసాద్, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి, నివాళులు అర్పించారు. విద్యార్థులు రాజ్యాంగ పేరికలను చదవి వినిపించారు. ఈ సందర్భంగా ఎంఇఒ సత్యనారాయణ, హెచ్.ఎం శంకరరావు, ఉపాధ్యాయులు ఆకుల జగదీవ్వరరావు, సంతోష్‌కుమార్ తండా ప్రసంగించారు.

## అమ్మయ్య రేషన్ సరుకులు అందాయి...

వార్త ప్రభావం



సాలూరు, నవంబర్ 26, ప్రభాతవార్త

సాలూరు పట్టణ 23వ వార్డు రామకాలనీలో ప్రజలకు గత మూడు నెలలుగా రేషన్ అందక ఆవేదన చెందుతున్న విషయం ఈ మద్యన వార్త దినపత్రిలో డిప్యూటీ సీఎం వార్డులో రేషన్ సరుకులు కరవు అన్న శీర్షికకు రెవెన్యూ సిబ్బంది స్పందించారు. రెవెన్యూ సిబ్బంది హుటాహుటీన వారుదన ప్రజలకు రేషన్ ఇవ్వడం జరిగింది. ఆదివారం ఉదయం ప్రభుత్వ ప్రజాపంపిణీ రేషన్ సరుకుల మూడు వాహనాలతో అక్కడి చేరుకున్న సిఎస్‌డిటి రంగారావు, సిబ్బంది వార్డులో ఉన్న తెల్లరేషన్‌కార్డు లబ్దిదారులకు ఎవరికి రేషన్ అందలేదో ఆరా తీసి రేషన్ సరుకులు పంపిణీ న్విహించారు. తమ సమస్యను ఉన్నతాధిఆరుల దృష్టికి తీసుకెళ్ళిన వార్డు కౌన్సిలర్ లక్షోజికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది మూడు నాళ్ళ ముచ్చట కాకుండా ప్రతి నెల వార్డులో ఉన్న తెల్లరేషన్ కార్డుదారులందరికీ రేషన్ సరుకులు అందేవిధంగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను వార్డు కౌన్సిలర్ కోరారు.

## ఏజెన్సీలో రైతన్నలకు నిరాశ మిగిల్చిన వరిపంట

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 26, ప్రభాతవార్త



ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలు కారణంగా గిరిజన రైతన్నలు అప్పుల ఊబిలో మునిగిపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ వరిసాగులో వర్షభావ పరిస్థితులు అనుకూలించకపోవడంతో నష్టాలు పాలయ్యామని రైతన్నలు వాపోతున్నారు. వర్షధారంపైన సాగు చేసున్న వరి పంటలకు పొట్ట దశలో ఉండగా వర్షాలు అనుకూలించకపోవడంతో పంట దిగుబడి తగ్గిందని రైతన్నలు లబోదిబోమంటున్నారు. ఎకరాకు 35 బస్తాల నుంచి 40 బస్తాల వరకు దిగుబడి రావాల్సిందిగా సగం పంట మాత్రమే చేతికి అంది వచ్చిందని రైతన్నలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. కొన్ని మెట్టు ప్రదేశాలు అయితే సాగు చేసిన వరి పంటకు నీరు లేక పూర్తిగా డెబ్బతిన్నదని రైతనలు కన్నీరు పడుతున్నారు. చేమటోర్చి బ్యాంకు నుంచి అప్పులు ఓడి పెట్టుబడులు పెట్టిన తమకు పెట్టుబడులు కూడా రాకపోవడంతో పాటు వరే జీవనాధారంగా బతుకుతున్న తమకు జీవనాదారం కోల్పోయి బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను ఎలా తీర్చాలని మనస్థాపానికి గురయ్యామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు ఆదుకోవాలని గిరిజన రైతన్నలు కోరుతున్నారు. ఇప్పటికే పలు గిరిజన సంఘాల నాయకులు గుమ్మలక్ష్మీపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అధికారులకు వినతులు అందజేశారు.

## భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం

కొత్తవలస, నవంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని తాడివానిపాలెం, చింతలపాలెం గ్రామం నందు 74 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా చింతలపాలెం గ్రామం నందు అంబేడ్కర్ హెల్పింగ్ హ్యాండ్స్ బహుజన సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నవారు కొత్తవలస మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బోని రాంబాబు మీడియాతో మాట్లాడుతూ బారత రాజ్యాంగ ప్రత్యేకత కోసం ప్రపంచ మేదావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆలోచన విదానం కోసం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ కోశాధికారి రాజు, వైసిసి మాజీ సర్పంచ్, పల్లా బీష్మ, కె.అప్పారావు, మదుపాక సింహచలం, మదుమాస్టార్, ఎస్.నారాయణరావు, ఎం.దేముడు, కె.రాంబాబు, ఎస్.వాసుకుమార్, బి.ఆదాం, ఎల్.ఐ.సి ప్రసాద, బి.అపాపరావు, కె.అంజి, యూత్ సభ్యులు మహిలలు చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగం భారత రాజ్యాంగం

బొబ్బిలి, నవంబర్ 26, ప్రభాతవార్త



ప్రంచంలో అత్యున్నత రాజ్యంగం భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ రూపొందించారని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన్నలనాయుడు అన్నారు. ఆదివారం స్థానిక స్టేట్ బ్యాంకు కూడలిలో ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేదన్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. మన దేశ రాజ్యాంగదినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న రాజ్యంగం మరి ఏదేశంలో లేదనిని అన్ని మతాలు కులాలు ప్రజలు అన్నదమ్ములవలే కలసి మెలసి ఉంటున్నారనంటే అంబేద్కర్ రంచించిన రాజ్యాంగమే అనుటులో సందేహంలేదు. భారతరాజ్యాంగ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పరిపాలన సాగిస్తూన్నారనడంలో సందేమాంలేదని అన్నారు. ప్రతీ ఒక్కరకు విద్యా విధానంలో పెను మార్పులు తెచ్చి అంబేద్కర్ ఆశయ సాధనకు మన ముఖ్యమంత్రి నడుము బిగించారని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల చైర్మనసావు వెంకటమురళీకృష్ణారావు, పట్ణ పార్టీ అద్యక్షలు చొడిగంజి రమేష్‌నాయుడు తదితర పార్టీనాయుడు పాల్గొన్నారు.

## జగనన్న స్వచ్ఛ సంకల్పం : ఎంపీపీ ప్రతినిధి

బొబ్బిలి, నవంబర్ 26, ప్రభాతవార్త

జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా పక్కి గ్రామంలో ఎంపిపి ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు బుట్టలను పంపిణీ చేసారు. గ్రామీణ ప్రాంతాలకు ప్రజలకు పారిశుద్య సేవలందించే యందకు జగనన్న స్వచ్ఛసంకల్ప కార్యక్రమంలో బాగంగా సచివాయలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాలో ప్రజలు వ్యాదులు భారిన పడకుండా ప్రతీ ఇంటిక తడిచెత్త పొడి చెత్త బుట్టలో నింపి గ్రీన్ అంబాస్‌డార్లుకు అంద జేయ విధాం పక్కా చేపట్టాలని సచివాలయ సిబ్బందిక ఆదేశించారు. ఈకార్య క్రమంలో గ్రామ పెద్దలు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజ్యాంగ స్ఫూర్తితోనే సామాజిక న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి



విజయనగరం అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త

బారతరాజ్యాంగ స్ఫూర్తితోనే రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాధికారం కల్పించి సామాజిక న్యాయం చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్‌జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జిల్లాపరిషత్ కార్యాలయంలో ఉన్న బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వారికి అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సీఈఒ కె.రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రియాశీలక రాజకీయాల్లోకి సంచయిత?





పూసపాటి రాజ వంశానికి చెంది సంచయితా గజపతి రాజు క్రియాశీలక రాజకీయాల్లోకి రానున్నారని విశ్వసనీయ సమాచారం. త్వరలోనే ఆమె ప్రత్యక్షంగా రాజకీయ అరంగేట్రం చేయనున్నారని, ఈమేరకు రంగం సిద్ధమవుతోందని రాజకీయ వర్గాల్లో టాక్.. గతంలో మాన్సాస్ చైర్‌పర్సన్ పీఠాన్ని అధిరోహించి సర్వత్రా సంచలనం సృష్టించిన ఆమె ఇప్పుడు రాజకీయ రంగ ప్రవేశంతో ఉత్తరాంధ్రాలో మరోసారి హల్‌చల్ చేయబోతున్నారని చెబుతున్నారు. ఆమె రాజకీయ అరగేట్రం వెనుక పెద్ద కథే నడుస్తోందని పొలిటికల్

విజయనగరం, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి

సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. విశ్వసనీయ సమాచారం మేరకు, విశాఖను కేంద్రంగా చేసుకుని రాజకీయం నెరపుతున్న వైసీపీలోని ఒకరిద్దరు పెద రెడ్లు భారీ స్కెచ్ వేశారు. సంచయితను రాజకీయాల్లోకి తీసుకురావడం ద్వారా ఉత్తరాంధ్రాలో పూసపాటి అశోక్ గజపతి రాజు ప్రాభవానికి, ప్రభావానికి చెక్ పెట్టవచ్చని వారి వ్యూహం. ఇందులో భాగంగానే సంచయితను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పూర్వాశ్రమంలో ఆమెతో ఉన్న పరిచయాలతో ఈ దిశగా ఆ పెద రెడ్లు అడుగులు వేస్తున్నారు. దీనికి ముందుగా మాన్సాస్ మాజీ ఛైర్మన్, దివంగత పూసపాటి ఆనంద గజపతి రాజు కుమార్తె ఊర్మిళా గజపతి రాజుని రాజకీయం అరంగేట్రం చేయించాలని ఆ రెడ్లు భావించారు. ఆమె గనుక ఆసక్తి చూపిస్తే భీమిలి లేదా ఉత్తరాంధ్రాలోని ఏదో ఒక ప్రాంతం నుంచి ఆమెను పోటీ చేయించాలని సదరు పెద రెడ్లు భావించారు. ఈమేరకు ఆ పెద రెడ్లు ఊర్మిళా గజపతి రాజు, ఆమె తల్లి సుధా గజపతి రాజుతో వారికి సన్నిహితంగా ఉండే వారితో రాయబారం కూడా నెరిపారట. అయితే ఊర్మిళ ప్రస్తుతం లండన్‌లో చదువుకుంటున్నారు. ఆమెతో పాటు సుధా గజపతి రాజు కూడా వైసీపీకి చెందిన సదరు పెద రెడ్ల ప్రతిపాదనను నిర్ద్వందంగానే త్రోసిపుచ్చారు. అర్ధ బలం, అంగ బలం లేకపోవడంతో పాటు ఈ రొచ్చు రాజకీయాల్లో తాము మనలేమని, రాజకీయంగా మనుగడ సాగించలేమని ఆ ఇద్దరూ స్పష్టంగా చెప్పేశారు. దీంతో ఆ పెద రెడ్లు సంచయిత వైపు దృష్టి సారించారు. దూకుడుగా ఉండడంతో పాటు ప్రస్తుత సమకాలీన రాజకీయాలకు సరిగ్గా సూట్ అవ్వడమే కాకుండా దేనికైనా రెఢీ అనగలిగే సంచయితను భీమిలి లేదా మరో ప్రాంతం నుంచి పోటీ చేయించాలనే ఆలోచనతో వైసీపీ పెద్దలున్నారని సమాచారం. అయితే, ఈ వైసీపీ అగ్ర నాయకుల ఆలోచన, ప్రతిపాదన ఎంత మేరకు ఫలిస్తుందో, సంచయిత రాజకీయాల్లోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతారో లేదో వేచి చూడాలి.

## అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకు వెళ్ళాలి

### చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర పిలుపు

విజయనగరం అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త



ఆదివారం నాడు చిన్నశ్రీను స్వగృహంలో సిరిసహస్ర రేజింగ్ ప్యాలెస్ నుంచి విజయనగరం జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర వారి కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘన ంగా జరిగాయి. ముందుగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించే బాద్యత మన అందరిపై ఉందని అన్నారు. రాజ్యాంగ రూపకర్తగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వాలకు పెద్దపీట వేశారన్నారు. ప్రస్తుతం మన దేశంలో బడుగు, బలహీనవర్గాలకు రిజర్వేషన్లు ఆయన కృషి ఫలితమేనన్నారు. 1946 తేదీన భారతరాజ్యాంగం ఆమోదించబడిన రోజుని అందుకే ఈ రోజు జరుపుకొంటున్నామని ఆమె తెలిపారు.

## రాజ్యాంగాన్ని రక్షించాలంటే వైకాపాను గద్దె దించాలి :

### జనసేన నేత గురాన అయ్యలు




విజయనగరం అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త

వైకాపా సర్కార్‌ను ఓడిస్తేనే రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని ప్రభుత్వం వ్యతిరేకశక్తులన్నీ అందరూ ఒకటవ్వాలన్న అవశ్యతక ఉందని గురాన అయ్యలు అన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంలో ప్రజాపాలన రావాలి, సైకో పాలన పోవాలని నినాదాలు చేశారు. అనంతరం అయ్యలు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా గద్దె దించకపోతే రాజ్యాంగ మనుగడకే ప్రశ్నార్థకమవుతుందన్నారు. ప్రశ్నించే గొంతుకులపై ఈడీ, సిఐడి దాడులు పరిపాటిగా మారాయన్నారు. రాజ్యాంగ బద్ధంగా పని చేయాలన్సిన దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని మండి పడ్డారు. రాష్ట్రంలో రాజారెడ్డి పాలన పోయి, అంబేడ్కర్ పాలన కావాలన్నారు. అధికారంలోకి వచ్చి ప్రజావేదకను కూలదోయక పోవడం అరాచకాలతో సాగుతుందని ఆరోపించారు. వైసిపి ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా కలిసి ముందుకెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం, విజయనగరం నియోజకవర్గ జనసేన నాయకులు ఆదాడ మోహనరావు, పీతాల లక్ష్మి, దుప్పాడ జ్యోతి, ఏంటి రాజేష్, పి.సతీష్, జి.మహేష్, కె.సాయి మధు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల కోసం పని చేస్తుంది

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్



విజయనగరం అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ బడుగ, బలహీన వర్గాల కోసం నిరంతరం పని చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీనఅధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్ అన్నారు. ఆదివారం రాజాం కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసెడింట్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పర్యటించి కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపేందుకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రాజాం నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి బూత్‌కమిటీలు, మండల కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత కమిటీలకు ఆదేశాలు జారీ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచిరోజులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజాం మండలాధ్యక్షుడు నాయుడు, సంతకవిటి మండలాధ్యక్షుడు, గణేస్, వంగర మండలాధ్యక్షుడు సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెట్టంగిలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ

గుర్ల, నవంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని తెట్టంగి, పోలయివలస గ్రామాల్లో ఆదివారం బాబుష్యూరిటీ భవిష్యత్‌కు కార్యక్రమం జరిగింది. తెలుగుదేశంపార్టీ పిలుపు మేరకు నియోకజవర్గ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున ఆదేశాను సారం యూనిట్ ఇన్‌చార్జి నాగుల పల్లి నారాయణరావు ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్ళి రాబోయే రోజుల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే మీ కుటుంబసభ్యులకు వచ్చే ప్రయోజనాలను వివరించారు. ఈ మేరకు బాబు ష్యూరిటీ బవిష్యత్ గ్యారంటీ బాండ్‌లను పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో యుయునేత వెన్నె బాస్కరనాయుడు, మండల ఐటీడిపి అధ్యక్షుడు జమానా అప్పలనాయుడు, బూత్ ఇన్‌చ్జా గేదెల లక్ష్మనాయుడు, గేదెల సూరినాయుడు, జిలకుల బీసీ మెంబర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ...



రామభద్రపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ గ్రామంలో కర్నివీధి, కురాకుల వీధిలో నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా పట్టివేత.. వ్యక్తి అరెస్ట్



శృంగవరపుకోట, నవంబర్ 26, ప్రభాతవార్త

అక్రమంగా నాటుసారా కలిగి ఉండటంతో ఒక వ్యక్తిని అరెస్టు చేశామని ఎస.కోట ఎస్ఈబీ సి.ఐ ఎస్ దర్మారావు తెలిపారు. ఇందుకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్.కోట ఎస్ఈబీ పరిధిలో జామి మండల కనకలవారి కళ్ళాలలో ఎస్.కోట ఎస్ఈబీ, జిల్లా డీటిఎస్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించామని ఈ దాడులలో గండ్రేటి రమణ అనే వ్యక్తి యాభై నాటుసారా ప్యాకెట్లతో పట్టుబడ్డారని సిఐ దర్మారావు తెలపిఆరు. ఈ దాడులలో ఎస.కోట ఎస్ఈబీ ఎస.ఐ రమ్యశ్రీ, టీడీఎఫ్ ఎస్.ఐ ఇబ్రహీం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం పట్టణంలో ప్రాపర్టీ ఎక్స్‌పో



విజయనగరం అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త

క్రడాయి ప్రాపర్టీ ఎక్స్‌పో ఓ మంచి కార్యక్రమని గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ఈ సంస్థ మంచి స్పందన లభించిందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. క్రడాయి సంస్థ అనగానే దేశంలో మంచి నిర్మాణ సంస్థగా పేరుగాంచిందని అదే విధంగా విజయనగరంలో కూడా ఆ నమ్మకాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. సంస్థతో మంచి అనుబంధం ఉందని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా మీ వెన్నంటే మేము ఉన్నామన్నారు. మీకు ఉపయోగపడే విధంగా మేము పని చేస్తున్నామని మారుమూల ప్రాంతం సైతం రహదారులు, కాలువలు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నందున మీ ప్రాపర్టీ కొనేందుకు వచ్చిన వారు చుట్టు పక్కల వారిని అడిగి మరీ కొనుగోలు చేసుకోవచ్చున్నారు. మేము మౌళిక సదుపాయాలు అందజేయడంలో ముందుంటున్నానన్నారు. మీ వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందుతాయని గర్వకారణంగా ఉందన్నారు. క్రడాయి సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్, పలువురు క్రడాయి సంస్థ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## అశోక్ గజపతిరాజును కలిసిన తెదేపా మాజీ అధ్యక్షులు కర్రోతు వెంకట నర్సింగరావు



విజయనగరం అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త

నగర తెలుగుదేశంపార్టీ మాజీ అధ్యక్షుడు కర్రోతు వెంకట నర్సింగరావుని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ మాడుగుల నియోజకవర్గ పరిశీలకునిగా నియమించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన ఆదివారం బంగ్లాకు వచ్చి పార్టీ పొలిట్‌బ్యూరోసభ్యుడు అశోక్‌గజపతిరాజును కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సతన్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి రవికుమార్, కర్రోతు రాధామణితో పాటు గాజులరేగకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెట్టంగిలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ



విజయనగరం అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త

నగర అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. ఆదివారం 43వ డివిజన్ వుడా కాలనీ ఫేజ్ 2లో పబ్లిక్ పార్క్ శిథిలావస్థలో ఉన్న నేపథ్యంలో దానిని బాగు చేసేందుకు ఆదివారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పెద్దలు పార్కులో అడిగిన సదుపాయాలు ఒక్కొక్కటిగా తెలిపారు. అందులో భాగంగా స్టేజ్, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్‌వాల్, రీడింగ్ రూమ్, షెటిల్‌కోర్టు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైట్లు ఓపెన్ జీఎం, కిట్స్, ప్లే గ్రౌండ్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరిన మేరకు వెంటనే సంబంధిత అధికారులను పిలిచి టెండర్లను పిలిచి తొందరలోనే పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నెల రోజుల్లో కార్యక్రమాలన్నీ పూర్తి చేసే విధంగా చర్యలు చేపడతామని ఆ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సత్యవతి, ప్రెసిడెంట్ వంతరాం సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వం హయాంలో బీసీలకు పెద్దపీట

### తెదేపా బీసీ సెల్ నాయకుడు కంది మురళీనాయుడు

విజయనగరం అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేశారని జిల్లా తెలుగుదేశంపార్టీ బీసీసెల్ నాయకుడు కంది మురళీ నాయుడు అన్నారు. ఆదివారం విజయనగరం నియోజకవర్గం బీసీసెల్ సమావేశం అశోక్‌బంగ్లాలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి బీసీలకు అన్యాయం చేస్తోందన్నారు. బీసీలంటే ఏ పార్టీకైనా వెన్నుముకలా నిలబడి ముందుండి నడిపిస్తారని అలాంటి వారికి రాజకీయంలో ప్రాధాన్యత కల్పించి మంత్రిపదవులతో పాటు పార్లమెంటు స్థానాలు కూడా సమపాళ్లలో కేటాయించిన ఏకైక నాయకుడు చంద్ర బాబునాయుడు మాత్రమే నని అన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బీసీలకు మొండి చూపారనడంలో అనేక సాక్ష్యాలు ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో కొల్లు రవీంద్ర, అచ్చెంనాయుడు, మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు చెప్పుకుంటూ పోతే బీసీలకు సముచిత స్థానం కల్పించిన నాయకుడు చంద్రబాబేనని అన్నారు. ఇప్పటి ప్రభుత్వం బీసీలపై కపట ప్రేమ చూపిస్తోందని తమ సామాజిక వర్గానికే అధిక సీట్లు మంత్రి పదవులు అందజేసిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డేనని పేర్కొన్నారు. ప్రజలంతా బీసీలవైపే ఉన్నారన్నది జగన్మోహన్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు. బీసీ నాయకులు కోండ్రు శ్రీనివాసరావు, ముద్దాడ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## తెలుగు దేశంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

### టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ కో-ఆర్డినేటర్ రవిశేఖర్

నెల్లిమర్ల, అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త



తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ పోల్ మేనేజ్‌మెంటు సమన్వ యకర్త సువ్వాడ రవిశేఖర్ అన్నారు. మండలం లోని వల్లూరు పంచాయతీ బొద్దపేట గ్రామంలో ఆదివారం బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రవిశేఖర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి ముద్రించిన భవిష్యత్తుకు గ్యారంటీ బాండ్లను పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోనే కాకుండా సమీప పొలాల్లో కూడా పర్యటించి రైతులను కలుసుకున్నారు. వారికి తెలుగుదేశం పార్టీ ఆశయాలు, సంక్షేమ పాలన మ్యానిఫెస్టో గురించి రవిశేఖర్ వివరించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరు సన్నద్దం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ మొంగం శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకుడు పంచాది జగన్నాధం, ఉపసర్పంచ్ తలచిట్ల మహలక్ష్మినాయుడు, బూత్ ఇన్‌చార్జ్ పాలవలస పాపినాయుడు, పార్టీ నాయకులు రామునాయుడు, పున్నాన రమణ,పెంటయ్య పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 5:46 AM Page 1



# తాతయ్య, నానమ్మలే నాకు స్ఫూర్తి: నందమూరి జయకృష్ణ

నందమూరి జయకృష్ణ బసవతారకరామ క్రియేషన్స్‌ప్రొడక్షన్ నెంబర్1గా తన కుమారుడు చైతన్యకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ నిర్మించిన సీల్‌డ్ఞ్ ఎమోషనల్ థ్రిల్లర్ బ్రీత్.. ఈ చిత్రానికి వంశీ కృష్ణ దర్శకత్వం వహించారు. డిసెంబర్ 2న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది.. నందమూరి కుటుంబ సభ్యులు ఈ వేడుకలో అతిథులుగా హాజరయ్యారు.. నందమూరి చైతన్య కృష్ణ మాట్లాడుతూ, నందమూరి అభిమానులందరికీ పేరుపేరునా హృదయపూర్వక నమస్కారాలు అనితెలిపారు. తాతగారు నందమూరి తారక రామారావు, నానమ్మ బసవతారకం నాకు స్ఫూర్తి అన్నారు. వారి ఒడిలో పెరిగానని, వారి ఆశీస్సులతో బసవతారకరామ క్రియేషన్స్ బ్యానర్ పెట్టి పరిశ్రమలోకి అడుగుపెడుతున్నానని అన్నారు. నాన్నగారు మంచి కథతో సినిమాచేయమని చెప్పారని, దర్శకుడు వంశీకృష్ణగారు చెప్పిన కథ నచ్చిందన్నారు.. మంచి సందేశంతో సమాజానికి అవసరమైన కథ అన్నారు. దాదాపుగా అందరూ కొత్తవారు నటించారని, చాలా అద్భుతంగా చేశారన్నారు. తప్పకుండా ఈచిత్రం అందరినీ అలరిస్తుందన్నారు. కార్యక్రమంలో లోకేశ్వరి, మాధవి మణి, నందమూరి మోహన రూప, శ్రీనివాస్ గారపాటి,. నందమూరి జయకృష్ణ, నందమూరి రామకృష్ణ, నందమూరి మోహనకృష్ణ, దర్శకుడు వంశీ ఆకెళ్ల, వైదిక సెంజలియా మాట్లాడారు.




# నేటి సమాజానికి ప్రతిబింబమే..

జర్నలిస్టుగా పనిచేస్తున్న రోజుల్లో నేను నిర్మాతగా మారతానని,, పైగా అవార్డులు అందుకున్న 'కాలం మారింది' వంటి చిత్రాన్ని నిర్మిస్తానని కలలో కూడ అనుకోలేదని సీనియర్ జర్నలిస్టు, నిర్మాత వాశిరాజు ప్రకాశం అన్నారు.. యాభై ఏళ్లుదాటినా నేటికీ ఈ సినిమా తెలుగు చలన చిత్ర కావ్యంగా నిలవటం ఆనందంగా, గర్వంగా ఉందని ఆయన పేర్కొనానన్నరు. కళాతపస్వి కె.విశ్వనాద్ దర్శకత్వంలో శోభన్‌బాబు, శారద జంటగా నటించిన ఈచిత్రం 1972లో విడుదలై విశేష ప్రేక్షకాదరణతో శతదినోత్సవం జరుపుకుందన్నారు.. గాంధీ భావజాలానికి అనుగుణంగా నాటి పరిస్థితుల నేపథనయంలో సినిమా తీసినప్పటికీ నేటి సమాజానికి ప్రతిబింబంగా నిలిచిన ఈచిత్రం గురించినిర్మాత వాశిరాజు ప్రకాశం మాట్లాడారు. ఈ కథని నందమూరి తారకరామారావుకి చెప్పటానికి వెళ్తే ఈసినిమా తీయవద్దని సలహా ఇచ్చారన్నారు. ఆ తర్వాత అక్కినేని దగ్గరకి వెళ్తే పూలరంగడు సినిమాతో బిజీగా ఉన్నానని చెప్పారనానన్నరు. నిరాశ , నిస్పృహలతో ఉన్న సమయంలో ఈ కథ నచ్చి కె.విశ్వనాథ్ తానే డైరెక్టు చేస్తానని చెప్పారనానన్నరు. శోభన్‌బాబు, శారద, గుమ్మడి,అల్లు రామలింగయ్య , చంద్రమోహన్, అంజలి ఇలా అందరూ ఎంతో సహకారం అందించారని అన్నారు. రచయిత బొల్లిముంత శివరామకృష్ణ అందించిన సాహిత్యం నాటికీ నేటికీ ఒక పాఠ్యగ్రంథమే అన్నారు. చెన్నైలోని అశోకా హోటల్‌లో జరిగిన ఈసినిమా శతదినోత్సవానికి నాటి తారలందరూ విశేషంగా తరలివచ్చి ఓ పెద్ద పండుగల జరగటం ఇప్పటికీ నాకు బాగా గుర్తు అని వాశిరాజు అప్పటి స్మృతులను పంచుకున్నారు.



# మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ 'మట్కా' విశేషాలు

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ త్వరలో తిరిగి యాక్షన్ లోకి దిగుతున్నారు.. పలాస ఫేమ్ దర్శకుడు కరుణకుమార్‌తో కలిసి తన తొలి పాన్‌ఇండియన్ చిత్రం మట్కా రెగ్యులర్ షూట్‌ను ప్రారం భించేందుకు సిద్ధంగా ఉన్నారు.. వైర ఎంటర్‌టైన్ మెంట్స్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందంరెడ్డి తీగల భారీఎత్తుని నిర్మించనున్న ఈ చిత్రం డిసెంబర్ నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.. ప్రీప్రొడక్షన్ ఫార్మాలిటీస్‌తో టీం బిజీగా ఉంది.. 1958-1982 మధ్య జరిగే కథ కావటంతో 50, 80ల మధ్య వాతావరణాన్ని రిక్రియేట్ చేయటానికి భారీ సెట్‌లు రూపొందించారు.. యావత్ దేశాన్ని కదిలించిన యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కనున్న ఈ కథ వైజాగ్‌నేపథ్యంలో సాగుతుంది.. హైదరా బాద్‌లో ఓల్డ్ వైజాగ్ సిటీని తలపించే భారీ సెట్‌ను నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు ఉంటాయి.. నలుగురు ఫైట్ మాస్టర్లు యాక్షన్‌ను పర్యవేక్షిస్తారు. 24 ఏళ్ల స్పాన్ కలిగిన కథలో వరుణ్‌తేజ్ నాలుగు విభిన్నగెటప్‌లతో కన్పించనున్నారు. వరుణ్‌తేజ్ సరసన నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఈచిత్రం తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# 'గీతాంజలి మళ్లీ వచ్చింది'. శరవేగంగా చిత్రీకరణ...

హారర్ కామెడీ జోనర్‌లో అంజలి ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్‌బస్టర్ గీతాంజలిను అంత తేలిగ్గా ఎవరూ మర్చిపోలేరు.. తెలుగు చిత్ర పరిశ్రమలో హారర్‌కామెడీ జోనర్‌లో గీతాంజలి మూవీ ఓ ట్రెండ్ సెట్ చేసింది.. ప్రతీకార జ్వాలతో మళ్లీ వచ్చేస్తోంది.. గీతాంజలి అంటూ సీక్వెల్‌ను స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే... గీతాంజలి మళ్లీ వచ్చింది అనే పేరుతో సీక్వెన్‌ను తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ రైటర్ ప్రొడ్యూసర్ కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెల్‌ను ఎంవీవీ సినిమా,



కోన ఫిల్మ్ కార్పొరేషనన సంస్థలపై ఎంవివి సత్యనారాయణ, జీవి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. అచ్చ తెలుగు అమ్మాయి అంజలి నటిస్తున్న 50వ సినిమా ఇది.. తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. గీతాంజలి సినిమా ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే సీక్వెల్ స్టార్ అవుతుంది. కొరియోగ్రాఫర్ శివ తుర్లపాటిని డైరెక్టర్‌గా ఈచిత్రంతో పరిచయం చేస్తున్నారు. ఇప్పటి వరకు80శాతం షూటింగ్ పూర్తయింది.. ఊటీలో ఓ షెడ్యూల్‌ను చిత్రీకరించాల్సి ఉంది.. ఆ షెడ్యూల్‌తో షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. వచ్చే ఏడాది ప్రారంభంలో దక్షిణాది భాషల్లో విడుదల చేసేలాప్లాన్ చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.




# తిరువీర్ హీరోగా కొత్త చిత్రం పోస్టర్

చక్కటి హావభావాలు, నటనతో యాక్టర్‌గా తనదైన ముద్ర వేసుకున్న తిరువీర్.. పరేషాన్, జార్జ్‌రెడ్డి, పలాస 1978 , మసూద వంటి వైవిధ్యమైన చిత్రాల్లో నటించి మెప్పించిన సంగతి తెలిసిందే. ఈసినిమాల్లో పెర్ఫామెన్స్ పరంగా మెప్పించిన తిరువీర్ సినీ ఇండస్ట్రీలో ప్రశంసలు అందుకున్నారు.. ప్రస్తుతం మల్టిపుల్ ప్రాజెక్ట్సుతో తిరువీర్ బిజీగా ఉన్నారు.మరిన్ని డిఫరెంట్ ప్రాజెక్ట్సు , పైప్‌లైన్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో తిరువీర్ కొత్త సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.. మూవీ షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై సాయిమహేష్ చందు, సాయి శశాంక్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజ్ విరాజ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు.. .ద్రిష్టి తల్వార్ హీరోయిన్‌గా నటిస్తోంది.. రెండు వేర్వేరు ప్రపంచాలు కలయికగా యూనిక్‌నెస్‌తో కాన్సెప్ట్ పోస్టర్ ఆకట్టుకుంటోంది.. డార్క్ కామెడీ జోనర్‌లో ఔట్‌అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ప్రేక్షకులను మెప్పిస్తుందని నిర్మాతు తెలిపారు. తిరవీర్ మరో విలక్షణమైన పాత్రలో మెప్పించనున్నారు.. త్వరలో షూటింగ్ జరుపుకోనున్న ఈసినిమా టైటిల్ ఇంకా ఖారారు కాలేదు.. ఈచిత్రానికి సంబంధించిన వివరాలను త్వరలో తెలియజేస్తా మని మేకర్స్ తెలిపారు.



# 'జోరుగా హుషారుగా'

బేబి చిత్రంలో బాలనటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న యూత్‌ఫుల్ హీరో విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా... పూజిత పొన్నాడ హీరోయిన్... అనుప్రసాద్ దర్శకుడు..శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్‌ఎల్‌పి పతాకంపై నిరీష్ తిరువీధుల నిర్మిస్తున్నారు.. యూత్‌ఫుల్ అండ్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం డిసెంబర్15న విడుదల కానుందని నిర్మాత నిరీష్ తిరువీధుల తెలిపారు. ఇందుకు సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశాడు.. నిర్మాత మాట్లాడుతూ, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోందన్నారు.. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చిందని తెలిపారు. సినిమాలో అందర్నీ ఆకట్టుకునే వినోదం కూడ ఉంటుందన్నారు.. చిత్రం చూసిన ప్రతిఒక్కరూ ఓ మంచి సినిమాచూశామనే అనుభూతికి లోనవుతారన్నారు. ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ గారి సహకారంతో చిత్రాన్ని డిసెంబర్ 15న విడుదల చేస్తున్నామని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, ఈచిత్రంలో విరాజ్ అశ్విన్‌ను కొత్తగా చూస్తారన్నారు. ఆయన పాత్రలో మంచి ఎనర్జీ ఉంటుందన్నారు. బేబి చిత్రంతో యూత్‌కు దగ్గరైన విరాజ్ ఈచిత్రంతో వారికి మరింత చేరువ అవుతారన్నారు.. కొత్తదనం ఆశించే ప్రతి ఒక్కరికీ మా చిత్రం తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.



# బ్రాండ్‌ను రీలాంచ్ చేస్తున్న విజయ్ దేవరకొండ

స్టార్ హీరోగా సక్సెస్‌ఫుల్ మూవీస్ చేస్తూ ఇండియా వైడ్‌గా ప్రేక్షకుల అభిమానం పొందుతున్న విజయ్‌దేవరకొండ.. స్టార్‌గా కొనసాగుతూనే ఫ్యాషన్ పట్ల తనకున్న ఇష్టాన్ని తన సొంత రౌడీ క్లాత్ బ్రాండింగ్ ద్వారా చూపిస్తున్నారు. తన ఫ్యాన్స్ ను రౌడీస్ అంటూ విజయ్ ప్రేమగా పిలుస్తారనే సంగతి తెలిసిందే.. ఇపుడాయన రౌడీ ఇండియన్ స్ట్రీట్ కల్చర్ పేరుతో రీ లాంచ్ చేస్తు న్నారు. డిసెంబర్‌లో రీలాంచ్ కానుంది..



# యాక్షన్ ప్యాక్ మూవీగా 'డాన్ 360'

డాన్ 360 ఒక మొబైల్ యాప్‌తో రౌడీలను బుక్ చేసుకోవచ్చు..అనే కాన్సెప్ట్‌తో ఫుల్ యాక్షన్ ప్యాక్ మూవీగా మన ముందుకు రాబోతోంది.. దీనికి సంబందించిన ట్రైలర్ ఈవెంట్‌లో మూవీటీం పాల్గొని మంచి సక్సెస్‌అవ్వాలని కోరుకున్నారు.. మా సినిమా కాన్సెప్ట్ నచ్చి ఈసినిమాలో నటించిన శ్రీకాంత్ అయ్యంగార్, అర్చన్‌అనంత్, సతీష్‌పారిపల్లి గార్లకు కృతజ్ఞతలు అని తెలిపారు. అలాగే హాజరైన రామకృష్ణగౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.దర్శకుడు, హీరో భరత్ కృష్ణ మాట్లాడుతూ, ఒక కొత్త కాన్సెప్ట్‌తో తాను రాసుకున్న కథను సినిమాగా తీసుకొస్తున్నానని అన్నారు. చిన్న సినిమా పెద్ద సినిమాల అని లేకుండా తెలుగు ప్రేక్షకులు కొత్తదనం ఉంటే కచ్చితంగా ఆశీర్వదిస్తారనే నమ్మకం ఉందన్నారు. కథ చెప్పగానే నచ్చి మా మూవీని ప్రోత్సహించి నటించిన శ్రీకాంత్ అయ్యంగార్‌కు ధన్యవాదాలు అని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ ప్రియా హెగ్దే, సతీష్ పారిపల్లి, తదితరులు మాట్లాడారు.



# సుధీర్‌బాబు 'హరోం హర'

హీరో సుధార్‌బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్‌ఎస్‌సి బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సుధీర్‌బాబుకు ఇది అత్యంత భారీ బడ్జెట్ మూవీ.. తాజాగా ఈచిత్రం టీజర్ అప్‌డేట్‌ను మేకర్స్ అందించారు. హరోం హర పవర్ ఆఫ్ సుబ్రహ్మణ్యం టీజర్ నవంబర్27న విడుదల కానుందని తెలిపారు.. ఈమేరకు అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.. ఈచిత్రంలో మాళవిక శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. సునీల్, అక్షర కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్‌కు మంచి స్పందన వచ్చింది. చిత్తూరుజిల్లా కుప్పంలో 1989 నాటి నేపథ్యంలో సాగే హరోం హర కథలో సుధీర్‌బాబు కుప్పం యాసలో డైలాగులు పలకనున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.



## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

### మూడు జిల్లాల ప్రత్యేక నోడల్ అధికారి తారక ప్రసాద్



రణస్థలం, నవంబర్ 26, ప్రభాతవార్త

కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతీ గ్రామ పంచాయతీల్లో అవగాహన కల్పించాలని మూడు జిల్లాల ప్రత్యేక నోడల్ అధికారి తారక ప్రసాద్ సూచించారు. ఆదివారం మండలంలోని కోటపాలేం, కొచ్చెర్ల గ్రామ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మూడు జిల్లాల ప్రత్యేక నోడల్ అధికారి తారక ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న 17పథకాలపై ప్రతీ గ్రామంలో అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ పథకాలకు అర్హులుగా ఉన్న వారికి మంజూరు చేయాలని ఆయన సూచించారు. ఈ పథకాలపై ప్రతీ గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఆదివారం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు డిసెంబరు 12వరకు రోజుకు రెండు పంచాయతీల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జెడ్పీ సిఈఓ ఆర్ వెంకటరమణ మాట్లాడుతూ గడిచిన పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో వివరించేందుకు ప్రత్యేకంగా ఎనిమిది ఐసిఈ వ్యాన్లను ఏర్పాటు చేశారని, ఈ వ్యాన్లు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పథకాలపై ప్రచారం చేస్తాయన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గోడపత్రికను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడీ విద్యాసాగర్, డెప్యూటీ జిల్లా వైద్యాధికారి ఎమ్ అనురాధ, మండల ప్రత్యేకాధికారి బి దుర్గారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్‌వి రమణమూర్తి, సిడిపిఓ ఝాన్సీ, ఎపిఎమ్ వెంకటరత్నం, పాతర్లపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి కష్ణచైత్య, కోటపాలేం సర్పంచ్ గొర్లె జగదీశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

## సంచాంలో రెండు పూరిళ్లు దగ్ధం



రణస్థలం, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలంలో సంచాం గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో మీసాల అప్పమ్మ, కెల్ల నారాయణమ్మకు చెందిన పూరిల్లు దగ్ధమయ్యాయి. ఆగ్ని ప్రమాదం సంబవించిన సమయంలో బాధితులు కూలి పనులకు వెళ్లి పోవడంతో ఈ ప్రమాదంలో నగదు, బంగారంతో పాటు విలువైన పత్రాలు, నిత్యవసర సరుకులు, దుస్తులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ప్రమాద సంఘటన తెలుసుకున్న గ్రామ రెవెన్యూ అధికారి బడివాడ శంకరరావు సంఘటన స్థలానికి చేరుకొని రెవెన్యూశాఖ తరుపున తక్షణ సహాయంగా బాధితుల ఒక్కొక్కరికి పది కేజిల బియ్యాన్ని అందజేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.4లక్షలు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని గ్రామస్తుల అంచనా.

## అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతి



బూర్జ, నవంబర్ 26, ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం చాలా గొప్పదని వాటిని గౌరవిస్తూ ప్రతి ఒక్కరు ఉసరించాలని సర్పంచ్ కొరికాన వెంకటశివసాయి, సీతారామరాజు అన్నారు. ఆదివారం ఏపీ పేటలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సమాన హక్కులు, సమన్యాయం కల్పించే విధంగా ఉన్నాయన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూ భారతదేశ పురోగతికి మనమంతా సహాయ పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్మూర్తి, ఉపసర్పంచ్ రాము, తెలుగుదేశం పార్టీ నాయకుడు దవడ శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు సభ్యులు దళిత నాయకులు పాల్గొన్నారు. అలాగే సింగన్నపాలెం సర్పంచ్ తులగాపు సుజాత శ్రీనివాసరావు, ఓవిపేటలో వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, సర్పంచ్ మెట్ట అమ్మజమ్మ, పాలవలసలో సర్పంచ్ జల్లు అంబుజాక్షి, బాలరాంనాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. మరికొన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వీఆర్వో మౌనికకు మంత్రి ధర్మాన నివాళులు

### అవయవదానం చేసేందుకు ముందుకొచ్చిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ధర్మాన



శ్రీకాకుళం, నవంబర్ 26, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వీఆర్ఓ (రైతుబజారు సచివాలయం) మౌనిక మృతి చెందడంపై రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ఆమె బ్రెయిన్ డెడ్ కావడంతో అవయవ దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చిన వైనం తెలుసుకుని ఆ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో కూడా గొప్ప స్ఫూర్తిని చాటిన వైనం అందరికీ ఆదర్శనీయమని, మౌనిక చనిపోయాక కూడా మరికొందరి రూపంలో జీవించి ఉంటారని తెలిపారు. గ్రీన్ ఛానెల్ ద్వారా ఆమె గుండెను తిరుపతికి తరలిస్తున్నారని తెలుసుకుని ఇంతటి దుఃఖంలోనూ తోటి వారిని ఆదుకోవాలన్నా గొప్ప సంకల్పం ఉన్న ఆ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామన్నారు.

## ఎచ్చెర్లలో నేడు జరుగు సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలి

### పార్టీ శ్రేణులకు కృష్ణదాస్ పిలుపు



నరసన్నపేట, నవంబర్ 26, ప్రభాతవార్త

ఎచ్చెర్లలో సోమవారం నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి, మంచి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా నడుస్తేనే సామాజిక సాధికార బస్సుయాత్ర లక్ష్యమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సిఎం వైఎస్ జగన్ ఎంతో మేలు చేస్తున్నారని, వారందరినీ కలుసుకునేందుకు ఈ బస్సుయాత్ర దోహదపడుతుందన్నారు. ఈ యాత్రకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు అన్నీ పూర్తయ్యాయని, పార్టీ శ్రేణులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకుని చిలకపాలెంలో జరిగే భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున జన సమీకరణకు బాధ్యతలు పంచుకోవాలని కృష్ణదాస్ కోరారు.

## భారతీయ ప్రజానీకానికి రక్షణ వలయంగా నిలుస్తున్న భారత రాజ్యాంగం

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, నవంబర్ 26, ప్రభాతవార్త

భారతీయ పౌరులకు, భారతీయ పౌరసమాజానికి రక్షణ వలయంగా నిలుస్తున్న భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. దేశ సుస్థిర మనుగడకు రాజ్యాంగం పీఠిక ఆధారమని ఆ రాజ్యాంగానికి రూపకల్పన చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను దేశం ఎన్నటికీ ఆయన్ని మరువదని సభాపతి పేర్కొన్నారు. అణగారిన వర్గాల నుంచి అగ్రవర్ణాల వరకు భారతీయ పౌరులు అందరూ సమానులే అని భారత రాజ్యాంగం పేర్కొంటుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన విధానానికి రాజ్యాంగం దర్పణంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో, ఆయన ఆశయాలను అనుసరించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ సర్కార్ అడుగులు వేస్తుందన్నారు. ఆదివారం పట్టణంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ పీఠిక లక్ష్యాన్ని సభాపతి గుర్తు చేశారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ మహోన్నత ఆశయంతో రాజ్యాంగానికి రూపకల్పన చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను దేశం ఎన్నటికీ మరువదని అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125వ జయంతి పురస్కరించుకుని 2015వ సంవత్సరం నుంచి భారత రాజ్యాంగాన్ని దత్తత చేసుకున్న నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి నారాయణరావు, బగాది నారాయణమూర్తి, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, సాదు చిరంజీవి, చిన్నారావు, పొన్నాడ చిన్నారావు, విజయ్,పాడురు శ్రీనివాసరావు, బొడ్డేపల్లి రమణమూర్తి, బొడ్డేపల్లి రాజు, బాడాన సునీల్ తదితర వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టడం చట్టరీత్యా నేరం

టెక్కలి, నవంబర్ 26, ప్రభాతవార్త

బాల, కౌమార కార్మికుల రక్షణ మాసోత్సవ పునరావాస ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ఇన్‌చార్జ్ చైర్మన్, మండల న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు డి.వి.వివేకానంద అధ్యక్షతన సహాయ కార్మిక అధికారి ఆర్.రాధాకుమారి సమక్షంలో టెక్కలి పట్టణంలోని పలు దుకాణాలు తనిఖీ చేసి దుకాణ యజమానులకు బాల మరియు కౌమార కార్మికులను దుకాణాలలో పనివారిగా పెట్టడం చట్టరీత్యా నేరమని అందుకు యజమానులకు తగు శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం, టెక్కలి అధ్యక్షులు డి.వి.వివేకానంద, కార్యదర్శి బాలకృష్ణ, న్యాయవాదులు రాజేశ్వరరావు, ఆనందరావు, గోవింద్, ఎహెచ్‌టియు ఎస్సై కేశవరావు, చైల్డ్‌లైన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముఖ లింగేశ్వర సామికి వెండి నాగాభరణం



జలుమూరు, నవంబర్ 26, ప్రభాతవార్త

శ్రీముఖలింగేశ్వరస్వామికి రామచంద్రపురానికి చెందిన కామిసెట్టి గీతారమేష్, నీలిమ కుటుంబ సభ్యులు ఒక కేజీ 55 గ్రాములతో వెండి నాగాభరణం చేయించి ముఖలింగేశ్వరస్వామి వారికి భక్తితో అర్పించారు. స్వామివారికి ఇలా నాగాభరణం అలంకరించే భాగ్యం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దీని విలువ లక్ష రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. వారికి నాగాభరణం అలంకరణ చేసి అర్చకులు అమృతరావు, సోమేశ్వరరావు, ఈఓ ప్రభాకరరావులకు అందించారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



టెక్కలి, నవంబర్ 26, ప్రభాతవార్త

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉందని టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు డి.వి.వివేకానంద తెలియజేశారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవం, న్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఇన్‌చార్జ్ చైర్మన్ మండల న్యాయ సేవాధికార సంస్థ, టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివసారావు ఆదేశాల మేరకు టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు డి.వి.వివేకానంద అధ్యక్షతన సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, టెక్కలిలో వసతి గృహ బాలికలతో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు డి.వి.వివేకానంద, ఎస్సై ఎల్.రామకృష్ణ, న్యాయవాదులు డి.రాజేశ్వరరావు, పి.ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని, రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించాలని అలాగే వరకత్నం తీసుకోవడం మరియు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, అందుకు పాల్పడిన వారిపైకఠినమైన శిక్షలు విధించబడతాయని తెలిపారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



టెక్కలి, నవంబర్ 26, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఆదివారం టెక్కలిలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్‌లో, ఇన్‌చార్జ్ పిలుపు మేరకు కోటబొమ్మాళిలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి ఆధ్వర్యంలో, తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా, సంతబొమ్మాళిలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు ఆధ్వర్యంలో స్కూల్ పక్కన, నందిగాంలో కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో ఎండిఓ కార్యాలయం దగ్గరలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో టెక్కలి నియోజకవర్గం ఎంపీపీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, వైస్ ఎంపీపీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, కోఆర్డినేటర్లు, సచివాలయ కన్వీనర్లు, వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, టెక్కలి సోషల్ మీడియా కన్వీనర్లు, కోకన్వీనర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు



ఇచ్ఛాపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

అలయన్స్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయిలో 6 నుంచి 8 తరగతుల విద్యార్థులకు క్విజ్ మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సుమారు 500మంది విద్యార్థులు 12 పాఠశాలల నుంచి పాల్గొన్నారు. క్విజ్‌పోటీ విజేతగా మున్సిపల్ బాలికోన్నత పాఠశాల నిలిచింది. సత్యసాయి మరియు ఈదుపురం స్కూళ్లు తర్వాతరెండు స్థానాలు కైవసం చేసుకున్నాయి. వక్తృత్వ పోటీల్లో కె.శాసనం ఎం.కీర్తి, మోడల్‌స్కూల్ పి.దీపక్, ఈదుపురం ఎన్.కుమారస్వామిలు బహుమతులు పొందారు. కన్సోలేషన్ బహుమతిని ఎం.మౌనిక పొందారు. వాతావరణంలో మార్పులు దాని ప్రభావం అనే అంశంపై పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా కొనతాల మోహనరావు, ఎల్.వెంకటరావు వ్యవహరించారు. అధ్యక్షులు లోపింటి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.

## అంబేద్కర్ అందరికి స్ఫూర్తి



ఇచ్ఛాపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. రాజ్యాంగ ఆమోదిత దినోత్సవం సందర్భంగా బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకరాజ్యలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, డిసిఎంఎస్ మాజీ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, బలివాడ ప్రకాష్‌పట్నాయక్, సయ్యద్ సుల్తానా, సాలిన ఢిల్లీ, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, చల్ల దేవరాజు, పిలక సంతు, సుగ్గు ప్రేమ్‌కుమార్, మధుమూర్తి, షఫీ, కాళ్ల మదన్, గువ్వాడ ప్రదీప్, ఆదిరెడ్డి, నీలాపు లక్ష్మి, టెంక లోకేష్, నీలాపు ఢిల్లీ, కారంగి త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు. కె.శాసనాం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ బోర పుష్ప పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టి.బరంపురం సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి పాల్గొన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఉప్పాడ పాపారావురెడ్డి, అమరేంద్ర పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు



సోంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త

రాజ్యాంగం అనగా ప్రభుత్వం యొక్క విధానం. ఈ రాజ్యాంగంలో చట్టాలు, ప్రభుత్వాలు నడుచుకునే విధానాలు, ఆదేశిక సూత్రాలు, రాజ్యాంగపరమైన విధులు, విధానాలు పొందుపర్చి వుంటాయి. ప్రభుత్వం శరీరమైతే రాజ్యాంగం ఆత్మ లాంటిది. ప్రభుత్వాలకు దిశ నిర్దేశాలు చూపించేది రాజ్యాంగం. అలాంటి రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును సోంపేటలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, సర్పంచ్ ప్రభావతి, మండల అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, ఎంపీటీసీ కామేష్, సీనియర్ నాయకులు తెల్లి వైకుంఠరావు, లక్ష్మీనారాయణ, వార్డు మెంబర్లు తోట ఢిల్లీరావు, చింతల భీమారావు, పిట్ట హేమ, వెంకన్న, నారాయణ, నరేష్, కిషోర్ సచివాలయసిబ్బంది,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుందరంగా కొట్టగుమడ ప్రధాన రహదారి

**వార్త ప్రభావం**



వీరఘట్టం, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని కొట్టుగుమడ ప్రధాన రహదారిని స్థానిక ఎంపీడీఓ వై.వెంకటరమణ ఆదేశాలతో సంబంధిత అధికారులు ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. వార్త దినపత్రికలో బహిర్భూమిగా మారిన కొట్టుగుమడ ప్రధాన రహదారి అనే శీర్షికన ఈ నెల 23వ తేదీన ప్రచురితమైంది. దీనిపై తక్షణమే స్పందించిన ఎంపీడీఓ వై.వి.రమణ, పంచాయతీ డిడిఓ తిరుపతిరావు, కార్యదర్శి ఉదయశ్రీలను తక్షణమే ఆదేశించి రహదారిని మెరుగుపర్చాలని విద్యార్థులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి అపారిశుధ్యంగా ఉన్న పరిసరాలను బాగు చేయించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆయన వారికి సూచించారు. అయితే ఎంపీడీఓ ఆదేశాలను వారు పాటిస్తూ కొట్టుగుమడ ప్రధాన రహదారిని రెండు రోజుల పాటు శ్రమించి జెసిబి, పారిశుధ్య కార్మికుల సహకారంతో పరిసరాలను పరిశుభ్రం చేయించి ఎంతో సుందరంగా రహదారిని తీర్చిదిద్ది ప్రజల మన్ననలను అందుకున్నారు ఉదయశ్రీ, తిరుపతిరావులు. అయితే పరిసరాలను చెత్తా చెదరాలతో నింపుతున్న వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు రాకుండా ఉంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు కూడా ద/ష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## వైసీపీ ప్రభుత్వంలోనే సంక్షేమాలు

కోటబొమ్మాళి, నవంబర్ 26, ప్రభాతవార్త

మునుపెన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాలుపెద్దఎత్తున జరిగాయని స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. ఆదివారం మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని 6వ వార్డు పరిధి విద్యుత్ నగర్ కాలనీలో మానమ్మకం నువ్వే జగన్, ఎపికి జగన్ ఎందుకు ఎందుకు కావాలంటే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపికి జగన్మోహన్‌రెడ్డి అవసరాన్ని, ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు ఆయన కోరారు. ఇంటింటా వివిధ సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు పొట్నూరు బుజ్జి, గృహసారధులు కృష్ణారావు, రొక్కం కుమారి, బి.గిరి, వైసీపీ కార్యకర్తలు జి.లక్ష్మినారాయణ, ఇర్రి చిరంజీవి, బొంతల కృష్ణారావు, గ్రామ వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.



# శ్రీకాకుళం వార్త

## తూర్పుకాపు బిజినెస్ మీటింగ్‌లో పాల్గొన్న ఎంజీఆర్



పాతపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త

విజయగరం జిల్లా కేంద్రంలో తూర్పు కాపు వర్తక సంఘం ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు, తూర్పు కాపు సంక్షేమానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. అనంతరం ఎంజీఆర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పల్సస్ సీఈఓ గేదెల శ్రీనుబాబు, వ్యాపారస్తులు, తూర్పు కాపు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



పాతపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త

భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాతపట్నం కోర్టు కోనల వద్ద గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాల మేరకు వైసీపీ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పింస్తూ భారత జాతికి అంబేద్కర్ చేసిన సేవలు స్మరించుకున్నారు. పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించే అతిపెద్ద ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగాన్ని ఈ జాతికి అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ప్రతిజ్ఞను ప్రదీప్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు గురాడి అప్పన్న మంచు చంద్రయ్య, ఎం.తాతయ్య మాస్టారు, పద్ద నేతాజీ, గోకవలస రాము, మజ్జి వరదరాజు, సవిరిగాన కృష్ణారావు, పోలుబోతు బుడ్డు, పెద్దింటి తిరుపతిరావు, టంకాల సుధాకర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సిహెచ్ సుదర్శనరావు, సిహెచ్ కరుణాకర్, రవి, గోవింద్‌తో పాటు ఎన్.ఆర్‌ఈజిఎస్ సిబ్బంది, ప్రదీప్, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎం కేశవరావుకు అవార్డు



హిరమండలం, నవంబర్ 26, ప్రభాతవార్త

మండల కేన ఒరదమైన హిరమండలం ప్రధానోపాధ్యాయులు టి.కేశవరావుకు రాష్ట్ర ఉత్తమ సాంఘిక శాస్త్ర అవార్డును ఆదివారం అందుకున్నారు. ప్రతి ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం నాడు రాష్ట్రంలోని ప్రముఖ సాంఘిక శాస్త్ర విషయ నిపుణులకు అవార్డు ఇచ్చి సత్కరిస్తుంది. ఈ సంవత్సరం శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిరమండలం హెచ్‌ఎం టి.కేశవరావుకు ఈ అరుదైన గౌరవం ఆదివారం లభించింది. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి చేత ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. శ్రీకాకుళం డైట్ అధ్యాపకుడిగా గత పదేళ్లలో దాదాపు వెయ్యి మంది ఉపాధ్యాయులను తయారు చేశారు. ప్రస్తుతం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు భవిష్యత్తులో పోటీపరీక్షలు ఎదుర్కోవడానికి ప్రత్యేక శిక్షణ తరగతులను కూడా ప్రారంభించారు. రాష్ట్ర సాంఘిక శాస్త్ర సబ్జెక్టు ఫోరం అతని సేవలను గుర్తించి ఈ అవార్డు ఇచ్చినందుకు ఆంధ్రా యూనివర్శిటీ ఆచార్యులు, పరిశోధకులు, పాఠశాల సిబ్బంది మరియు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు కేశవరావు అభినందించారు.

## బాలాజీ సేవలు మరువలేనివి



కంచిలి, నవంబర్ 26, ప్రభాతవార్త

ఒరిస్సా రాష్ట్రంలో గంజాం జిల్లా తుకుడా తుండి బ్లాక్ మాజీ చైర్మన్ చెక్క బాలాజీ చేసిన సేవలు మరువలేనివని జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు అన్నారు. ఆదివారం తుకుడా తుండిలో బాలాజీ 8వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ లోలాక్షి కృష్ణారావు మాట్లాడుతూ చైర్మన్‌గా పదవీ కాలంలో చేసిన బాలాజీ సేవలు ఇప్పటికీ ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒరిస్సా మాజీ డిప్యూటీ స్పీకర్ చింతామణి సమంతరాయ్, గోపాల్‌పూర్ ఎమ్మెల్యే, హౌసింగ్ బోర్డు చైర్మన్, జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం హయాంలో గ్రామ గ్రామాల్లో అభివృద్ధి



కంచిలి, నవంబర్ 26, ప్రభాతవార్త

తెలుగుదేశం పరిపాలనలో గ్రామగ్రామాల్లో అభివృద్ధి చెందాయని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోబాబు అన్నారు. ఆదివారం కంచిలి మండలం జలంత్రకోట గ్రామంలో బాబు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు చేసిన అభివృద్ధి కోసం తెలియజెప్పారు. వైఎస్సార్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి జాడ లేదని అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐసిడిపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం



కోటబొమ్మాళి, నవంబర్ 26, ప్రభాతవార్త

ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం అని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావులు అన్నారు. రాజ్యాంగం అమలు దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం స్థానిక మండల పరిషత్ వాణిజ్య సముదాయాల దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారత పౌరుడుపైన ఉందని వారన్నారు. రాజ్యాంగం ద్వారా మనకు సంక్రమించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎంతో ముందుచూపుతో రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు.పిఏసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజారామకృష్ణారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, నేతింటి సింహాచలం, ఎస్.జనార్ధనరావు, అక్కురాడ సురేష్, దండాసి సింహాచలం, శివారెడ్డి, తదితరులు ఉన్నారు. అనంతరం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో...**

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఈఓపిఆర్‌డి బి.రామారావు, వైఎస్సార్ క్రాంతి పదం ఏసి శ్రీరాములు, ఎపిఎం కె.రాము, సిసి భిర్లంగి రామకృష్ణ, పిఎలు రామకృష్ణ, దామోదరరావు, అలాగే హనుమంతు తేజేశ్వరరావు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, స్వయంశక్తి మహిళా సభ్యులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## బాబుతోనే భవిష్యత్తు

కోటబొమ్మాళి, నవంబర్ 26, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ అన్నారు. ఆదివారం పంచాయతీ పరిధి వింజాంపాడు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ పథకాలు గురించి ఇంటింటా వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. తెలుగుదేశం విజయం సాధించిన వెంటనే పథకాలన్నీ అమలులోకి వస్తాయని ఆమె తెలిపారు. ప్రజలంతా చంద్రబాబునాయుడుకు, తెలుగుదేశం పార్టీకి ఆదరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఈమెతో పాటు బూత్ కన్వీనర్ బొడ్డేపల్లి మోహన్, సీనియర్ కార్యకర్తలు హనుమంతు శేషగిరి, హ'నుమంతు అప్పన్న, గురువెల్లి ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు. అలాగే కురుడు పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, వాన శశిభూషణ్, గంగు సుదర్శనరావుల ఆధ్వర్యంలో ప్రజలకు పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. అలాగే హరిశ్చంద్రపురం సాలిపేట బూత్ నెంబరు 293లో సీనియర్ కార్యకర్త హనుమంతు అప్పలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేటలో మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, కింజరాపు యువసేన సభ్యులు కార్యక్రమం నిర్వహించారు.

# ఉమన్స్ ప్రీమియర్ లీగ్ వేలం తేదీ ఖరారు



## డిసెంబరు 9న రెండో సీజన్ వేలం

## ఇప్పటికే ఆటగాళ్ల జాబితా విడుదల

## ఐదు ఫ్రాంచైజీల వద్ద 60 మంది ప్లేయర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఉమన్స్ ప్రీమియర్ లీగ్-2024 కోసం ఆటగాళ్ల వేలానికి సంబంధించి తేదీలు ఖరారయ్యాయి. మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ వేలం డిసెంబరు 9వ తేదీన జరగనుంది. అదే సమయంలో ముంబై ఈ వేలానికి ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ వేలంలో చాలా మంది మహిళా క్రీడాకారులపై డబ్బుల వర్షం కురవ నుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండి యన్స్‌తో సహా దాదాపు అన్ని జట్లూ ఈ వేలానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అన్ని జట్లు ఇప్పటికే తమ వద్ద ఉంచుకున్న ఆటగాళ్ల జాబితాను విడుదల చేశాయి. చాలా మంది కీలక ప్లేయర్ల పేర్లను కూడా బహిర్గతం చేశాయి. టోర్నమెంట్‌లో పాల్గొన్న ఐదు ఫ్రాంచైజీలు మొత్తం 60 మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకున్నాయి. ఇందులో 21 మంది విదేశీ ఆటగాళ్లు కూడా ఉన్నారు.అయితే చాలా మంది కీలక ఆటగాళ్లను విడుదల చేయాలని జట్లు నిర్ణయించుకున్నాయి. డిఫెండింగ్ ఛాంపి యన్ ముంబై ఇండియన్స్ హర్మన్‌ప్రీత్ కౌర్, అమంజోత్ కౌర్‌లను రిటైన్ చేసింది. కాగా, యూపీ వారియర్స్ అలిస్సా హీలీ, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్ లను కొనసాగించాలని నిర్ణయించుకుంది. దీంతో పాటు, అలిస్ పెర్రీ, హీథర నైట్, రేణుకా సింగ్ లను బెంగుళూరు రిటైన్ చేసింది. అన్నా బెల్ నెదర్లాండ్‌ను విడుదల చేయాలని గుజరాత్ నిర్ణయం తీసుకుంది. కాగా ముంబై ఇండియన్స్‌కు సంబంధించి అమంజోత్ కౌర్, అమేలియా కౌర్, ట్రయాన్, హర్మన్‌ప్రీత్ కౌర్, హెలీ మాథ్యూస్, హుమైరా కాజీ, ఇసాబెల్లీ వాంగ్,జంటిమణి కలితా, నటాలీ స్కివర్, పూజా వస్త్రాకర్, ప్రియాంక బాలా, సైకా ఇషాక్, యాస్తికా భాటియా ఆటగాళ్లను అంటిపెట్టుకుంది. ఇదే సమయంలో ధారా గుజ్జర్, హీథర్ గ్రాహం, నీలం బిష్త్, సోనమ్ యాదవ్ ఆట గాళ్లను విడుదల చేసింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు సంబంధించి ఆశా శోభన్, దిశా కస్సట్, ఎల్లీస్ ఫెర్రీ, హీథర్ నైట్, ఇంద్రాణి రాయ్, కనికా అహుజా, రేణుకా సింగ్, రిచా ఘోష్, శ్రీయాంక పాటిల్, స్మృతి మంధాన, సోఫీ డివైన్‌లను నిలబెట్టుకుంది.

అలాగే విడుదల చేసిన ఆటగాళ్లలో డేన్ వాన్ నీకెర్క్, ఎరిన్ బర్న్స్, కోమల్ జంజాద్, మేగాన్ షూట్, పూనమ్ ఖేమ్నార్, ప్రీతి బోస్, సహానీ పవార్‌లు ఉన్నారు. అదేవిధంగా యూపీ వారి యర్స్‌లో అలిస్సా హీలీ, అంజలి సర్వాణి, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్, కిరణ్ నవ్‌గిరే, లారెన్ బెల్, లక్ష్మీ యాదవ్, పార్శ్వి చోప్రా, రాజేశ్వరీ గైక్వాడ్, ఎస్ యశశ్రీ, స్వేతా సెహ్రావత్, సోఫీ ఎక్లెస్టోన్, తహ్లియా మెక్‌గ్రాత్ క్రీడాకారులను నిలబెట్టుకోగా, దేవికా వైద్య, షబ్నిమ్ ఇస్మాయిల్, శివలీ షిండే, సిమ్రాన్ షేక్‌లను విడుదల చేసింది. ఇక ఢిల్లీ క్యాపి టల్స్‌కు సంబంధించి అలిస్ క్యాప్సే, అరుంధతి రెడ్డి, జెమియా రోడ్రిగ్స్, జెస్ జోనాథన్, లారా హారిస్, మరిజన్ కాప్, మెగ్ లానింగ్, మిన్ను మణి, పూనమ్ యాదవ్, రాధా యాదవ్, షెఫాలీ వర్మ, శిఖా పాండే, స్నేహ దీప్తి, తాన్యా భాటియా, టిటాస్ సాధులను అంటిపెట్టుకోగా, అపర్ణ మండల్, జసియా అక్తర్, తారా నోరిస్‌ను విడుదల చేసింది. మరో గుజరాత్ జెయింట్స్‌లో అంటిపెట్టు కున్న వారిలో అష్లే గార్డనర్, బెత్ మూనీ, దయా లన్ హేమలత, హార్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, స్నేహ్ రాణా, తనూజా కన్వర్ క్రీడాకారులు ఉండగా, అన్నా బెల్ సదర్లాండ్, అశ్వనీ కుమారి, జార్జియా వేర్‌హామ్, హర్లీ గాలా, కిమ్ గార్త్, మాన్సీ జోషి, మోనికా పటేల్, పరునికా సిసోడియా, సబ్బినేని మేఘన, సోఫియా దంక్లీ, సుష్మా వర్మ ఆటగాళ్లను విడుదల చేసింది.



# చైనా మాస్టర్స్‌లో దుమ్ము రేపుతున్న సాత్విక్-చిరాగ్ జోడీ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** చైనాలో జరగుతున్న మాస్టర్స్ సూపర్ 750 బాడ్మింటన్ టోర్నీలో భారత పురుషుల జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టిల జోడీ అదరగొడుతోంది. పురుషుల డబుల్స్ సెమీస్‌లో సాత్వక్ జోడీ 21-15, 22-20 తేడాతో చైనాకు చెందిన హీ జి టింగ్-రెన్ జియాంగ్యూ జోడీని చిత్తు చేసింది. ఆసక్తికరంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత ద్వయం 50 నిముషాల్లో ప్రత్యర్థులను మట్టి కరిపించింది. తొలి గేమ్‌లో హవా మొత్తం సాత్విక్, చిరాగ్ జోడీదే కావడం విశేషం మొదటి నుండి చైనా జోడీని నిలువరిస్తూ లీడ్ కొనసాగించగా, అదే జోరుతో అలవోకగా తొలి గేమును సాధించింది. అయితే రెండో గేమ్‌ను మాత్రం సొంతం చేసుకునేందుకు తీవ్రంగ కష్టపడాల్సి వచ్చింది. పాయింట్ల కోసం నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ బ్యాడ్మింటన్ టోర్నీలో ఒక దశలో భారత్ జోడీ 6-10 తేడాతో వెనకబడింది. అనంతరం అప్రమత్తం కావడంతో పంజుకుని సాత్విక్, చిరాగ్ ఒక్కో పాయింట్ నెగ్గుతూ 13-13 స్కోరును సమం చేశారు. ఆ తర్వాత కూడా పోరు ఇరు జట్ల మధ్య హోరా హోరీగా సాగడంతో మ్యాచ్ ఆద్యాంతం ఉత్కంఠభరిత వాతావరణంలో సాగింది. ఈ క్రమంలో 20-20తో సోరు సమమైన తర్వాత భారత్ జోడీ వరుసగా రెండు పాయింట్లు నెగ్గి రెండో గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను దక్కించుకుని ఫైనల్‌కు చేరుకుంది. కాగీ ఈ ఏడాది సూపర్ ఫామ్‌లో ఉన్న సాత్విక్-చిరాగ్ ద్వయం పలు టోర్నీలో ఛాంపియన్‌గా అవతరించింది. బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్, ఇండోనేషియా సూపర్ 1000, కొరియా 500, స్విస్ సూపర్ 300 టైటిళ్లతో పాటు, ఈ మధ్యే 19వ ఆసియా గేమ్స్‌లో బంగారు పతకాన్ని కొల్లగొట్టింది. చైనీస్ మాస్టర్ టోర్నీ క్వార్టర్ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోరు కొనసాగిస్తున్నారు.

# టెన్నిస్ ఫైనల్లో హైదరాబాద్ అమ్మాయి రష్మిక



**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త :** ఇంటర్నెషనల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటీఎఫ్) మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్ టోర్నీలో హైదరా బాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక ఫైనల్లోకి ప్రవేశించింది. బెంగుళూరులో జరుగుతున్న అంతర్జాతీయ టెన్నిస్ టోర్నీలో సెమీ ఫైనల్లో రష్మిక 6-2, 6-1 స్కోరుతో థాయిలాండ్‌కు చెందిన రెండో సీడ్ లన్‌లనా తరారుడీపై విజయం సాధించింది. 57 నిముషాల పాటు సాగిన పోరులో ఆద్యాంతం రష్మిక ఆధిప్యం కొనసాగింది. తరారుడీ ఒక ఏస్ కొట్టిన ఐదు డబుల్ ఫాల్ట్‌లతో ఓటమిని అహ్వానించింది మరో భారత క్రీడాకారణి జీల్ దేశాయ్ కూడా ఫైనల్లోకి అడుగు పెట్టింది. హోరా హోరీగా సాగిన ఈ సెమీస్‌లో జీల్ 3-6, 6-4, 7-5 స్కోరుతో భారత్‌కే చెందిన మూడో సీడ్ రుతుజ భోనలేను ఓడించింది. 2 గంటల 31 నిముషాల పాటు పోటా పోటీగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌ను కోల్పోయినా పట్టుదలగా ఆడిన జీల్ విజేతగా నిలిచింది. రుతుజ 2 ఏస్‌లు కొట్టగా, జీల్ ఒక ఏఎస్ సంధించింది. జీల్ 7 డబుల్ ఫాల్ట్‌లతో పోలిస్తే 10 డబుల్ ఫాల్ట్‌లు చేసిన రుతుజ ఓటమిపాలైంది.



# రోహిత్‌కు దెబ్బ మీద దెబ్బ!

## కీలక ప్లేయర్లకు ముంబై గుడ్‌బై

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 వేలానికి ముందుగా ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. గత సీజన్‌లో భారీ ధరకు కొనుగోలు చేసిన కొంత మంది ఆటగాళ్లకు ఉద్వాసన పలికేందుకు ఫ్రాంచైజీ సిద్ధమైంది. ఈ క్రమంలో రోహిత్‌కు దెబ్బ మీద దెబ్బ తగిలే అవకాశం కనిపిస్తోంది. అటు హార్దిక్ పాండ్యా ట్రేడ్ కూడా సమస్యలు ఎదురుకానుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 మినీ వేలం డిసెంబరు 19న దుబాయ్ వేదికగా జరగనుంది. ఈ నేపథ్యంలో వివిధ ఫ్రాంచైజ్‌లు పలువురు ప్లేయర్లకు ఉద్వాసన చెప్పనున్నాయి. ఇక ముంబై కీలక బౌలర్ జస్ప్రిత్ బుమ్రా తిరిగి ఫామ్ సాధించడంతో అటు రాజస్థాన్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్‌ను ట్రేడ్‌లో దక్కించుకోవాలని చూస్తోంది. అదే విధంగా గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్థిక్ పాండ్యాను కూడా తిరిగి జట్టులోకి చేర్చుకోవాలని ముంబై చూస్తోంది. ఫ్రాంచెజ్ నుండి క్రిస్ జోర్డాన్, పీయూష్ చావ్లా, సందీప్ వారియర్, రిలే మెరెడిత్‌లను సైతం విడుదల చేయనుంది. గత సీజన్‌లో 17.5 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసిన ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్‌తో పాటు, దాదాపుగా 8 కోట్ల రూపాయలు వెచ్చింది జట్టులోకి తీసుకున్న జోఫ్రా ఆర్చర్‌ను సైతం విడుదల చేయాలని ముంబై ఇండియన్స్ భావిస్తోంది. ఈ సీజన్‌లో గ్రీన్ ఆశించిన స్థాయిలో ప్రదర్శన కనపరచ లేదు.అలాగే ఆర్చర్ కూడా కేవలం 5 మ్యాచ్‌లు ఆడి 2 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. దీంతో వీరిని విడిచి పెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేయాలని వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లేందుకు ముంబై ఇండియన్స్ సిద్ధమైంది.

# యుపిఐ ఐడి వాడకపోతే డీయాక్టివేట్ అయినట్లే..

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఈ కాలంలో ఏ చిన్న అవసరానికైనా చేతిలో మొబైల్ ఫోన్, అందులో ఏదైనా యుపిఐ యాప్ ఉంటే సరిపోతుంది. చివరకు చెప్పులు కుట్టి జీవనం సాగించే అతి సామాన్యులు కూడా క్యూఆర్ కోడ్ పెట్టుకుని యుపిఐ ద్వారా తామందించిన సేవలకు డబ్బులు తీసుకుంటున్నారు. నగదు రహిత లావాదేవీలను సులభతరం చేసి సామాన్యుల ముంగిటకు తీసుకొచ్చి విప్లవం సృష్టిం చిన యుపిఐ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. చాలా మంది తమ ఫోన్లలో యుపిఐ ద్వారా సేవలందించే పలు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని విని యోగిస్తున్నారు. కొందరు ఫోన్‌పే, మరి కొందరు పేటిఎం లేదంటే గూగుల్ పే ఇలా తమకు నచ్చిన యాప్ ద్వారా సేవలు పొందుతున్నారు. అందిస్తున్నారు. కొందరైతే రెండు, మూడు యాప్‌లను కూడా వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో



ఒక్కొక్కరు అనేక యుపిఐ ఐడీలను కలిగి ఉన్నారు. వాటిలో కొన్నింటిని తరచు గా వినియోగిస్తున్నప్పటికీ, మరికొన్నిం టిని నెలల తరబడి వినియోగించ కుండా వదిలేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో యుపిఐ ఐడి విని యోగంపై 'నేష నల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (ఎన్‌పిసిఐ) తాజాగా కొన్ని మార్గదర్శకాలను జారీచేసింది. డిసెంబర్ 31 నుంచి పలు యుపిఐ ఐడీలను డీయాక్టివేట్ చేయాల్సిందిగా ఈ సంస్థ గూగుల్ పే, పేటిఎం, ఫోన్‌పే సంస్థలకు ఆదేశాలు జారీచేసింది. అంటే డిసెంబర్ 31నాటికి ఏ వ్యక్తులైనా తమ యుపిఐ ఐడి ద్వారా యేడాది కాలంగా ఎలాంటి లావాదేవీలు నిర్వహించకపోతే, అలాంటి ఐడీలను సంబంధిత సంస్థలు డీయాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. టెలికం సంస్థలకు 'టెలిక రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా' (ట్రాయ్), బ్యాంకింగ్ సంస్థలకు ఆర్‌బిఐ వంటి రెగ్యులేటరీ సంస్థల మాదిరిగానే యుపిఐ సేవలు అందించే సంస్థలకు ఎన్‌పిసిఐ వ్యవహరిస్తుంది. ఈ సంస్థ ఇచ్చే మార్గదర్శకాల ప్రకారమే సంబంధిత యుపిఐ సేవలందించే సంస్థలు పనిచేయాల్సి ఉంటుంది. యేడాదికి పైగా వినియోగంలో లేని యుపిఐ ఐడీలను డీయాక్టివేట్ చేయాలన్న నిర్ణయం వెనుక ప్రధాన కారణం సైబర్ నేరాలను నియంత్రించడమేనని ఎన్‌పిసిఐ వెల్లడించింది. యుపిఐ ఐడీల ద్వారా ఆన్‌లైన్ మోసాలు, మోసపూరిత ఆర్థిక లావాదేవీలు, కుంభకోణాలు జరుగుతున్నాయని గుర్తించి, వాటిని అడ్డుకట్ట వేయడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. యుపిఐ లావాదేవీలు బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసిన మొబైల్ నంబర్ ఆధారంగా జరుగుతున్నాయన్న విషయం విది తమే. అయితే చాలా సందర్భాల్లో వినియోగదారులు తాము గతంలో సృష్టించిన యుపిఐ ఐడీలను క్లోజ్ లేదా డీయాక్టివేట్ చేయ కుండా కొత్తఐడీలు సృష్టిస్తున్నారని ఎన్‌పిసిఐ గుర్తించింది. మొబైల్ నంబర్ మార్చినప్పుడు పాత మొబైల్ నంబర్‌ను బ్యాంకు ఖాతాలు -యుపిఐ ఐడీలతో డీలింక్ చేయడం లేదు, అలాంటి సందర్భంలో ఆ మొబైల్ నంబర్ మరొకరికి అలాట్ చేసినప్పుడు గతంలో సృష్టించిన యుపిఐ ఐడీల ద్వారా బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేసేందుకు ఆస్కారం కలుగుతోంది. విని యోగంలో లేని యుపిఐ ఐడీలను డీయా క్టివేట్ చేయ డం ద్వారా ఈ తరహా నేరాలకు బ్రేక్ వేయవచ్చని భావిస్తోంది. ఎన్‌పిసిఐ జారీ చేసిన తాజా మార్గ దర్శకాలు కేవలం యుపిఐ సేవలు అందించే థర్డ్ పార్టీ యాప్‌లకే పరిమితం కాలేదు. బ్యాంకింగ్ సేవలతో పాటు యుపిఐ సేవలు అందిస్తున్న వివిధ ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులకు కూడా వర్తి స్తాయి. మొత్తంగా యుపిఐ విధానాన్ని ఉపయోగించి సేవలు అం దించే అన్నిరకాల యాప్‌లకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. తద్వారా డీయాక్టివేట్ అయిన యుపిఐ ఐడీల ద్వారా సంబంధిత బ్యాంకు ఖాతాలకు నిధులు పంపడం కూడా సాధ్య పడదు. అంటే ఇన్‌వార్డ్ లావా దేవీలు కుదరవు.

# ఇన్వెస్టర్లపై డీప్‌ఫేక్ మోసాల పంజా..

**ముంబై, నవంబరు 26:** డీప్‌ఫేక్‌ల సృష్టి పెద్ద సమస్యగా మారింది. సైబర్ మోసగాళ్లు వీటిని వినియోగించి ఫేక్ ఇమేజెస్, వాయిస్, విడియోలను తయారు చేస్తున్నారు. ఇవి కొందరికి ఆర్థిక పరమైన, వ్యక్తిగత, వృత్తిపరమైన నష్టాలను కలిగిస్తున్న విషయాలు రోజూ వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. వీటిని కేంద్రం కూడా చాలా సీరియస్‌గా తీసుకుంది. కొందరు బాధితులు ఇటువంటి మోసాలకు బలై పోతున్నారు. నవంబరు 22న దేశంలో ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జెరోధా, ఒక కస్టమర్ రూ.1.80 లక్షల స్కామ్‌ను తృటిలో తప్పిం చుకున్న సంఘటనను నివేదించింది. డీప్‌ఫేక్ లను సృష్టించే యాప్స్ విపరీతంగా అందుబాటులోకి రావడంతో ఇలాంటి మోసపూరిత దాడులు పెరుగుతున్నాయని కంపెనీ సిఇఒ నితిన్ కామత్ హెచ్చరిం చారు. 2019లో బ్రిటీష్ ఎనర్జీ కంపెనీకి చెందిన ఒక ఉద్యోగి కంపెనీ సిఇఒ డీప్‌ఫేస్ వాయిస్ కారణంగా రూ.20 కోట్లకు పైగా మోసానికి గురయ్యాడు. ఇక 2020లో హాంకాంగ్‌లో ఉన్న ఒక బ్యాంకు మేనేజర్ అత్యంత నమ్మదగిన డీప్‌ఫేక్ కాల్ కారణం గా రూ.288.7 కోట్లు కోల్పోవడం పెద్ద దుమారం సృష్టించింది. ఈ లెక్కన ప్రస్తుత కాలంలో ప్రజలు చూస్తున్నది, వింటున్నది,



చదువుతున్నది అంతా 100శాతం నిజం అనడానికి అస్సలు ఆస్కారం లేదు. ఈ సంవత్సరం ప్రారంభం మే నెలలో పెంట గాన్ వద్ద జరిగిన పేలుడుకు సంబంధించిన డీప్‌ఫేక్ చిత్రం వైరల్‌గా మారడంతో అక్కడి స్టాక్ మార్కె ట్లు పతనమైన విషయం విదితమే. దీనికి తోడు స్కామర్లు ఇప్పుడు స్టాక్ ట్రేడింగ్ కి సంబంధించిన లాభనష్టాలు, లెడ్జర్‌లు, ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు బ్యాంకు ఖాతాలకు సంబంధించిన రిపోర్టుల ను క్లోన్ యాప్స్‌ద్వారా నకిలీలనుతయారు చేస్తున్నారు. వీటిని వినియోగించి విడియో లు చేసి వైరల్ చేస్తున్నారు. వీరి మాటలు నమ్మి పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్ముతున్న కొందరు నష్టా ల పాలవుతున్నారు. అందుకే స్టాక్ అడ్వైజరీ మోసాలకు ఏఐ మరింత సహాయకారిగా నిలుస్తోందని, ఇన్వెస్టర్లు ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉం డాలని నిపుణు లన్నారు.

# గోల్డ్‌లోన్స్‌లో ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్‌కు రెండోస్థానం

**న్యూఢిల్లీ, నవంబరు 26:** బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ దేశంలో రెండో అతిపెద్ద బంగారం రుణాల కంపెనీగా అవతరించింది. మణప్పురం ఫైనాన్స్‌ను మూడో స్థానానికి నెట్టేసింది. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ నిర్వహణలోని బంగారం రుణాల పోర్ట్‌ఫోలియో సెప్టెంబర్ చివరికి రూ.23,690 కోట్లను అధిగమించింది. మణప్పురం ఫైనాన్స్ నిర్వహణలో బంగారం రుణాలు రూ.20,809 కోట్లుగానే ఉన్నాయి. ఆస్తుల నిర్వహణ పరంగా బంగారం రుణాల వితరణలో రెండో అతిపెద్ద సంస్థలు ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నట్లు బంగారం రుణాల హెడ్ సౌరభ్ కుమార్ తెలిపారు. బంగారం రుణాల మార్కెట్లో రూ.66,089కోట్ల నిర్వహణ ఆస్తుల తో ముత్తూట్ ఫైనాన్స్ మొదటి స్థానంలో ఉంది.



18.6 లక్షల మంది కస్టమ ర్లు ఉన్నారు. ఇందులో 70 శాతం మంది కస్టమర్లు మళ్లీ మళ్లీ మా సేవలను వినియో గించుకునే వారే. దీంతో ముందస్తు చెల్లింపులపై ఎలాంటి ఛార్జీలు వసూలు చేయడం లేదు అని కూడా ఆయనఅన్నారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో బంగారంరుణాల పోర్ట్‌ఫోలియో 25-27 శాతం వృద్ధి చెందుతుందని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ భావిస్తోంది.

# వాణిజ్యం

# మూడు బ్యాంకులపై ఆర్‌బిఐ కొరడా

**ముంబై, నవంబరు 26:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మూడు బ్యాంకులపై కొరడా ఝుళి పించింది. మార్గదర్శకాలను ఉల్లంఘించాయనే కారణాలతో కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది. లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల విషయంలో బ్యాంకింగ్ రెగ్యులేటరీ రూపొందిం చిన నియమాలను అనుసరించకపోవడం వల్ల పెనాల్టీ విధించినట్లు వివరించింది. సిటీబ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు. వేర్వేరు కారణాలతో ఈ మూడు బ్యాంకులకు వాత పెట్టింది ఆర్‌టిబి. 10.34 కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది. అత్యధిక జరిమానాను సిటీ బ్యాంక్ ఎదుర్కొం ది. అయిదు కోట్ల రూపాయల పెనాల్టీని చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డిపాజి టర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ స్కీమ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఔట్ సోర్సింగ్‌పై బ్యాంకింగ్ రెగ్యులేటరీ ప్రవర్తనా నియమావళికి గైడ్‌లైన్స్‌ను పాటించకపోవడం వల్ల సిటీబ్యాంకు పై చర్యలు తీసుకున్నట్లు ఆర్‌బిఐ వివరించింది. బ్యాంకు ఆఫ్ బరోడా పై విధించిన జరిమానా మొత్తం 4.34 కోట్ల రూపాయలు. కొన్ని నిర్దుష్ట ప్రాజెక్టులకు మంజూరు చేయడానికి ఆర్‌బిఐ అందుబాటు లోకి తీసుకొచ్చిన రుణాలకు బదులుగా టర్మ్ లోన్‌ను మంజూరు చేయడం, పెనాల్టీకి దారి తీసింది. నిర్ధేశిత గడువులోగా సీనియర్ సిటిజన్ కేటగిరీ కింద కొన్ని



డిపాజిట్లపై వడ్డీ రేటును బ్యాంకు ఆఫ్ బరోడా చెల్లించకపోవడం పట్ల ఆర్‌బిఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుపై కోటిరూపాయల జరిమానా పడింది. రెండు కార్పొరేట్ సంస్థలకు టర్మ్ లోన్‌లను పొడిగించే సమయంలో బ్యాంకింగ్ రెగ్యులేటరీ నిబంధనలను ఐఒబి ఉల్లంఘించిం ది. నిర్దుష్ట ప్రాజెక్టుల కోసం అంచనా వ్యయం కంటే అధికంగా రుణాలను మంజూరు చేసిన కారణంగా పెనాల్టీవిధించినట్లు ఆర్‌బిఐతెలిపింది.

# మార్కెట్లో డిమాండ్ ఉన్న జాబ్స్ ఇవే!

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఇన్ఫర్మేషన్ టెక్నా లజీ రంగంలో నియామ కాలు అంతంత మాత్రంగానే ఉంటున్నప్పటికీ కొన్ని విభాగాల్లో నిపుణులకు మాత్రం డిమాండ్ మెరుగ్గానే ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఇఆర్‌పి (ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్), ఆటో మోటివ్ డిజైన్, టెస్టింగ్, ఆడ్మినిస్ట్రేషన్ వంటి విభాగాల్లో నైపుణ్యాలు ఉన్నవారికి డిమాండ్ నెలకొన్నట్లు బిజినెస్ సొల్యూషన్స్ సేవల సంస్థ ఒక నివేదికలో వెల్లడించింది. 'ఈ మధ్య కాలంలో తొలిసారిగా పెద్ద ఐటి సర్వీసుల కంపెనీల్లో సిబ్బంది సంఖ్య, గైడెన్స్ తగ్గింది. ఇది రాబోయే రోజుల్లో ఆచితూచి అడుగులు వేయాలని పరిశ్రమ సమిష్టిగా నిర్ణ యించుకున్నట్లు సూచిస్తోంది. మళ్లీ పరిస్థితి మెరుగుపడే వరకు ఒకటి, రెండు త్రైమాసికాల పాటు ఈ అనిశ్చితి కొనసాగుతుందని భావి స్తున్నాం' అని తెలిపింది. కంపెనీలు తమ వ్యాపార విస్తరణ నిర్వహణ విధానాలను మార్చుకుంటున్నాయని, వచ్చే రెండేళ్లలో కృత్రిమ మేథపై ఇన్వెస్ట్ చేయాలని 85శాతానికిపైగా భారతీయ సంస్థ లు భావిస్తున్నాయని కూడా తెలిపింది. ఈ నేపథ్యంలో కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడంపై ఇన్వెస్ట్ చేసే వారికి అపార అవకాశాలు ఉన్నా యని ఆయన పేర్కొన్నారు. మరోవైపు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జిసిసి) వ్యవస్థ గణనీయం



గా వృద్ధి చెందుతోందని, జనరేటివ్ ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ రాకతో దేశీయ ఐటి రంగా నికి మరిన్ని కొత్త సాంకేతికతలు తోడయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. క్వెస్ ఐటి స్టాఫింగ్ తమ కార్యకలాపాల్లో భాగంగా గమనించిన డిమాండ్, సరఫరా గణాంకాల ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. ఇఆర్‌పి, ఆటోమోటివ్ డిజైన్, టెస్టింగ్, డెవలప్‌మెంట్, అడ్మినిస్ట్రేషన్ అనే 5 నైపుణ్యాలకు నియామకాలకు సంబం ధించిన మొత్తం డిమాండ్‌లో 65శాతం వాటా ఉంది. వీటితో పాటు జెన్‌ఎఐ, డేటా సైన్స్, క్లౌడ్, ఆటోమోటివ్ ఇంజినీరింగ్, సైబర్ సెక్యూరిటీ, నెట్‌వర్కింగ్ స్పెషలై జేషన్ మొదలైన నైపు ణ్యాలు ఉన్న వారికి కూడా డిమాండ్ నెలకొంది. టెక్నాలజీ హబ్‌గా పేరొందిన బెంగళూరు ను దాటి ఐటి రంగం ఇతర ప్రాంతాలకు వేగంగా విస్తరి స్తోంది. వర్ధమాన టెక్ హబ్ లైన హైదరాబాద్‌తో పాటు పుణె, ముంబై, చెన్నై, ఎన్‌సిఆర్ కూడా గణనీయంగా ఎదుగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో టెక్నా లజీ సంబంధ పరిశ్రమలు వృద్ధి చెందుతుం డడం, దేశ విదేశాలకు చెందిన దిగ్గజ సంస్థలు కార్యకలాపాలు సాగిస్తుండడం మొదలైన అంశాలు ఇందుకు దోహదపడుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.